18 . 09. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

గురువారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 111 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper




తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలకు హైదరాబాద్ విచ్చేసిన కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ గారిని స్వాగతం పలికిన ఆదిలాబాద్ ఎమ్మెల్యే బీజేఎల్పి నేత పాయల్ శంకర్, రాష్ట్ర నాయకులు తదితరులు ఉన్నారు

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 17:

## విద్యావిధానంలో సమూల మార్పులు

- పేదరిక నిర్మూల జరిగేలా ఉండాలి
- దేశానికి రోల్‌మోడల్‌గా తీర్చి దిద్దండి
- అధికారులకు సిఎం రేవంత్ సూచన



**హైదరాబాద్,సెప్టెంబర్17( వెలుతురు):** విద్యావిధానంలో సమూల మార్పులు, ప్రక్షాలళనకు నిర్ణయం తీసుకున్నామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. విద్యా విధానంలో మార్పులతో పాటు పేదరిక నిర్మూలన

## పటేల్ చొరవతో హైదరాబాద్‌కు విముక్తి

పాక్ అణుబెదరింపులకు లొంగేది లేదు

ఆపరేషన్ సిందూర్‌తో మన సత్తా చాటాం

మధ్యప్రదేశ్ పర్యటనలో ప్రధాని మోడీ



**భోపాల్,సెప్టెంబర్17( వెలుతురు):** నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానంలో అనేక దారుణాలు జరిగాయని ప్రధాని నరేంద్ర మోదీ గుర్తుచేశారు. బుధవారం మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లాలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఈ

## ఆదిలాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి వినతి

- ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే పాయల్ శంకర్





పంట వ్యర్థాలను తగులబెడుతూ

## పర్యావరణ విధ్వంసమా

కొందరినైనా జైలుకు తరలిస్తే బుద్ధి వచ్చేలా లేదు

సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్ కీలక వ్యాఖ్యలు

ప్రజలే రాసుకున్న

# పోరాట చరిత్ర మనది

దాని స్ఫూర్తి ఆధారంగానే తెలంగాణ పోరాటం

సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది



- బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి తావులేకుండా పాలన
- విద్యారంగంలో సమూల మార్పులు తీసుకుని వస్తున్నాం
- విద్యతో పాటు క్రీడల్లో నైపుణ్యానికి పెద్దపీట వేస్తున్నాం
- సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్న రైతు సంక్షేమ పథకాలు
- డ్వాక్రా ఉత్పత్తుల విక్రయానికి మరిన్ని మహిళా మార్టులు
- పారదర్శకంగా పోటీ పరీక్షలు నిర్వహణ..ఫలితాల వెల్లడి
- సివిల్స్ పరీక్షలు రాసేవారికి ఆర్థిక సాయం అందిస్తున్నాం
- తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి
- అమరుల స్థూపం వద్ద ఘనంగా నివాళి



**హైదరాబాద్, సెప్టెంబర్17(వెలుతురు):** బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావులేదు. స్వేచ్ఛ, సమాన అవకాశాలు, సామాజిక న్యాయంలో రోల్‌మోడల్‌గా ఉన్నాం. ఉన్నత చదువుల ద్వారా మన యువత సత్తా చాటాలి. భవిష్యత్తులో పాఠశాలల రూపురేఖలు మారబోతున్నాయి. విద్యతో పాటు–క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. త్వరలో రాష్ట్ర విద్యా విధానం తెస్తున్నాం అని అన్నారు. సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది. చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి సత్తాచాటారు. డ్వాక్రా ఉత్పత్తుల విక్రయానికి మరిన్ని మహిళా మార్టులు ఏర్పాటు చేస్తాం.

### కృష్ణా, గోదావరి నదీజలాలపై రాజీ పడేది లేదు

రైతుల కోసం తెచ్చే పథకాలు సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్నాయని అన్నారు. ఏ రాష్ట్రం చేయని విధంగా వారికి మేలు చేస్తున్నాం. ఆర్థిక ఇబ్బందులున్నా రైతుల సంక్షేమం విషయంలో రాజీ పడలేదు. సాగు మోటార్లకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. పారదర్శకంగా పోటీ పరీక్షలు నిర్వహించి వేగంగా ఫలితాలు వెల్లడించాం. సివిల్స్ పరీక్షలు రాసేవారికి ఆర్థిక సాయం అందిస్తున్నాం. గత ప్రభుత్వం తెచ్చిన 'ధరణి' వల్ల రెవెన్యూ వ్యవస్థ అస్తవ్యస్తమైంది. మా ప్రభుత్వం వచ్చాక భూభారతి చట్టం తెచ్చి సమర్థంగా

అనేకమంది త్యాగమూర్తుల త్యాగఫలమే

## ప్రజా పాలన దినోత్సవం

\- రాష్ట్ర మంత్రి కొండా సురేఖ



**వరంగల్ వెలుతురు సెప్టెంబర్ 17:** అనేకమంది త్యాగమూర్తుల త్యాగఫలమే నేడు మనం సంతోషంగా జరుపుకుంటున్న ప్రజాపాలన దినోత్సవం అని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రివర్యులు

మోడీకి రాష్ట్రపతి

## జన్మదిన శుభాకాంక్షలు

విషెష్ తెలిపిన పులువురు నేతలు



ఓటర్ల జాబితా ప్రక్షాళలను

## స్వాగతిస్తున్నాం

- చొరబాటుదారులను కాపాడే యత్నంలో రాహుల్
- మండిపడ్డ కేంద్రహోంమంత్రి అమిత్ షా

తీన్మార్ మల్లన్న

## కొత్త పార్టీ

తెలంగాణ రాజ్యసాధన పార్టీగా నామకరణం




సరైన సమయంలో

## కెసిఆర్ జనంలోకి వస్తారు

- జనం కూడా కెసిఆర్ రాక కోసం చూస్తున్నారు
- రీజిలన్ రింగ్ రోడ్డులో అలైన్ మార్పు కుంభకోణం
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**హైదరాబాద్,సెప్టెంబర్17(వెలుతురు):** జనంలోకి ఎప్పుడు రావాలో కేసీఆర్‌కు తెలుసని, సరైన సమయంలో ప్రజల్లోకి వస్తారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ప్రజలు కూడా కెసిఆర్ రాకకోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం



## దేశ చరిత్రలో ఆపరేషన్ పోలో అతి ప్రధాన ఘట్టం

నిజాం మెడలు వంచిన సర్దార్ పటేల్

భారత్ స్వయం సమృద్ధిని సాధిస్తోంది

ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు బుద్ధి చెప్పాం

తెలంగాణ విమోచన దినోత్సవంలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్

**హైదరాబాద్,సెప్టెంబర్17( వెలుతురు):** నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారు. వారి ఆగడాలు తట్టుకోలేక ప్రజలు తిరగబడ్డారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ సమర్థత వల్ల హైదరాబాద్ సంస్థానం భారత్‌లో కలిసింది. ఆపరేషన్ పోలో దేశ చరిత్రలో గొప్ప ఘట్టం. పటేల్ ముందు నిజాం తన ఓటమిని ఒప్పుకొన్నారు. ఎన్ని



ఆటంకాలు ఎదురైనా ధర్మ మార్గంలోనే నడుస్తాం. జాతీయ సమగ్రతను దెబ్బతీసే కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. పటేల్ కలలుగన్న దేశాన్ని నిర్మించేందుకు ప్రధాని మోదీ కృషి చేస్తున్నారు. దేశాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు చర్యలు తీసుకుంటు–న్నారు. ఆర్టికల్ 370ని తొలగించి జమ్మూకశ్మీర్‌ను అభివృద్ధి

## 140 కోట్ల మందికి ప్రయోజనం కలిగేలా జిఎస్టీ




జిఎస్టీ సంస్కరణలతో పేద, మధ్య తరగతికి ఊరట

ముఖ్యంగా వ్యవసాయరంగంపై భారీ ఓదార్పు

ఉప్పులు, పప్పులు,సబ్బులవంటి నిత్యావసరాల ధరలు తగ్గుదల

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి

**విశాఖపట్నం,సెప్టెంబర్17( వెలుతురు):** దేశంలోని 140 కోట్ల మందికి వర్తించే విధంగా జీఎస్టీపై పెద్ద నిర్ణయం తీసుకున్నామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలు ఈనెల 22 నుంచి అమల్లోకి వస్తాయని చెప్పారు. విశాఖపట్నంలోని మధురవాడలో జీఎస్టీ సంస్కరణలపై నిర్వహించిన సమావేశంలో నిర్మలా సీతారామన్ మాట్లాడారు. ప్రధానంగా వ్యవసాయరంగానికి ఎంతో మేలు చేకూర నుందని అన్నారు. రైతులకు మేలు చేసే విషయంలో నష్టమైనా ఫర్వాలేదని ప్రధాని మోడీ పట్టుబట్టారని అన్నారు. ఇప్పటికే అనేక రంగాల్లో జీఎస్టీ ప్రయోజనాలు చేకూరాయి. నాలుగు శ్లాబ్‌ల నుంచి రెండు శ్లాబ్‌లకు తగ్గించాం. 12 శాతంలో ఉండే వస్తువులు దాదాపు 99 శాతం 5 శాతం శ్లాబ్ పరిధిలోకి తీసుకొచ్చాం. 28 శాతం శ్లాబ్‌లో



### మహిళల భద్రతలో విశాఖ అగ్రస్థానం

- పివి ఆర్థిక సంస్కరణలతో ముందడుగు,
- ఐటి రంగంలో భారత్ బలంగా ఉంది,
- వికసిత్ భారత్ లక్ష్యంతో మోడీ కృషి,
- సిఎం చంద్రబాబు నాయుడు

## దేశానికి మార్గదర్శకశక్తిగా మోడీ

బర్త్‌డే విషెష్ తెలిపిన పవన్ కళ్యాణ్



**అమరావతి,సెప్టెంబర్17( వెలుతురు):** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పుట్టిన రోజు సందర్భంగా డిప్యూటీ– సీఎం పవన్ కళ్యాణ్ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశానికి మార్గదర్శక శక్తిగా ఎదిగిన నాయకుడు మోదీ అని

## విద్యావిధానంలో సమూల మార్పులు

జరగాలని అన్నారు. అంతేగాకుండా తెలంగాణ విద్యావిధానం దేశానికి రోల్ మోడల్ కావాలని అన్నారు. తెలంగాణ నూతన విద్యా విధానంపై సిఎం సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. పేదరిక నిర్మూలన జరగాలంటే విద్య ఒక్కటే మార్గం అని అంతర్జాతీయ స్థాయికి మన విద్యా విధానం సరితూగట్లేదని తెలియజేశారు. ఏటా లక్షా 10 వేల మంది ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు వస్తున్నారని, ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లతో 15 శాతం మందికే ఉద్యోగాలు వస్తున్నాయని అన్నారు. విద్యాశాఖ కు రూ. 21 వేల కోట్లు- కేటాయిస్తే.. 98 శాతం జీతాలకే పోతోందని, విద్యా విధానంలో మార్పులు తీసుకురావడమే తన ధ్యేయం అని పేర్కొన్నారు. 73 లక్షల మంది యువతకు మంచి భవిష్యత్తు ఇవ్వాలన్నదే తన లక్ష్యం అని దేశ విద్యా విధానాన్ని మార్చేలా తెలంగాణ విద్యా విధానం ఉండాలని అధికారులకు సూచించారు. పాఠశాల విద్యలో లోపాలున్నాయని, విద్యా అంశంలో రాజకీయ ఇబ్బందులు ఎదుర్కోవడానికి సిద్ధం అని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. సమీక్షలో కె. కేశవరావు, ఆకునూరి మురళి తదితరులు పాల్గొన్నారు.

## పటేల్ చొరవతో హైదరాబాద్‌కు విముక్తి

రోజు సెప్టెంబర్ 17. ఇది మరో చరిత్రాత్మకమైన రోజు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో ధైర్య సాహసాలు చూపించి హైదరాబాద్‌ను దేశంలో విలీనం చేశారు. దీంతో నిజాం అకృత్యాల నుంచి సంస్థానానికి విముక్తి లభించింది. దానికి గుర్తుగా హైదరాబాద్ విమోచన దినం నిర్వహిస్తున్నాం అని మోదీ అన్నారు. దేశ ఐక్యత కోసం మన సైనికులు అనేక త్యాగాలు చేశారని కొనియాడారు. అణు ముప్పులకు నవ భారతం భయపడదని మోదీ అన్నారు. ఇది నవభారతం. ఎవరికీ భయపడదు. శత్రువుల భూభాగంలోకి వెళ్లి వారిని మన బలగాలు మట్టుపెట్టాయి. అణుబెదిరింపులకు తలొగ్గదని స్పష్టం చేశారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసీం మునీర్ అణు బెదిరింపులపై మరోసారి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడికి ఆపరేషన్ సిందూర్ తో భారత్ గట్టి బదులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ దాడుల్లో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ కుటుంబంలోని పలువురు ప్రాణాలు కోల్పోయినట్లు కథనాలు వచ్చాయి. తాజాగా ఈ విషయాన్ని జైషే కమాండర్ మసూద్ ఇలియాస్ కశ్మీరీ అంగీకరించిన సంగతి తెలిసిందే. భారత్ ఆర్మీ తమ రహస్య స్థావరాల్లోకి ప్రవేశించి ఎలా దాడులు చేసిందనే విషయాలను వెల్లడించాడు. పాకిస్థాన్ బుద్ధిని వారు బయటపెట్టారంటూ దీనిని ఉద్దేశించి మోదీ వ్యాఖ్యలు చేశారు. పుట్టిన రోజున మధ్యప్రదేశ్‌లో పర్యటిస్తోన్న ప్రధాని మోదీ.. స్వస్థ్ నారీ – సశక్త్ పరివార్, రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యక్రమాలను ప్రారంభించారు. మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, మెరుగైన వైద్య సేవల ద్వారా కుటుంబాలను, దేశాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో ఈ పథకాలను తీసుకొచ్చారు.

## ఆదిలాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి వినతి

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 17:**

అదిలాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి నిధుల అవసరము పంట నష్టపరిహారం ఏకీకృత పాఠశాల ఏర్పాటు తదితర వాటిపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బుధవారం హైదరాబాద్ లో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ కలిసి వినతి పత్రం ఇచ్చారు, ఈ సందర్భంగా ఇటీవల కురిసిన వర్షాల వల్ల నియోజకవర్గంలో అనేక రహదారులు దెబ్బతిన్నాయని వాటి మరమ్మతుల తో పాటు పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం మంజూరు చేయాలని ఆయన కోరారు నియోజకవర్గంలో 5576 మంది రైతులు 8566 ఎకరాల్లో పంటలు నష్టపోయారని ఆయన వివరించారు అదిలాబాదులో వెనుకబడిన వర్గాలతోపాటు అనేకమంది గిరిజనులు ఉన్న నేపథ్యంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు అదిలాబాద్ జిల్లా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పోర్ట్ నిర్మాణానికి అనుకూలంగా ఉన్న నేపథ్యంలో అవసరమైన స్థల సేకరణ చేపట్టి ఎయిర్పోర్ట్ నిర్మాణానికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు

## పంట వ్యర్థాలను తగులబెడుతూ పర్యావరణ విధ్వంసమా

**న్యూఢిల్లీ,సెప్టెంబర్17( వెలుతురు):**

పంట వ్యర్థాల దహనంపై దాఖలైన పిటిషన్లపై తాజాగా విచారణ జరిపిన సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇందుకు పాల్పడుతున్న కొంతమందినైనా జైలుకు పంపితేనే మిగితా వారికి గట్టి సందేశం ఇచ్చినట్టవుతుందని వ్యాఖ్యానించింది. రైతులు మనకు అన్నం పెడుతున్నారని, అయితే దాని అర్థం పర్యావరణాన్ని పాడు చేస్తుంటే సైలెంట్‌గా చూస్తూ ఉండమని కాదని సీజేఐ బీఆర్ గవాయ్ అన్నారు. పంట వ్యర్థాలను తగులబెట్టకుండా రైతులకు సబ్సిడీలు, వివిధ పరికరాలు అందిస్తున్నట్టు కోర్టుకు అమికస్ క్యూరీ అపరాజిత సింగ్ తెలిపారు. అయితే ఉపగ్రహాలు ఆయా ప్రాంతాల్లో వెళ్తున్నప్పుడు కాకుండా మిగిలిన సమయాల్లో పంట వ్యర్థాలను కాల్చుకోవచ్చని అధికారులు తమకు చెప్పినట్టు- రైతులు పదేపదే చెబుతున్నారని, దీనిపై ఎన్నిసార్లు ఉత్తర్వులు ఇచ్చినా ప్రయోజనం ఉండటం లేదని విన్నవించారు. దీంతో ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. కొందరినైనా జైలుకు పంపితేనే తక్కినవారికి సరైన సందేశం వెళ్తుందన్నారు. రైతులపై జరిమానా విధించే ఆలోచన ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. పర్యావరణాన్ని పరిరక్షించాలనే నిజమైన ఉద్దేశమే ఉంటే మీరెందుకు ఇలాంటి చర్యలకు దూరంగా ఉండాలని నిలదీశారు. వ్యర్థ పదార్థాలను తగులబెట్టేందుకు బయోఫ్యూయెల్స్ వాడుతున్నట్టు- కూడా వార్తలు వస్తున్నాయని సీజేఐ అన్నారు. రైతులు ప్రత్యేకమైన వారే, వాళ్ల వల్లే మనకు అన్నం దొరుకుతుంది. అలాగని పర్యావరణాన్ని పాడుచేస్తుంటే చూస్తూ ఊరుకోలేం కదా? అని ప్రశ్నించారు. కొన్ని రాష్ట్రాల్లోని పొల్యూషన్ కంట్రోల్ బోర్డుల్లో ఖాళీలు ఉండటంపైనా సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. మూడు నెలల్లోగా అన్ని ఖాళీలను భర్తీ చేయాలని సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ- మేనేజిమెంట్‌కు అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. ప్రతి ఏడాది శీతాకాలంలో ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో వాతావరణ కాలుష్యం తీవ్రస్థాయికి చేరుకుంటోంది. పొల్యూషన్‌కు పంట వ్యర్థాలను తగులబెట్టడం ప్రధాన కారణంగా గుర్తించారు.

## మోడీకి రాష్ట్రపతి జన్మదిన శుభాకాంక్షలు



**న్యూఢిల్లీ,సెప్టెంబర్17( వెలుతురు):**

ప్రధాని నరేంద్ర మోడీ 75వ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు రాష్ట్రపతి ద్రౌపదిముర్ము శుభాకాంక్షలు తెలిపారు. 'భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీజికి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు. మీ అసాధారణ నాయకత్వం ద్వారా దేశంలో గొప్ప లక్ష్యాలను సాధించే సంస్కృతిని పెంపొందించారు' అని ముర్ము ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. మోడీ పుట్టినరోజు సందర్భంగా కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్‌షా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మోడీ త్యాగం, అంకితభావానికి చిహ్నమని, కోట్లాది మంది దేశ ప్రజలకు ప్రేరణగా నిలుస్తారని అమిత్‌షా ఎక్స్ పోస్టులో రాసుకొచ్చారు. ప్రధానికి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీలు బర్త్‌డే విషెస్ తెలిపారు. ఆయన ఆరోగ్యంగా, ఆయుష్షుతో ఉండాలని కోరుకుంటూ.. ఎక్స్‌లో పోస్టు చేశారు. ఢిల్లీ మాజీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ కూడా మోడీకి పుట్టినరోజు శుభాకాంక్షు తెలిపారు.

## తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ

**హైదరాబాద్,సెప్టెంబర్17( వెలుతురు):**

తెలంగాణలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ కొత్త రాజకీయ పార్టీని పెట్టారు. తన పార్టీకి తెలంగాణ రాజ్యసాధన పార్టీగానామకరణం చేశారు. ఈ మేరకు బంజారాహిల్స్‌లోని తాజ్ కృష్ణా హోటల్‌లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో కొత్త రాజకీయ పార్టీ పేరు, జెండాను ఆవిష్కరించారు. తీన్మార్ మల్లన్న పార్టీ జెండాను రెండు రంగులతో ప్రత్యేకంగా రూపొందించారు. కాంగ్రెస్ తరఫున ఎమ్మెల్సీ అయిన తీన్మార్ మల్లన్న ఆ తర్వాత పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినట్లు- పెద్దఎత్తున ఆరోపణలు వచ్చాయి. బీసీ కులగణన సర్వేపై అనుచిత వ్యాఖ్యలు, పార్టీ విధానాలు ఉల్లంఘించడం వంటి చర్యలకు పాల్పడినట్లు- కాంగ్రెస్ అధిష్ఠానం సీరియస్ అయ్యింది. దీంతో టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ- ఈ ఏడాది ఫిబ్రవరి 5న ఆయనకు షోకాజ్ నోటీసు జారీ చేసింది. అయితే మల్లన్న నుంచి ఎలాంటి వివరణ రాకపోవడంతో మే 1న కాంగ్రెస్ పార్టీ నుంచి ఆయన్ని సస్పెండ్ చేశారు. ఈ మేరకు బీసీ భావజాలాన్ని ప్రజల్లోకి మల్లన్న బలంగా తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా తెలంగాణ రాజ్యాధికార పార్టీని ప్రకటించారు. అయితే ఈ పార్టీ తెలంగాణ రాజకీయాల్లో ఎలాంటి పాత్ర పోషిస్తుందో వేచి చూడాల్సిందే.

# ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనది

అమలు చేస్తున్నాం. పేదల ఆత్మగౌరవాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నాం. పేదలకు సన్నబియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం మనదే. కృష్ణా, గోదావరి నదీజలాలపై రాజీ పడేది లేదు. దీనిపై న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్నాం. 904 టీఎంసీల సాధనకుట్రైబ్యునల్ ఎదుట బలమైన వాదనలు వినిపిస్తాం. కృష్ణా జలాల హక్కుల కోసం పక్కా ప్రణాళికతో ముందుకెళ్తాం. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి చేసి ఫ్లోరైడ్ సమస్య పరిష్కరిస్తాం. ఎవరెన్ని అడ్డంకులు కల్పించినా వెనకడుగు వేసేది లేదన్నారు. హైదరాబాద్ అంటేనే ఒక బ్రాండ్. ఈ నగరాన్ని గేట్‌వే ఆఫ్ వరల్డ్‌గా తీర్చిదిద్దుతాం. 2047 నాటికి మన రాష్ట్రం 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాలి. హైదరాబాద్‌కు గోదావరి జలాలు తీసుకొస్తున్నాం. కాలుష్యం లేని నగరంగా మారుస్తున్నాం. మూసీ నది పక్కన జీవించే పేదలకు మంచి జీవన ప్రమాణాలు కల్పిస్తాం. ఈ పరిధిలో ఉన్నవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. పర్యాటకులను ఆకర్షించేలా మూసీ నదిని మారుస్తాం. ఈ ఏడాది డిసెంబర్ 9 లోగా అనేక అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం అని అన్నారు. త్వరలోనే మెట్రో విస్తరణ పనులు ప్రారంభిస్తాం. తెలంగాణ అంటేనే పోరాటాలు, త్యాగాలకు వేదిక. యువత పాలిట శాపంగా మారిన డ్రగ్స్ సమస్యను అరికడతాం. మాదకద్రవ్యాలు, గంజాయి నిర్మూలనకు ప్రజలు సహకరించాలి. వీటిని అరికట్టడంలో మన పోలీసులు సత్తా చాటారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేస్తున్నాం. డిసెంబర్ 9న రాష్ట్ర ప్రజలకు దీన్ని అందిస్తాం. దేశానికి గొప్ప నగరం నిర్మించాలనే ఉద్దేశంతో 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ తెస్తున్నాం. దీంతో రాష్ట్ర ఆదాయం బాగా పెరుగుతుంది. రీజినల్ రింగ్ రోడ్డు కూడా అభివృద్ధి సూచిక కానుంది. 12 రేడియల్ రోడ్లు వేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రపంచఉద్యమాల చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఘనత తెలంగాణ సాయుధ పోరాటానిది 1948, సెప్టెంబర్ 17... ఈ పోరాటంలో ప్రజలు విజయం సాధించి, స్వేచ్ఛాపతాకను ఎగుర వేసిన రోజు.. ఈ గడ్డపై రాచరికానికి గోరీ కట్టి... ప్రజా పాలనకు హారతి పట్టిన రోజు సెప్టెంబర్ 17.. అందుకే ఇది ప్రజా పాలన దినోత్సవం.. రాష్ట్ర ప్రజలందరికీ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వేచ్ఛ మన జీవన విధానం.. ఆ స్వేచ్ఛా సాధనకు ప్రాణ త్యాగాలకు సైతం వెనుకాడని జాతి మనది.. అణచివేత, పెత్తందారీతనం, నియంతృత్వం, బానిసత్వం సంకెళ్లను బద్దలు కొట్టి స్వేచ్ఛకు ఊపిరి పోయడానికి ఊపిరి వదిలిన వందలాది మంది అమరులకు ఈ సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాను.. సెప్టెంబర్ 17, 1948 తెలంగాణ చరిత్రలో ఒక మైలురాయి.. అదే విధంగా డిసెంబర్ 7, 2023 స్వరాష్ట్ర ప్రజాస్వామ్య ప్రస్థానంలో మరోమైలు రాయి.. ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో మొదలైన స్వరాష్ట్ర ప్రస్థానం తిరిగి మళ్లీ నియంతృత్వ నిర్బంధంలోకి జారి పోయిన తీరు గడచిన పదేళ్లలో మనం చూశాం.. నాటి సాయుధ పోరాట స్ఫూర్తితో నిన్నటి నియంతృత్వ పాలనను ఓడించి, ప్రజా పాలనను తెచ్చుకున్నాం అని అన్నారు. 77 ఏళ్ల తెలంగాణ ప్రస్థానాన్ని, పోరాట చరిత్రను, ఇక్కడ ఉద్భవించిన ఉద్యమాల సరళిని సంపూర్ణంగా ఆకళింపు చేసుకుని, ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకుని మేం ఈ రోజు పరిపాలన చేస్తున్నాం.. అహంకారపు ఆలోచనలు, బంధు ప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావు లేదు.. కష్టమైనా, నష్టమైనా ప్రజలతో పంచుకుంటున్నాం. ప్రజల ఆకాంక్షలు, వారి ఆలోచననే ప్రమాణికంగా నిర్ణయాలు తీసుకుంటున్నాం.. తీసుకున్న నిర్ణయాలలో మంచి చెడులను విశ్లేషించే అవకాశం ఇస్తున్నాం.. తప్పులుంటే దిద్దుకుంటు-న్నాం. మంచి చేయడమే బాధ్యతగా భావిస్తున్నాం అని సిఎం రేవంత్ వివరించారు. అలాగే అభివృద్ధిలో ప్రపంచంతో పోటీ- పడాలన్న తపనతో పని చేస్తున్నాం.. ప్రతి పేదవాడి మొఖంలో ఆనందమే లక్ష్యంగా సంక్షేమ చరిత్రను తిరగ రాస్తున్నాం.. ఏడు దశాబ్దాలుగా తెలంగాణ ఆశిస్తోన్న స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వమే మా ప్రభుత్వ ప్రథామిక ఎజెండా.. అభివృద్ధిలోనే కాదు... స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం విషయంలో కూడా తెలంగాణ దేశానికి రోల్ మోడల్ గా ఉంటు-ంది.. విద్యనే మన విజయానికి వజ్రాయుధం అని మేం నమ్ముతున్నాం.. గొప్ప విజన్ తో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల ఆలోచన చేశాం.. భవిష్యత్ లో తెలంగాణ విద్య వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు ఈ స్కూళ్లు కేంద్రాలుగా మారబోతున్నాయి.. విద్యపై మేం చేస్తున్న వ్యయం ఖర్చు కాదు.. భవిష్యత్ తెలంగాణకు పెట్టుబడిగా మేం భావిస్తున్నామని అన్నారు. విద్యతో పాటు- క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. ఇన్నోవేషన్ కు పెద్దపీట వేస్తున్నాం.. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ-, తెలంగాణ రైజింగ్ 2047 రాష్ట్రాన్ని సగర్వంగా నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అంతకుముందు అమరుల స్థూపం వద్ద నివాళి అర్పించారు.పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

# 140 కోట్ల మందికి ప్రయోజనం కలిగేలా జీఎస్టీ

ఉండే సిమెంట్ సహా 90 శాతం వస్తువులు 18 శాతం శ్లాబ్ పరిధిలోకి తెచ్చాం. 2017కు ముందు 17 రకాల పన్నులు ఉండేవి.. వాటిపై 8 సెస్సులు కూడా ఉండేవి. ఉదాహరణకు 2017కు ముందు సబ్బు ధర ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉండేది. అన్నింటినీ కలిపి దేశవ్యాప్తంగా ఒకే పన్ను.. నాలుగు శ్లాబ్‌ల రూపంలో తీసుకొచ్చిందే జీఎస్టీ అని అన్నారు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ ద్వారా రూ.7.19లక్షల కోట్ల ఆదాయం వచ్చింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.22.08 లక్షల కోట్ల ఆదాయం లభించింది. ప్రజలపై భారం తగ్గించేందుకే జీఎస్టీ తీసుకొచ్చాం. పాలు, పెరుగు సహా పలు నిత్యావసరాలను 5 శాతం శ్లాబ్ నుంచి సున్నా శాతానికి తీసుకొచ్చాం. మధ్యతరగతికి ఉపశమనం కలిగించేలా చర్యలు తీసుకున్నాం. కారు, ఫ్రిజ్, ఏసీని 28 శాతం నుంచి 18 శాతానికి తీసుకొచ్చాం. ఆత్మనిర్భర్ భారత్‌కు జీఎస్టీ నూతన సంస్కరణలు పెద్ద ఊతం. మహిళల ఆరోగ్యం కోసం శానిటరీ న్యాప్‌కిన్స్‌పై పన్నును సున్నా చేశాం. యూపీఏ ప్రభుత్వంలో 30 శాతం ఉన్న వస్తువులను ఇప్పుడు 5 శాతానికి తెచ్చాం. సరళతరమైన పన్ను విధానాన్ని తీసుకురాలేని వాళ్లు ఇప్పుడు విమర్శలు చేస్తారా? గతంలో 65 లక్షల మంది పన్ను చెల్లింపుదారులు ఉండేవాళ్లు. ఈ 8 ఏళ్లలో ఆ సంఖ్య 1.51 కోట్లకు చేరిందని నిర్మలా సీతారామన్ వివరించారు. ఇప్పటికే అనేక రంగాల్లో జిఎస్టి ప్రయోజనాలు చేకూరాయని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. జిఎస్టి స్లాబులను నాలుగు నుంచి రెండుకు తగ్గించామని అన్నారు. అన్నింటినీ కలిపి ఒకే పన్ను, నాలుగు స్లాబ్ లుగా తీసుకొచ్చిందే జిఎస్టి అని తెలియజేశారు. 2017 కు ముందు సబ్బు ధర ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉండేదని, 2017 కు ముందు 65 లక్షల మంది పన్ను చెల్లించే వారని అన్నారు. ఈ 8 ఏళ్లలో పన్ను చెల్లింపు దారులు 1.51 కోట్లకు చేరారని, 2018 లో జిఎస్టి ద్వారా రూ. 7.19 లక్షల కోట్ల ఆదాయం వచ్చిందని కొనియాడారు. 2025 లో జిఎస్టి ద్వారా రూ. 22.08 లక్షల కోట్ల ఆదాయం వచ్చిందని, ప్రజలపై భారం తగ్గించేందుకే జిఎస్టి తీసుకొచ్చామని అన్నారు. వెన్న, నెయ్యి, వంటపాత్రలను 12 నుంచి 5 శాతానికి, పప్పులు, చింతపండు, ఉప్పును తెచ్చామని, హెయిర్ ఆయిల్, షాంపును 18 నుంచి 5 శాతానికి తీసుకొచ్చామని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. మధ్యతరగతి ఉపశమనం కలిగించేలా చర్యలు తీసుకున్నామని, కారు, ఫ్రిజ్, ఎసిని 28 శాతానికి తీసుకొచ్చామని చెప్పారు. మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మార్పులు చేశామని, పురుగులమందులు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను దృష్టిలో పెట్టు-కున్నామని అన్నారు. సులభమైన పన్ను విధానం తేలేని వారు ఇప్పుడు మమ్మల్ని విమర్శిస్తున్నారని మండిపడ్డారు. యూపిఎ హయాంలో 30 శాతం పన్ను ఉన్న వాటిని 5 శాతానికి తెచ్చామని, మహిళల శానిటరీ న్యాప్ కిన్స్ పై పూర్తిగా పన్ను తొలగించామని నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. నవరాత్రులు ప్రారంభం నుంచే కొత్త జీఎస్టీ విధానం పని చేస్తుంది అని తెలియజేసింది. విస్తృతమైన ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు అమలు చేయడం జరుగుతుంది అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించింది. గబ్బర్ సింగ్ ట్యాక్స్ అని అక్షేపించినా వినియోగదారులకు అంతిమంగా మేలు జరుగుతుంది.. వన్ నేషన్- వన్ ట్యాక్స్ విధానానికి జీఎస్టీ కౌన్సిల్ ఫెడరల్ వ్యవస్థగా మారింది.. న్యూజెన్ ట్యాక్స్ వల్ల రెండ లక్షల కోట్ల వరకు ప్రజల చేతుల్లో నగదు ఉంటుంది.. పప్పులు, ఉప్పులు సహా అన్నీ 5 శాతం పరిధిలోకి వచ్చేశాయ్ అని వెల్లడించింది. స్థూలంగా మధ్య తరగతికి మేలు చేసే విధంగా రూపొందించాం.. పేద, మధ్య తరగతి, రైతులు, దేశానికి ఉపయోగమైన సెక్టార్స్ ను పిల్లర్స్ గా పెట్టు-కుని జీఎస్టీ రూపకల్పన జరిగింది అని కేంద్ర ఆర్థిక మంత్రి సీతారామన్ పేర్కొనింది. ఇక, 144 వందే భారత్ రైళ్లు, 60 శాతం కంటే ఎక్కువ హైవేలు, విమానాశ్రయాలు రెట్టింపుతో పాటు- సంక్షేమ పథకాలు, రక్షణ వ్యవస్థ బలోపేతం ఇవన్నీ జీఎస్టీ సొమ్ముతోనే చేశామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. మన డబ్బుని సరిగ్గా వినియోగించే ప్రభుత్వం మనకి కావాలి.. డీబీటీల ద్వారా రూ.3 లక్షల కోట్లు- బోగస్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా ఆదా చేశాం.. జీఎస్టీ 2.0 తీసుకొస్తే ఎనిమిదేళ్లు ప్రజల నుంచి భారీగా పన్నులు వసూలు చేసినట్లు- ఒప్పుకుంటున్నారా అని ప్రతిపక్షాలు మాట్లాడుతుండటం హాస్యాస్పదంగా ఉందన్నారు. పదేళ్లు జీఎస్టీని తీసుకురాకుండా కాలయాపన చేసిన యూపీఏ ప్రభుత్వానికి జీఎస్టీపై మాట్లాడే అర్హత లేదు అన్నారు. వాళ్ల గురించి మాట్లాడాలంటే బూతులొస్తున్నాయి.. రాజకీయంగా బదులిచ్చేందుకు సమయం ఉంది.. ఫ్రిడ్జ్, వాషింగ్ మెషీన్లపై యూపీఏ ప్రభుత్వంలో 30 శాతం ఉంటే ఇప్పుడు 18 శాతానికి తగ్గిందని నిర్మలా సీతారామన్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రతలో విశాఖ అగ్రస్థానం

మహిళల భద్రతలో విశాఖ అగ్రస్థానంలో ఉన్నట్లు ఇటీవల సర్వేలో తేలిందని ఏపి సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. వివిధ వ్యాపార ఆలోచనలతో యువత ముందుకొచ్చిందని అన్నారు. విశాఖలో అద్భుత వాతావరణం ఉందని, సముద్రం, అందమైన కొండలు ఉన్నాయని, అరకు కాఫీ కూడా చాలా ప్రసిద్ధి చెందిందని కొనియాడారు. 1991 లో పివి నరసింహరావు ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చారని, రెండో తరం సంస్కరణలను తాను తీసుకువచ్చానని చెప్పారు. ఎపికి చెందిన ఆర్థిక మంత్రి దేశ పురోగతిలో తన వంతు పాత్ర పోషిస్తున్నారని అన్నారు. సరైన సమయంలో సరైన నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ అని ప్రధాని మోడీ 75 వ జన్మదిన శుభాకాంక్షలు చంద్రబాబు తెలియజేశారు. ప్రధాని మోడీ దేశానికి అతి పెద్ద ఆస్తి అని ప్రశంసించారు. గత నాయకులు టెలికామ్ రంగంలో సంస్కరణలు చేపట్టలేదని, వాజ్ పేయి హయాంలో టెలికామ్ రంగంలో సంస్కరణలు మొదలయ్యాయని పేర్కొన్నారు. మౌలిక సౌకర్యాల రంగంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చారని, ఐటి రంగంలో భారత్ చాలా బలంగా ఉందని అన్నారు. గణితం, ఆంగ్లంలో ముందుండడం కలిసి వస్తోందని చంద్రబాబు స్పష్టం చేశారు. 2047 నాటికి వికసిత్ భారత్ సాధించడానికి, పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కంకణం కట్టుకుని పనిచేస్తున్నారని చంద్రబాబు నాయుడు అన్నారు. స్వస్థ్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.. ఆబిడ్డల ఆరోగ్యం ఏ విధంగా కాపాడాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు- తెలిపారు. ప్రధాని మోదీ 11 ఏళ్ల పాలనలో భారత్ ను 11వ ఆర్థిక వ్యవస్థ నుంచి నాలుగో ఆర్థిక వ్యవస్థకు తీసుకువచ్చారని... 2047 నాటికి నెంబర్ వన్ గా తయారవుతామని స్పష్టం చేశారు. ప్రతి ఇంటికీ ఫైనాన్స్ మినిస్టర్ మహిళలే అని అన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఆరోగ్య సమస్యతో కుటుంబం మొత్తం మీద భారం పడుతుందని.. అందుకోసం ప్రతి కుటుంబానికీ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకు వస్తున్నామన్నారు. ఆడబిడ్డలు ఆరోగ్యం కోసం ఈ మెడికల్ క్యాంప్ ప్రారంభించామన్నారు. హెల్తీ వెల్తీ హ్యాపీ సొసైటీ- కోసం పని చేస్తున్నామన్నారు. విశాఖ ప్రజలు మంచి మనషులని చంద్రబాబు కితాబునిచ్చారు. వైజాగ్ సేఫెస్ట్ సిటీ- ఇన్ ఇండియా అని.. దేశంలో మంచి సిటీగా మారుతుందని పేర్కొన్నారు. మహిళలు ప్రతి రోజు ఒక అర గంట .. మన కోసం కేటాయిస్తే ఆరోగ్యంగా ఉంటామన్నారు. ఆయిల్, షుగర్, ఉప్పు తగ్గిస్తే ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. ఆరోగ్యం కోసం రూ.20వేల కోట్ల ఖర్చు పెడుతున్నామని.. అందరికీ ఇన్సూరెన్స్ ఇచ్చే కార్యక్రమం చేపడుతున్నామని చెప్పుకొచ్చారు. బిల్‌గేట్ ఫౌండేషన్, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు సహకారంతో సంజీవని కార్యక్రమాన్ని ప్రవేశపెడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రాబాబు నాయుడు వెల్లడించారు.

# అనేకమంది త్యాగమూర్తుల త్యాగఫలమే ప్రజా పాలన దినోత్సవం




కొండా సురేఖ అన్నారు. ఈరోజు వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని అజంజాహి గ్రౌండ్ లో కొత్త కలెక్టరేట్ ఐ డి ఓ సి పక్కన నిర్వహించిన "తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ" వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరులకు నివాళులర్పించి, అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. తర్వాత జాతీయ గీతం మరియు తెలంగాణ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో కీలకమైన రోజు అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రాంతం భారతీయ యూనియన్‌లో చేరి ప్రజా పాలన ప్రారంభమై 77 సంవత్సరాలు పూర్తై 78వ సంవత్సరం అడుగుపెడుతున్న సందర్భంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు, పాత్రికేయులు, కార్మికులు, కర్షకులు, విద్యార్థులు మరియు జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. రాచరిక వ్యతిరేక పోరాటంలో దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, బండి యాదగిరి వంటి నాయకుల స్ఫూర్తితో తెలంగాణ ఉద్యమం బలపడిందని గుర్తుచేశారు. అనేకమంది త్యాగమూర్తుల త్యాగఫలమే నేడు మనం సంతోషంగా జరుపుకుంటున్న ప్రజా పాలన దినోత్సవం అని రాష్ట్ర పర్యావరణ అటవీ మరియు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసిందని, జిల్లాలో 8871 ఇందిరమ్మ ఇండ్లను మొదటి విడత మంజూరు చేశామని ప్రధానమంత్రి కిసాన్ యోజన పథకం ద్వారా 14 కోట్ల రూపాయలకు రైతులకు ఖాతాలో జమ చేశామని రైతు నేస్తం కార్యక్రమాలలో రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తల సహకారంతో సలహాలు అందిస్తూ వ్యవసాయాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని, జిల్లాలో మామునూరు ఎయిర్పోర్ట్ వరంగల్ టెక్స్టైల్ పార్క్ తో పాటు వరంగల్ రెండో రాజధాని అభివృద్ధి కోసం 4962 కోట్ల రూపాయలు కేటాయించామని, ఆడపిల్లల ఆరోగ్య విషయంలో శ్రద్ధ వహించి భేటీ బచావో బేటి పడావో కార్యక్రమాన్ని బలోపేతం చేస్తున్నామని జిల్లాలో సాగునీరు అందించేందుకు జిల్లా వ్యాప్తంగా ఖరీఫ్ రబీ సీజన్లో రైతులకు కాలువల ద్వారా నీళ్లు అందిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉందని, పథకాలు వేగంగా అమలు చేస్తున్నామని తెలిపారు.

### ప్రజల నుంచి విజ్ఞప్తులను వినతులను స్వీకరించిన మంత్రి కొండా సురేఖ

బుధవారం రోజున అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ హనుమకొండ రామ్ నగర్ లో తమ నివాసంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని వివిధ వర్గాల ప్రజలు రాంనగర్ లోని తమ నివాసానికి చేరుకుని తమ సమస్యలను మంత్రి కొండా సురేఖ కి విన్నవించారు. వారి సాధకబాధకాలను మంత్రి కొండా సురేఖ సహృదయంతో విని సంబంధిత పలువురు అధికారులతో అప్పటికప్పుడే ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. సులువుగా పరిష్కరించాల్సిన సమస్యల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులను మంత్రి సురేఖ మందలించారు. మరోసారి బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించినట్లు తన దృష్టికి వస్తే కఠిన చర్యలకు వెనకాడనని మంత్రి సురేఖ వారికి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, ఏ సమస్యలున్నా ప్రజలు తనను సంప్రదించవచ్చునని కొండా సురేఖ ప్రజలకు స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం దిశగా అధికారుల నుంచి సరైన స్పందన లేనిపక్షంలో తనకు తెలియజేయాలని వారికి సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు.

# ప్రజలకు అండగా ప్రజా పాలన

**ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు రేఖ బోయలపల్లి**



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 17:** ప్రజల సమస్యలపై ఎప్పుడూ కచ్చితమైన వైఖరి, ప్రజాస్వామ్య విలువలపై అచంచలమైన నమ్మకం, కాంగ్రెస్ సిద్ధాంతాలపై దృఢమైన నిబద్ధత – ఇవన్నీ మహేష్ కుమార్ గౌడ్ గారి నాయకత్వానికి పునాది. ఆయన నాయకత్వంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అండగా నిలుస్తూ, ప్రజా పాలన అంటే ఏమిటో తన ఆచరణతో నిరూపిస్తోంది. ప్రజా పాలన దినోత్సవం ఒక జ్ఞాపక దినం మాత్రమే కాదు – ప్రజల గౌరవాన్ని కాపాడే, ప్రజాస్వామ్య పునాదులను బలపరిచే నిత్య పోరాటం. ఈ మార్గంలో మహేష్ కుమార్ గౌడ్ చూపుతున్న నాయకత్వం తెలంగాణ ప్రజలకు నూతన దిశానిర్దేశం చేస్తోంది. మహిళా కాంగ్రెస్ తరఫున ఆయనకు ఘనాభినందనలు తెలుపుతూ, ఆయన నాయకత్వంలో తెలంగాణ కాంగ్రెస్ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షిస్తున్నాము.

# డ్రామాస్టార్ కేటీఆర్... నీ నాటకాలు ఆపు...

**- గ్రూప్-1, విద్యార్థుల ఫీ రీయింబర్స్ మెంట్ లో కుట్రలు వద్దు**

**- కేటీఆర్ పై ఎంపీ చామల కిరణ్ ఫైర్**

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 17:**




డ్రామాస్టార్ కేటీఆర్ నాటకాలు ఆపాలని... గ్రూప్–1, విద్యార్థుల ఫీ రీయింబర్స్ మెంట్ లో కుట్రలు వద్దని... బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంటుపై కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ ఫైర్ అయ్యారు. అసలు కేటిఆర్ ఉద్దేశం ఏంటని... తెలంగాన ప్రజలు ఎవరూ బాగుపడొద్దనా అని నిలదీశారు. బుధవారం చామల కిరణ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. గ్రూప్–1 అభ్యర్థుల తల్లిదండ్రులు ఒక్కో పోస్ట్ కు 3కోట్లు ఇచ్చారని కేటిఆర్ అనడం సహేతుకం కాదన్నారు. 533 మంది గ్రూప్–1 విద్యార్థుల మీద విషం కక్కుతుండని.... అవమాణిస్తుండని అన్నారు. కచ్చితంగా ఈ విషయంలో కేటీఆర్ మీద చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డిని కొరతానని చెప్పారు. గ్రూప్ అభ్యర్థుల కుటుంబాలు తమకు ఓటు వేయలేదని... అందుకే అనుభవించండి రా అన్నట్టు కేటీఆర్ ప్రవర్తిస్తున్నారని వివరించారు. అధికారంలో ఉండి తెలంగాణ ను నాశనం చేశారని... ప్రతి పక్షం లో ఉండి కూడా కూల్చాలనీ చూస్తున్నారు. ముఖ్యమంత్రి ఎక్కడికి పోయిండు అని కేటిఆర్ అంటున్నారని.. ఈరోజు ముఖ్యమంత్రి సచివాలయంలో ఉన్నడని గుర్తు చేశారు. ప్రతి పక్ష నేత, కేటీఆర్ నాయన ఎక్కడికి పోయిండని ప్రశ్నించారు. కేటిఆర్ ఎనిమిది మంది ఎంపీల గురించి బేస్ లెస్ ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహించారు. లోకల్ బాడీ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల కు కేసీఆర్ క్యాప్ విధించడం వల్లనే ఎన్నికలు లేటు అవుతున్నాయన్నారు. వారి హయాంలో రూ. 1,200 కోట్ల కాలేజీ బకాయిలు ఎగ్గొట్టారన్నారు. ఎల్ అండ్ టీ సంస్థ నష్టాల్ల గురించి మాట్లాడుతున్నారన్నారు. మెట్రో ఎవరి హాయంలో వచ్చిందని ప్రశ్నించారు. తమరి పదేండ్ల హాయంలో ఎల్ అండ్ టీ నష్టాల్లోకి పోయిందని నిలదీశారు. 2010 మెట్రో 2వ స్థానంలో ఉందని... 2014 తర్వాత 20వ స్థానానికి పడి పోయిందన్నారు. రూ. 12 వేల కోట్ల డ్రగ్స్ గురించి మాట్లాడుతున్నారన్నారు. తాము వచ్చాక నే విచ్చల విడిగా కేసులు పెరుగుతున్నాయన్నారు. వారి హయాంలో దందా చేశారన్నారు. అందుకే, మా హాయంలో కేసులు పెడుతున్నామన్నారు.

# “జననేత”



**రాజకీయాల్లో నాయకుడి పాత్ర కేవలం పార్టీ పరిమితుల్లోనే ఉండకూడదు. ప్రజల సమస్యలకు వాకిలిగా, ప్రభుత్వానికి అద్దంలా, పార్టీకి దిక్సూచీలా నిలిచే వ్యక్తినే ప్రజలు తమ సొంత నాయకుడిగా భావిస్తారు. అలాంటి ప్రత్యేకలతో ప్రజల మనిషిగా ఉంటున్న పీసీసీ అధ్యక్షుడిగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తొలి ఏడాది ప్రస్థానాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. 2024 సెప్టెంబర్ 6న టీపీసీసీ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆయన సామాజిక న్యాయం పట్ల నిబద్ధతతో పార్టీ బలోపేతానికి వ్యూహాత్మకమైన ప్రణాళికలతో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పార్టీ కీలక పాత్ర పోషించేందుకు ఆయన కృషి చేశారు.**



**- శ్రీ కొప్పుల ప్రవీణ్ కుమార్**
**టీపీసీసీ ప్రధాన కార్యదర్శి**

దశాబ్ద కాలం పాటు బిఆర్ఎస్(గడీల) పాలనలో ప్రజలు అనేక సమస్యలతో తమతమయ్యారు. ప్రగతి భవన్ గేటు దాటి ప్రజా ప్రతినిధులు బయటకు రావడమే గగనమైంది. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత పరిస్థితి మారింది. ప్రజల సమస్యల పరిష్కారానికి మహేష్ గౌడ్ గాంధీ భవన్ కేంద్రంగా వినూత్న కార్యక్రమాలు ప్రారంభించారు. “మంత్రులతో ముఖాముఖి”, “అందుబాటులో ప్రజా ప్రతినిధులు” వంటి కార్యక్రమాల ద్వారా రైతులు, విద్యార్థులు, మహిళలు, కార్మికులు... ఎవరికైనా నేరుగా మంత్రుల ఎదుటే తమ సమస్య చెప్పుకునే అవకాశం కలిగింది. ఈ కార్యక్రమాలు ప్రజాస్వామ్య పాలనలో పారదర్శకతకు ప్రతీకగా నిలిచాయి. మంత్రుల నుంచి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్ల వరకు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనేలా ఆయన తీసుకున్న చొరవతో ప్రజల సమస్యల పరిష్కారంలో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టింది.

సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి దిశగా గత 22 నెలల్లో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టింది. కానీ ఆ పథకాలు ప్రతి అర్హుడి వద్దకు చేరుతాయా అన్నదే చాలా కీలక అంశం. ఈ పర్యవేక్షణ బాధ్యతను పీసీసీ అధ్యక్షులు మహేశన్న తన భుజాన వేసుకున్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ, ఆరోగ్యశ్రీ పెంపు, ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరా శక్తి పథకం ఇలా ప్రతి పథకం క్షేత్రస్థాయిలో అమలు వెనుక ఆయన ప్రత్యేక దృష్టి పెట్టారు. మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్‌లను చురుకుగా భాగస్వాములుగా చేసి, పథకాల పట్ల విస్తృత స్థాయిలో ప్రచారం కల్పిస్తూ వారిలో చైతన్యం కల్పించారు.

తెలంగాణ భవిష్యత్తు యువత పైనే ఉందని గుర్తించి ఉద్యోగ నియామకాలు, ఉపాధికి రుణ సదుపాయాలు, రాజీవ్ యువ వికాసం వంటి




కార్యక్రమాలపై పార్టీ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తోంది. హాస్టళ్లు, గురుకులాల్లో సదుపాయాలు పరిశీలించడం, నాణ్యమైన ఆహారం అమలు అంశాలపై పీసీసీ స్వయంగా పర్యవేక్షిస్తోంది. జిల్లా నేతలను ప్రాక్టికల్ ఇన్స్పెక్షన్లకు దింపి, సమస్యలను కాగితాలకే పరిమితం చేయకుండా పరిష్కారానికి మహేశ్ చర్యలు తీసుకున్నారు.

బడుగు బలహీన వర్గాలకు సామాజిక న్యాయం అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన, బీసీలకు 42% రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ వంటి చరిత్రాత్మక నిర్ణయాలపై ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు మహేష్ గౌడ్ ప్రధాన పాత్ర పోషించారు. అణగారిన వర్గాలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్, బీజేపీ పార్టీల డబుల్ గేమ్‌ను ఎండగడుతూ చేపట్టిన ఉద్యమాలు, కాంగ్రెస్ ప్రతిష్టను కేవలం ఓ పార్టీగా కాకుండా సామాజిక న్యాయ వేదికగా ఎదిగేలా చేశాయి. దేశవ్యాప్తంగా కులగణనపై కాంగ్రెస్ నినాదం బలంగా వినిపించడంలో తెలంగాణ పీసీసీ పాత్ర స్పష్టంగా ఉంది. కేంద్రం చివరికి జాతీయ స్థాయిలో ఈ అంశాన్ని అజెండాలోకి తెచ్చుకోవాల్సి వచ్చింది.

మహేష్ గౌడ్ బీసీ వర్గానికి చెందిన నాయకుడు కావడంతో, ఆయనపై అన్ని వెనుకబడిన వర్గాలకూ ఆత్మీయత ఉంది. పీసీసీ కమిటీ నిర్మాణం, వర్కింగ్ ప్రెసిడెంట్లు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల

*మహేశన్న నేతృత్వంలో పీసీసీ కేంద్ర బీజేపీపై నిరంతర పోరాటం సాగిస్తోంది. తెలంగాణకు నిధుల కేటాయింపులో అన్యాయం, ప్రాజెక్టులకు సరైన బడ్జెట్ ఇవ్వకపోవడం, పెట్టుబడిదారులకు ప్రాధాన్యం ఇస్తూ పేదలను విస్మరించడం వంటి అంశాలపై ఢిల్లీ వీధుల్లోనూ నిరసనలు నిర్వహించారు. రాష్ట్రంలో బీజేపీ చేసే తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టడంలోనూ పీసీసీ ముందంజలో ఉంది. బీజేపీ కేవలం ఎన్నికల ప్రయోజనాల కోసం మాత్రమే పనిచేస్తుందనే వాస్తవాన్ని ప్రజల్లో బలంగా నిలబెట్టడంలో మహేశన్న పోరాటం నిరంతరం కొనసాగుతోంది.*

నియామకాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఆయన సముచిత ప్రాధాన్యత ఇచ్చారు. ఈ విధానం కాంగ్రెస్‌ను సమాన హక్కుల వేదికగా, అన్ని వర్గాలకు స్వరంగా నిలబెట్టింది. భవిష్యత్తు వృద్ధికి పునాది వేసింది.

ఇప్పటికే మహేశ్ కుమార్ గౌడ్ చేపట్టిన జనహిత పాదయాత్ర రెండు విడతల్లో విజయవంతమై మూడవ విడతకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఇది కేవలం రాజకీయ యాత్ర కాదు. ప్రభుత్వ పథకాలు పూర్తి స్థాయిలో అందుతున్నాయా లేదా తెలుసుకోవడానికి , ఏమైనా స్థానిక సమస్యలు ఉంటే గుర్తించడం ఈ యాత్ర ప్రధాన ఉద్దేశం. 2047 నాటికి తెలంగాణను అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దే “తెలంగాణ రైజింగ్” లక్ష్యంతో పీసీసీ ఈ యాత్రను చేపడుతోంది.

ఒక పార్టీ అధ్యక్షుడు కేవలం సమావేశాలకు మాత్రమే పరిమితం కాకుండా ప్రజల్లోకి వెళ్లడం, ప్రభుత్వ పనితీరుని పర్యవేక్షించడం, బహుజన వర్గాలకు న్యాయం చేయడం, ప్రజా సమస్యలకు వారధిగా నిలవడం ఇవన్నీ కలిపి మహేష్ గౌడ్ నాయకత్వాన్ని ప్రత్యేకంగా నిలిపాయి. ఆయన రాజకీయ చతురత, సామాజిక నిబద్ధత, ప్రజా పోరాటాల సమన్వయం రాబోయే దశాబ్దంలో తెలంగాణ కాంగ్రెస్ మరింత బలోపేతం చేస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు.

# నెహ్రూ ఆదేశాలతో పటేల్ ఆపరేషన్ పోలో పేరుతో హైదరాబాద్ సంస్థానాన్ని దేశంలో విలీనం చేశారు

**- రామనంద తీర్థ, జమాలపురం కేశవ రావ్, బూర్గుల రామకృష్ణ రావ్, పివి లాంటి వాలను స్మరించుకోవాలి**

**- ఇప్పుడు ఉన్నది పాత బీజేపీ కూడా కాదు.. ఇది 2014 నుంచి పుట్టిన మోడీ షా బీజేపీ..**

**- బీజేపీకి చరిత్ర తెలియదు.. చరిత్ర ను తిరగరాసుడు తెలుసు..**

**- వీళ్ళకి గాంధీ అంటే పడదు ఆయన ను హత్య చేసిన గాడ్సే దేవుడు..**

**- గాంధీ భవన్ లో తెలంగాణ విలీనం దినోత్సవం పాల్గొన్న టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్**



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 17:** తెలంగాణ విలీనం దినోత్సవం సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ – తెలంగాణ రాష్ట్ర విలీనానికి కాంగ్రెస్ పార్టీ చేసిన త్యాగాలు, పోరాటాలను ఈ రోజున స్మరించుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. విలీనం కోసం అహర్నిశలు కృషి చేసిన రామనంద తీర్థ, జమాలపురం కేశవరావు, బూర్గుల రామకృష్ణారావు, పీవీ నరసింహారావు వంటి మహనీయులను, నిజాం వ్యతిరేకంగా పోరాడిన కొమురం భీమ్, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, షేక్ బందగి, కమ్యూనిస్టు యోధులను స్మరించడం ప్రతి తెలంగాణ వాసి బాధ్యత అన్నారు. బీజేపీ పాత్రపై స్పందిస్తూ...ఆ పార్టీ 1980లో పుట్టిందని, స్వాతంత్ర్యం, తెలంగాణ విలీన పోరాటాలకు సంబంధం లేనిదని ఎద్దేవా చేశారు. “ఇది పాత బీజేపీ కూడా కాదు.. 2014లో పుట్టిన మోడీ–షా బీజేపీ. వీరికి చరిత్ర తెలియదు, చరిత్రను వక్రీకరించడం మాత్రమే తెలుసు. గాంధీని గౌరవించని, గాడ్సేను దేవుడిగా చూసే వారి నుండి దేశభక్తి ఆశించడం వృథా” ప్రయాసగా అభివర్ణించారు. 1948లో సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం “ఆపరేషన్ పోలో” ద్వారా నాలుగు రోజుల్లో హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసిందని గుర్తుచేశారు. కానీ, నేడు అదే పటేల్ పేరుతో రాజకీయాలు చేస్తున్న బీజేపీ ఆయన చేసిన విలీనాన్ని “విమోచన”గా పిలవడం పటేల్ ను అవమానించడం కాదా అని ప్రశ్నించారు. ప్రస్తుతం అన్ని రాజ్యాంగబద్ధ సంస్థలను నిర్వీర్యం చేస్తూ, ఎన్నికల సంఘాన్ని లొంగదీసుకుని మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ పాలనను ఆయన తీవ్రంగా విమర్శించారు. బీహార్‌లో ఓటు దోపిడీ ప్రయత్నాలు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తున్నారని ఆరోపించారు. రాహుల్ గాంధీ నడిపిస్తున్న “ఓటు చోరీ ఉద్యమం” బీజేపీ గుండెల్లో వణుకు పుట్టిస్తున్నదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ త్యాగస్వరూపమని, స్వాతంత్ర్యం కోసం అనేక మంది నాయకులు జైలు పాలయ్యారని... సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు ప్రధాని అయ్యే అవకాశమున్నా ఆర్థిక నిపుణుడు డా. మన్మోహన్ సింగ్‌ను రెండుసార్లు ప్రధాని చేశారు అనేది కాంగ్రెస్ త్యాగానికి నిదర్శనం అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం రేవంత్ రెడ్డి నేతృత్వంలో అద్భుతమైన ప్రజా పాలన కొనసాగుతోందని, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం నుంచి సన్నబియ్యం వరకు అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడి ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

## హైదరాబాద్‌లో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ నిర్వహించిన ఫొటో ప్రదర్శనను వీక్షించిన కేంద్ర రక్షణ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్, సాంస్కృతిక- పర్యాటక శాఖ మంత్రి శ్రీ గజేంద్ర సింగ్ షెకావత్

### హైదరాబాద్ విమోచన దినోత్సవం సందర్భంగా ఫొటో ప్రదర్శన ఏర్పాటు






**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 17:** ఆపరేషన్ పోలోకు దారితీసిన సంఘటనలు, పరిణామాలను కళ్లకు కట్టేలా హైదరాబాద్‌లోని పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన ఫొటో ప్రదర్శనను కేంద్ర రక్షణ శాఖ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర సాంస్కృతిక– పర్యాటక శాఖ మంత్రి శ్రీ గజేంద్ర సింగ్ షెకావత్ వీక్షించారు. వారి వెంట కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్, ఇతర స్థానిక ప్రజా ప్రతినిధులు ఉన్నారు. చారిత్రక ఘట్టాలను, విముక్తి పోరును ముందుండి నడిపించిన స్వాతంత్ర్య సమరయోధుల వివరాలను పేర్కొంటూ 50 ప్యానెళ్లతో ఈ ఫొటో ప్రదర్శనను ఏర్పాటు చేశారు. భారత ప్రభుత్వం నిర్వహించిన ‘హైదరాబాద్ విమోచన దినోత్సవం– 2025’ వేడుకల్లో ఇది ప్రధాన ఆకర్షణగా నిలిచింది. కేంద్ర సాంస్కృతిక శాఖ సహకారంతో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ పరిధిలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఈ ప్రదర్శనను ఏర్పాటు చేసింది. సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనను సెప్టెంబరు 14న తెలంగాణ గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో సందర్శకులను, ముఖ్యంగా విద్యార్థులను ఈ ప్రదర్శన ఆకట్టుకుంటోంది. పరేడ్ మైదానంలో నిర్వహిస్తున్న ఈ ప్రదర్శనలో సీబీసీ, పీఐబీ అదనపు డీజీ శ్రీమతి శృతి పాటిల్, సీబీసీ ఏడీ శ్రీ జి. కోటేశ్వర రావు మంత్రుల వెంట ఉన్నారు.



**అస్వస్థతకు గురైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మధుయాష్కి గౌడ్ ను బంజారాహిల్స్ లోని వారి నివాసంలో పరామర్శించిన మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకట్ స్వామి**

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 17:

# గ్యాంగ్‌స్టర్ ఛోటారాజన్ బెయిల్ రద్దు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్17( వెలుతురు):** గ్యాంగ్‌స్టర్ చోటారాజన్ కు 2001 జయశెట్టి హత్య కేసులో ముంబై హైకోర్టు ఇచ్చిన బెయిలును సుప్రీంకోర్టు బుధవారంనాడు రద్దు చేస్తూ కీలక తీర్పు చెప్పింది. హోటల్ వ్యాపారి జయశెట్టి హత్యకు సంబంధించిన కేసులో గత ఏడాది మేలో ప్రత్యేక కోర్టు చోటా రాజన్‌ను దోషిగా నిర్ధారించింది. జీవిత ఖైదు విధించింది. ఈ తీర్పును ముంబై హైకోర్టులో చోటారాజన్ సవాలు చేశారు. 2024 అక్టోబర్ 23న ముంబై హైకోర్టు చోటారాజన్ విధించిన శిక్షను సస్పెండ్ చేస్తూ బెయిలు మంజూరు చేసింది. అయితే ఈ నిర్ణయాన్ని సీబీఐ సుప్రీంకోర్టులో సవాలు చేసింది. న్యాయమూర్తులు విక్రమ్ నాథ్, సందీప్ మెహతాలతో కూడిన డివిజన్ బెంచ్ దీనిపై విచారణ జరిపింది.

# సంపాదకీయం..

# గవర్నర్ వ్యవస్థ రద్దు చేయడం మేలు !

ఇటీవల సుప్రీంకోర్టు పలు సందర్భాల్లో గవర్నర్ల తీరుపై అసహనం వ్యక్తం చేసింది. వారు రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహరిస్తున్నారని పలు రాష్ట్రాల సిఎంలు కూడా అభ్యంతరాలు తెలిపారు. అలాంటి ఉదాహరణలు మన కళ్లముందు అనేకం ఉన్నాయి. ఇవన్నీకూడా కాంగ్రెస్ హయాంలోనే ఎక్కువగా జరిగాయి. కేరళలో నంబూద్రిపాద్ ప్రభుత్వం రద్దుతో మొదలైన రగడ వివిధ రూపాల్లో సాగుతోంది. మొన్నటికి మొన్న తమిళనాడు గవర్నర్ రవి వ్యవహారంతో పరాకాష్టకు చేరి సుప్రీం మందలించే వరకు వెళ్లింది. ఈ క్రమంలో దేశానికి భారంగా మారిన ఈ వ్యవస్థనురద్దు చేసుకోవడం మంచిదే. మారుతున్న కాలం, అవసరాలకు అనుగుణంగా రాజ్యాంగ సవరణలు చేసుకుంటున్న మనం ఇప్పుడు గవర్నర్ వ్యవస్థను రద్దు చేసుకోవడం ఉత్తమం. దీంతో ఖాజానాలపై భారం కూడా తగ్గుతుంది. అనేక రాష్ట్రాల్లో గవర్నర్లు కేంద్రంలోని అధికార పార్టీకి అనుకూలంగా రాజకీయాలు చేస్తున్న తీరు వ్యవస్థను నిర్వీర్య పరిచేలా ఉన్నాయి. బెంగాల్లో తీవ్ర వివాదానికి గురైన ధన్‌కడ్ ఉపరాష్ట్రపతి అయ్యారు. ఇప్పుడాయన రాజీనామా కూడా చేశారు. గతంలో తెలంగాణ గవర్నర్ తమిళ సై కూడా రాజకీయాలతో కాలక్షేపం చేస్తున్నారు. కేరళ గవర్నర్‌గా అరీఫ్ మహ్మద్ పరిస్థితి కూడా ఇంచుమించుగా ఇలాగే ఉండేది. కేరళలో నంబూద్రిపాద్ సిఎంగా ఉన్న సమయం నుంచి అనేక రాష్ట్రాల్లో గవర్నర్ల వ్యవస్థను కాంగ్రెస్ భ్రష్టుపట్టించింది. యూపిలో గతంలో జగదాంబికాపాల్‌ను సీట్లో కూర్చుండబెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమే. ఉమ్మడి ఏపిలో గవర్నర్ రామ్‌లాల్ ఆనాటి సిఎం ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించి




గురించి మాట్లాడుతున్నారు. ప్రధానంగా బిజెపి కేంద్రంలో అధికారంలో ఉండడం, రాజకీయ నేపథ్యం కలిగిన వారు గవర్నర్లుగా ఉండడం వివాదాలకు కారణం అవుతోంది. అయితే ఇది కాంగ్రెస్ హయాంలోనే పురుడు పోసుకుంది. గవర్నర్ వ్యవస్థను భ్రష్టు పట్టించిందే కాంగ్రెస్ పార్టీ. ఇప్పుడు దానిని బిజెపి కూడా కొనసాగిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా పలువురు నేతలు

ఛీత్కారానికి గురయ్యారు. ఉమ్మడి ఏపిలో నాదెండ్ల భాస్కర్ రావును సిఎం చేయడం కోసం గవర్నర్ రామ్‌లాల్ ఎలా వ్యవహరించారో చెప్పాలి.అన్యాయంగా ఎన్టీఆర్‌ను పదవీచ్యు తుడిని చేస్తే వందిమాగధుల్లా కమ్యూనిస్టులు వ్యవహరించారు. బాబును భుజాని కెత్తుకున్నారు. ఆనాటి గవర్నర్ కృష్ణకాంత్ తీరును ఎందుకు తప్పుపట్టలేక పోయారో చెప్పలేదు. కనీసం పశ్చాత్తాపం కూడా ప్రకటించలేదు. ఎందుకు ఎన్టీఆర్‌ను ఆనాడు పదవీచ్యుతిడిని చేశారో చెప్పాలి. అలాగే ఎన్టీఆర్‌ను బర్తరఫ్ చేసి చంద్రబాబును ఎందుకు సిఎం చేశారో, అందుకు కమ్యూనిస్టులు ఎందుకు వత్తాసు పలికారో చెప్పాలి. ఆనాడు విలువలు మరచిపోయిన నేతలు విలువల గవర్నర్ వ్యవస్థపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దానిని తొలగిం చాలన్న డిమాండ్ చేస్తున్నారు. సుప్రీం కోర్టు కూడా బిల్లుల ఆమోదంలో గవర్నర్ల పాత్రను తప్పుపట్టింది. వారు బిల్లులను తొక్కిపెట్టి ఇష్టానుసారంగా వ్యవహరించడం పై ఆగ్రహం వ్యక్తం చేసింది. నిజానికి దివంగత సిఎం ఎన్టీఆర్ ఆనాడే గవర్నర్ వ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకించారు. గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నేటికీ అదే పరిస్థితి కొనసాగుతోంది. ఈ క్రమంలో మోడీ రాజకీయ సంస్కరణలపైనా దృష్టి సారించాల్సి ఉంది. ప్రధానంగా గవర్నర్ వ్యవస్థపై దృష్టి సారించాలి. ఎందుకంటే ఇది దేశానికి ఆర్థిక భారంగా మారింది. ప్రజల సొమ్ముతో ఈ వ్యవస్థ వల్ల ఏటా వందల కోట్ల రూపాయలు వృధా అవుతు న్నాయి. జీతభత్యాలు, పర్యటనలు తదితర ఖర్చులు తడిసి మోపెడు అవుతున్నాయి. దీనికితోడు రాజకీయాలకు రాజ్‌భవన్‌లు వేదికగా మారుతున్నాయి. అలాగే రాజకీయ పునరావాస కేంద్రాలకు కారణమవుతున్నాయి. పదవులు దక్కని వారంతగా గవర్నర్లుగా మారుతు న్నారు. అందువల్ల తక్షణం దీనిని రద్దు చేస్తే దేశానికి, ఆర్థిక రంగానికి మేలు చేసిన వారు అవుతారు. ఏ విధంగా గవర్నర్ వ్యస్థను ఉపయోగించి రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిర పరిచారో చూశాం. గవర్నర్ల వ్యవస్థ అనవసరమని అనుకుంటున్న తరుణంలో వారంతా రాజ్యాంగ విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారు. గవర్నర్ల వ్యవస్థను రద్దు చేయాల్సిన అవసరం ఉందని ఇటీవలి వరుస ఘటనలు రుజువు చేస్తున్నాయి. ఇన్నాళ్లూ కాంగ్రెస్ పార్టీ గవర్నర్ల వ్యవస్థను అపహాస్యం చేసింది. ఇష్టారాజ్యంగా వాడుకుంది. రాజ్‌భవన్లను ఆయా రాష్ట్రాల కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయాలుగా వాడుకుంది. అలాంటి కాంగ్రెస్ పార్టీ ఇవాళ విలువలు, రాజ్యాంగం గురించి మాట్లాడడం విడ్డూరం కాక మరోటి కాదు. వ్యవస్థలను నిర్వీర్యం చేసి, రాజ్యాంగాన్ని అపహస్యం చేసిన పార్టీగా కాంగ్రెస్ చరిత్రలో నిలిచిపోయింది. అది చేసిన పాపాలకు దానిని ఎన్నిసార్లు పాతరేసినా పరిహారం తీరదు. మోడీ నేతృత్వం లోని బిజెపి కూడా కాంగ్రెస్ బాటలోనే నడవదన్న సంకేతాలు ఇచ్చినా, రాష్ట్రాల్లో పట్టుకోసం గవర్నర్లను వాడుకుంటోంది. అలాంటప్పుడు ఓ పక్కా వ్యవస్థను నిర్మించుకోవాల్సి ఉంది. రాజ్యాంగంలో మార్పులు చేసుకుని సక్రమంగా నడుచుకుని కోర్టుల ప్రమేయం లేకుండా సాగాలి. అధికార సాధనే తప్ప, ప్రజల బాగోగులు ఏమాత్రం పట్టని నేతలు, పార్టీలు అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యం పరిహాసమయ్యే తీరుకు అనేక ఉదాహరణలు ఉన్నాయి. కేంద్రానికి, రాష్ట్రానికి మధ్య సంధానకర్తలుగా నిలిచి సమాఖ్య వ్యవస్థ బలపడేలా చూడాల్సిన గవర్నర్ల వ్యవస్థను స్వార్థ ప్రయోజనాల కోసం పాలక పార్టీలు బలి చేసిన తీరును దేశ ప్రజానీకం అసహ్యించుకుంటోంది. గతంలో మణిపూర్, గోవా, మేఘాలయల్లోఅత్యధిక సీట్లను పొందిన పార్టీలను కాదని అడ్డదోవన బిజెపి అధికారాన్ని చేజిక్కించుకుంది. ఇప్పుడదే విధానం అమలు చేయాలని అంటున్న వారు గతంలో ఎలా నడిచారన్నది చూసుకోవడం లేదు. నరేంద్రమోడీ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత కొన్ని సందర్భాల్లో కాంగ్రెస్ గతంలో అనుసరించిన విధానాలనే పాటిస్తున్నారు. ఎప్పటికి ఏది అవసరమో దానిని ఆచరిస్తున్నారు. కాంగ్రెస్ లాగానే తన అస్మదీయులను, తాబేదార్లను అనేక రాష్ట్రాలకు గవర్నర్లుగా నియమించారు. గతంలో కాంగ్రెస్ హయాంలో మంత్రులుగా, ముఖ్యమంత్రులుగా పనిచేసిన వారు గవర్నర్లుగా నియమితులై ఆ పార్టీకి అనుకూలంగా రాజకీయాలు నెరిపారు. అవన్నీ మరచిపోయి ఇప్పుడు విమర్శలు చేసే వారు గతాన్ని తవ్వితీయాలి. గతమంతా కరెక్టా కాదా అన్న వివేచన లేకుండా ఇప్పుడు జరిగిందే తప్పు అని అనడానికి లేదు. నిజానికి ఇదంతా వ్యవస్థీ కృతంగా ఉన్న లోపం. దీనిపై చర్చించాలి. రాజ్యాంగంలో మార్పులు చేసుకోవాలి. మొత్తంగా ఆరోవేలుగా ఉన్న గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం ఒక్కటే పరిష్కారం కాగలదు. అందుకు ఇదే తగిన సమయం. ప్రజలకు కూడా అక్కర్లేని గవర్నర్ వ్యవస్థ ఉన్నా ఒక్కటే..లేకున్నా ఒక్కటే అని గుర్తించాలి.

## జిఎస్టీ రెండు శ్లాబులకు కుదింపు

**- సాహసోపేత నిర్ణయమన్న కేశవ్**

**విశాఖపట్నం, సెప్టెంబర్17(వెలుతురు):**




జీఎస్టీ సంస్కరణల మీద ప్రధాని మోడీ ప్రకటన చేసిన నెల రోజుల వ్యవధిలోనే కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ దాన్ని సుసాధ్యం చేసిందని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. సంస్కరణలను అన్ని పార్టీలు ముక్తకంఠంతో ఆమోదించడం సక్సెస్ కి ఉదాహరణ అన్నారు. రెండు స్లాబ్స్ విధానం అమలు చేయడం ఈజీ వ్యవహారం కాదు.. దాని వెనుక విస్తృతమైన కృషి దాగి ఉందన్నారు. కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ టిపికల్ ఇండియన్ మదర్ అని ప్రసంశించారు. ఎక్కడ ఖర్చు పెట్టాలో.. ఎక్కడ నియంత్రించాలో తెలిసిన సీతారామన్ అద్భుతమైన పద్ధతిని ప్రతిపాదించి అమలు చేస్తున్నారని ఏపీ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల పేర్కొన్నారు. అయితే, విభిన్నపార్టీలు రాజకీయ వైరుధ్యాలతో పని చేస్తున్నప్పటికీ, జీఎస్టీ సంస్కరణల విషయంలో భిన్నాభిప్రాయాలు లేకుండా వ్యవహరించారు అని పయ్యావుల కేశవ్ చెప్పుకొచ్చారు. ఫైనాన్స్ మంత్రి దగ్గర అందరూ లాబీయింగ్ చేస్తే పేద వాళ్ల కోసం లాబీయింగ్ చేసిన ఆర్థిక మంత్రి నిర్మలమ్మ.. ఎన్నికల ముందు రేట్లు- తగ్గించడం చూస్తాం.. కానీ, దేశం కోసం పని చేస్తున్న ఎన్డీయే ప్రభుత్వం నిత్యం సంస్కరణ విధానంలో పని చేస్తుంది అన్నారు. ఃఘాఃఊ లకు క్రెడిట్ గ్యారెంటీస్ సహా కీలక విధానాలు అమలు చేస్తున్నారు అని ఆర్థిక మంత్రి కేశవ్ తెలిపారు.

## 21 పిత్ర అమావాస్యరోజు
# సూర్య గ్రహణం

**- భారత్‌లో కనిపించదని పండితుల వెల్లడి**

**యాదగిరిగుట్ట,సెప్టెంబర్17( వెలుతురు):**

ఒక సంవత్సరంలో సూర్యగ్రహణం, చంద్ర గ్రహణం రావడం అనేది సహజం. అయితే ఇప్పటికే రెండు చందగ్రహణాలు ఏర్పడగా, ఒక సూర్యగ్రహణం ఏర్పడింది. అలాగే సెప్టెంబర్ 21న రెడో సూర్యగ్రహణం ఏర్పడనుంది. ఇక గ్రహణం ప్రతి దానిపై ప్రభావం చూపిస్తుంది. అందుకే ఈ సమయంలో చాలా జాగ్రత్తగా ఉండాలంటారు. అయితే ఈ నెల 21న ఏర్పడే సూర్య గ్రహణం 12 రాశుల పై తన ప్రభావం చూపుతుందని అంటున్నారు. జ్యోతిష్యశాస్త్రం ప్రకారం ఈ సంవత్సరం రెండవ, చివరి సూర్యగ్రహణం సెప్టెంబర్ 21 ఆదివారం రోజున ఏర్పడనుంది. అయితే ఈ గ్రహణం భారతదేశంలో కనిపించదు. కాబట్టి దీని ప్రభావం మన దేశంపై ఉండదు. కానీ ఇది 12 రాశులను మాత్రం తప్పకుండా ప్రభావితం చేస్తుందని చెబుతున్నారు పండితులు. ముఖ్యంగా కొన్ని రాశుల వారికి సూర్యగ్రహం అదృష్టాన్ని తీసుకొస్తుందంట.జ్యోతిష్యశాస్త్రం ప్రకారం ఈ సంవత్సరం రెండవ, చివరి సూర్యగ్రహణం సెప్టెంబర్ 21 ఆదివారం రోజున ఏర్పడనుంది. మహాలయ అమావాస్య, పితృ అమావాస్య రోజున రెండో సూర్య గ్రహణం ఏర్పడనుంది. ఇది రాత్రి 11గంటలకు ప్రారంభమైన, తెల్ల వారుజామున 3 : 24 గంటలకు ముగుస్తుంది. ఈ సూర్యగ్రహణం కన్యారాశిలో ఏర్పడగా, ఆ సమయంలో శని తిరోగమనంలో ఉంటాడు. దీని వలన మూడు రాశుల వారికి కోట్లలో సంపద రావడం ఖాయం అంటున్నారు పండితులు. సింహరాశి వారికి సూర్యగ్రహణం వలన అదృష్టం కలిసి వస్తుంది. వీరి సంపద రెట్టింపు అయ్యే ఛాన్స్ ఎక్కువగా ఉంది. ఊహించని స్థాయిలో డబ్బులు సంపాదిస్తారు. ఆర్థికంగా కలిసి రావడంతో వీరి ఆనందానికి అవధులు ఉండవు. ఏ పని చేసినా కలిసి వస్తుంది. ఈ రాశి వారికి ఈ సమయంలో పట్టిందల్లా బంగారమే కానున్నది. కుంభ రాశి వారికి చాలా అద్భుతంగా ఉండబోతుంది. ఆర్థికంగా, ఆరోగ్యపరంగా బాగుంటు-ంది. ఉద్యోగంలో ఉన్న వారికి పేరు ప్రఖ్యాతలు లభిస్తాయి. ఇంటా బయట సానుకూల ప్రభావం ఉంటుంది. ఆకస్మిక ధనలాభం కలుగుతుంది. నిరుద్యోగులకు ఉద్యోగం వస్తుంది. చాలా ఆనందంగా గడుపుతారు. తుల రాశి వారికి సూర్యగ్రహణం ప్రభావంతో చాలా బాగుటుంది.

# పండగ ఏదైనా తీన్మార్ ఉండాల్సిందే

### గణేశ్ ఉత్సవాల్లో డప్పు కళాకారులకు ఆదరణ

**హైదరాబాద్,సెప్టెంబర్17( వెలుతురు):**

గ్రామాలు మొదలుకుని పట్టణాల వరకు డప్పు కళాకారులకు ఆదరణ పెరుగుతోంది. దీంతో ఈ వృత్తిలోకి రావాలనుకుంటున్న వారు కులమతాలకు అతీతంగా వచ్చి చేరుతున్నారు. తగిన శిక్షణ తీసుకుంటున్నారు. ఇప్పుడునగరంలో పలుచోట్ల దీనికి శిక్షణ కూడా ఇస్తున్నారు. శు భాశుభ కార్యక్రమాలకు వీరు హాజరవుతున్నారు. దీంతో వీరికి తగిన ఉపాధి దక్కుతోంది. ముఖ్యంగా పడగల్లో వీరికి ఆదరన పెరిగింది. ప్రధానంగా వినాయక నవరాత్రులు మొదలునిమజ్జనం వరకు అందరికీ పండగే. వారు దరువేసి డప్పుపై తీన్మార్ వాయిస్తే.. ఒళ్లు పూనకం వచ్చినట్టు ఊగిపోవాల్సిందే... వారి డప్పు మోగిస్తే... ఎదురుగా ఉన్న ప్రతి మనిషి నాట్యం చేయాల్సిందే.... గ్రామీణ డప్పు కళాకారుల ప్రతిభ ఇప్పుడు పట్టణాలకు వ్యాప్తి చెందింది. దీంతోపాటు ఎక్కడికి వెళ్లినా వారు తమకు ఉపాధి దక్కడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ డప్పు కళాకారులకు వివిధ సందర్భాల్లో పట్టణాలకు వచ్చి తమ సత్తా చాటుతున్నారు. దీంతో వారి ఉపాధికి ఢోకా లేకుండా పోయింది. కార్యక్రమం లేదా పండగ లేదా జాతరేదైనా ఇప్పుడు వారు ముందుంటున్నారు. బోనాల జాతర,వినాయక



నిమజ్జనం, దసరా ఉత్సవాలు ఇలా వివిధ రకాల పండుగలకు సంబంధించి గ్రామీణ డప్పు కళాకారులు బాగా ప్రాచుర్యం పొందారు. ఇటీవల వీరంతా గణనాథుల నిమజ్జనంలో భాగంగా జంటనగరాలతో పాటు పట్టణాల్లో సత్తా చాటారు. ఇలా డప్పు కళాకారులు గ్రామాల నుంచి బతుకు దెరువును వెతుక్కుంటూ పట్టణాలు, నగరాలకు తరలి వచ్చారు. నగరంలోని బ్యాండ్ వాయించే కళాకారులు ఎక్కువ మొత్తంలో పైకాన్ని వసూలు చేయడంతో ఉత్సవ నిర్వాహకుల దృష్టి గ్రామీణ కళాకారులపై పడింది. గ్రామీణ కళాకారులైతే తక్కువకు వస్తారని నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన నిర్వాహకులు గ్రామీణ కళాకారుల వద్దకు వస్తున్నారు. ఇలా గత కొంత కాలంగా నిమజ్జన ఉత్సవాలకు హైదరాబాద్ చుట్టు పక్కల జిల్లాలైన మెదక్, వరంగల్, నల్గొండ, నిజామాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచి తీన్మార్ వాయించే డప్పుల కళాకారులు వస్తున్నారు. అదే కోవలో ఈ సంవత్సరం కూడా వివిధ జిల్లాల నుంచి బృందాలుగా ఏర్పడి వందలాది మంది వచ్చి సికింద్రాబాద్‌లోని జింఖానా పరేడ్ మైదానం గోడ పక్కన సేద తీరుతూ ఉపాధిని వెతుక్కుంటున్నారు. డప్పులు దరువేసి నాలుగు రూపాయలు సంపాదించవచ్చనే ఆశతో పని కోసం ఎదురు చూస్తున్నారు. అయితే వందల కిలోమీటర్ల దూరం నుంచి వందలాది రూపాయల చార్జీలు పెట్టుకొని కళాకారులు కడుపు చేతబట్టుకొని ఎంతో ఆశతో నగరానికి వచ్చి ఉపాధి పొందుతున్నారు. కళాకారులకు ఒక్కరికి రూ.వేయి నుంచి రూ.1500ల వరకు గిట్టుబాటు అవుతోంది.

# యూరియా కొరత లేకుండా చర్యలు

**- ప్రజలుసంతోషంగా ఉన్నా..వైసిపికి కడుపుమంటే**

**- మంత్రి కొల్లు రవీంద్ర ఘాటు విమర్శలు**

**అమరావతి,సెప్టెంబర్17( వెలుతురు):**

రైతులకు యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రజలు ఆదరిస్తున్నారని మీడియా సమావేశంలో వెల్లడించారు. రైతులకు ఎప్పుడు ఇబ్బంది వచ్చినా ఆదుకుంటున్నామన్నారు. ప్రజలంతా సంతోషంగా ఉన్నారని.. కానీ, వైకాపాకు మాత్రం కడుపుమంటగా ఉందని విమర్శించారు. అసత్యాలను ప్రచారం చేయడమే ఆ పార్టీ లక్ష్యంగా పెట్టుకుందని ఆరోపించారు. కులాలు, మతాల పేరుతో రాజకీయ లబ్ధి కోసం యత్నిస్తోందన్నారు. పేర్ని నాని దిగజారుడు రాజకీయాలను ప్రజలంతా గమనిస్తున్నారని చెప్పారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి సంచలన వ్యాఖ్యలు చేశారు. రైతుల పట్ల జగన్ మొసలి కన్నీరు కారుస్తున్నారని ధ్వజమెత్తారు. రైతాంగం అభివృద్ధిపై చిత్తశుద్ధిలేని జగన్ అబద్ధపు సానుభూతి నటన కనపరుస్తున్నారని మండిపడ్డారు. జగన్ పాలనలో రైతులు కంటతడి పెట్టారని విమర్శించారు.జగన్‌కు పంట మద్దతు ధర విధానం తెలుసా అని ప్రశ్నించారు. రైతులకు అండగా నిలబడటం అంటే డ్రామాలు కాదని, క్షేత్రస్థాయిలో ఫలితాలు చూపించాలని సవాల్ విసిరారు. ఉల్లి, టమాటా రైతుల దీనస్థితి అంటూ జగన్ మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. రైతుల కష్టాలను నిజంగా పట్టించుకునే హృదయం జగన్‌కి ఉంటే.. తన పాలనలో రైతులను ఎందుకు దోపిడీకి గురి చేశారని మంత్రి ప్రశ్నించారు. రైతుల పట్ల కనీసం చిత్తశుద్ధి లేని జగన్ సానుభూతి నటన కనపరుస్తున్నారని ధ్వజమెత్తారు. కూటమి



ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉల్లి, టమాటా రైతుల కోసం ప్రత్యేక చర్యలు తీసుకుని, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు- చేసి, మద్దతు ధర చెల్లించిందని గుర్తు చేశారు. మద్దతు ధరలు, రైతుల గురించి మాట్లాడే కనీస అర్హత జగన్‌కు లేదని ఫైర్ అయ్యారు. రైతులకు అండగా నిలబడటం అంటే డ్రామాలు కాదని.. క్షేత్ర స్థాయిలో ఫలితాలు చూపించడమేనని మంత్రి స్పష్టం చేశారు.

## అసైన్డ్ భూములు ఇచ్చిన రైతులకు ఊరట

**- పట్టా పేరుతో ప్లాట్లు కేటాయిస్తూ జివో జారీ**

**అమరావతి,సెప్టెంబర్17( వెలుతురు):**

ఏపీ రాజధాని నగర నిర్మాణం కోసం అసైన్డ్ భూములు ఇచ్చిన రైతులకు ఊరట కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ల్యాండ్ పూలింగ్‌లో అసైన్డ్ భూములు అప్పగించిన రైతులకు ఇచ్చే రిటర్నబుల్ ప్లాట్లను అసైన్డ్ కాకుండా పట్టా పేరుతో జారీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. రిటర్నబుల్ ప్లాట్లలో అసైన్డ్ అని ఉండటంతో అవి అమ్ముడుపోవడం లేదని రైతులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఇటీవల జరిగిన మంత్రివర్గం సమావేశంలో ఈ అంశంపై చర్చించిన సీఎం చంద్రబాబు.. రైతులందరికీ పట్టా పేరిట ప్లాట్లు- ఇవ్వాలని నిర్ణయించారు. దీంతో అవసరమైన మార్పులు చేస్తూ పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ జీవో జారీ చేశారు.

### భార్యపై భర్త దాడి: మహిళా కమిషన్ సీరియస్

**అమరావతి,సెప్టెంబర్17( వెలుతురు):**

ప్రకాశం జిల్లాలో భార్యపై భర్త పైశాచిక దాడిని రాష్ట్ర మహిళా కమిషన్ ఖండించింది. తర్లుపాడు మండలం కలుజువ్వలపాడు ఎస్టీ కాలనీలో జరిగిన ఘటనను తీవ్రంగా పరిగణించింది. ఇలాంటి దురాగతాలను సమూలంగా నిర్మూలించాలని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ అన్నారు. ఈ ఘటనను సుమోటోగా తీసుకోవాలని అధికారులను ఆమె ఆదేశించారు. మహిళలపై దౌర్జన్యాలకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలన్నారు.

# సమాజంలో అన్ని కులాల వారికి సమాన హక్కులు ఉండాలని పోరాడిన సంఘసంస్కర్త పెరియార్

- పెరియార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.
- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగంగౌడ్




**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 17:** సంఘసంస్కర్త, తమిళనాడు ఆత్మగౌరవ ఉద్యమ నాయకుడు పెరియార్ 146వ జయంతి సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల వద్ద ఆయన చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ పెరియార్ యొక్క అసలు పేరు ఇ.వి రామస్వామి నాయకర్ అని ఇతను తమిళనాడులోని ఒక సంపన్నమైన వ్యాపార నేపథ్యం ఉన్న కుటుంబంలో జన్మించారని సమాజంలో అప్పుడున్న పరిస్థితుల్లో కేవలం బ్రాహ్మణులు మాత్రమే అన్ని రంగాల్లో ఆధిపత్యం చెలాయిస్తూ మిగతా కులాల వారిని చిన్నచూపు చూస్తుండేవారని దేవాలయాలంలోకి కేవలం బ్రాహ్మణులకు మాత్రమే ప్రవేశం ఉండి మిగతా కులాల వారికి ప్రవేశం ఉండకపోవటంతో ఆ విషయాన్ని పెరియార్ సహించలేక సమాజంలో అన్ని కులాల వారికి సమాన హక్కులు ఉండాలని ఆత్మ గౌరవ ఉద్యమాన్ని నడిపారని దేశ స్వాతంత్రం కన్నా సాంఘిక సమానత్వం చాలా గొప్పదని అన్ని కులాల వారికి సమానంగా దేవాలయాల్లో ప్రవేశాలు ఉండాలని ఉద్యమి0చారని ఈ సందర్భంగా పేర్కొన్నారు.పెరియర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా లింగంగౌడ్ పిలుపునిచ్చారు. బీసీ విద్యార్థి సంఘం ఓయూ ఇన్చార్జి గోదా రవీందర్ ఉన్నారు

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను చెల్లించాలి

## - ఆర్ కృష్ణయ్య డిమాండ్



**బషీర్ బాగ్ వెలుతురు 17 సెప్టెంబర్ :**
ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ఎనిమిది వేల కోట్లు ఉంటే 600 కోట్లు విడుదల చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం అవి సరిపోవని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ. ఆర్.కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను చెల్లించాలని , లేనిపక్షంలో దసరా తర్వాత విద్యార్థి సంఘాలతో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. బుధవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్, పగిళ్ల సతీష్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఎంపీ. ఆర్ కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దే ఫీజు రియంబర్స్మెంట్ పథకానికి బడ్జెట్ ఇవ్వకపోవడం దుర్మార్గపు చర్య అన్నారు. ఫీజులు చెల్లించడానికి డబ్బులు లేవనడం, విద్యను నిర్లక్ష్యం చేయడమేనని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక్కక్క కాంట్రాక్టర్లకు 5-6 వేల కోట్లు ఏకకాలంలో చెల్లిస్తుందని మండిపడ్డారు. ఉజ్వల భవిష్యత్తు ఉన్న 14 లక్షల మంది విద్యార్థుల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు 8 వేల కోట్లు ఇవ్వడానికి ఆలోచన ఏమిటని కృష్ణయ్య ప్రశ్నించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు జాయింట్ అకౌంట్ బదులు, విద్యార్థులు ప్రిన్సిపల్ జాయింట్ అకౌంట్ పెట్టాలని ఆర్.కృష్ణయ్య సూచించారు. నీల వెంకటేష్ మాట్లాడుతూ ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు అష్ట కష్టాలు పాలవుతున్నారని విమర్శించారు. ఫీజులు కట్టాలని కాలేజీ విద్యార్థులపై యజమాన్యాలు ఒత్తిడి తెస్తున్నాయని వివరించారు. కోర్సు పూర్తయిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పూర్తిస్థాయిలో ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నేతలు మణికంఠ , మోడీ రాందేవ్, లింగయ్య, రవి, నరేష్, కౌశిక్, నిఖిల్, లీలావతి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు

- ఆరుట్ల గ్రామంలో రక్తదాన శిబిరం ఏర్పాటు
- ప్రధాని నరేంద్రమోడీ ప్రవేశ పెట్టిన పథకాలు ప్రజలకు వివరించాలి
- బిజెపి రాష్ట్ర నాయకుడు గోగిరెడ్డి లచ్చిరెడ్డి




**మంచాల వెలుతురు సెప్టెంబర్17:**
మంచాల మండలం భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి 75వ జన్మదిన సందర్భంగా మంచాల మండలం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు నూకం రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆరుట్ల గ్రామంలో మన ప్రియతమ ప్రధాని నరేంద్రమోడీ 75వ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి 75 మంది రక్తదానం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర నాయకుడు గోగిరెడ్డి లచ్చిరెడ్డి మాట్లాడుతూ మన ప్రియతమ భారత ప్రధాని దేశ ప్రజలకు కోసం చేస్తున్న సేవలు ఆయన పేదప్రజలకు ప్రవేశపెట్టి సంక్షేమ పథకాల గురించి పూర్తిస్థాయిలో ప్రజలకు ప్రచారం చేయాలి అన్నారు ఈకార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వింజమూరు వెంకటరెడ్డి జిల్లా నాయకులు మారగొని శ్రీశైలం పిఎసిస్ డైరెక్టర్ కొంగర జనార్దన్ రెడ్డి పాండాల జంగయ్య గౌడ్, మండల ప్రధానకార్యదర్శి వేదిరే జగదీశ్వర్ రెడ్డి కారింగు రాజు గౌడ్ యార రాజు ముదిరాజ్ బండిరాజు గౌడ్, యాట రమేష్ ముదిరాజ్ ఆలూరు శేఖర్ రెడ్డి మెండు వెంకటరెడ్డి కొంగర వెంకటరెడ్డి గంట నరసింహారెడ్డి పెద్దిరెడ్డి యాదగిరి రెడ్డి పూర్ణచంద్ర గౌడ్ నవీన్ యాదవ్ రవి నాయక్ బద్దునాయక్ తదితరులు పాల్గొన్నా రు

# ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ పాఠశాలలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

- జెండా ఎగరవేసిన ప్రధాన ఉపాధ్యాయుడు సిద్ధగోని గిరిధర్ గౌడ్
- బత్తుల రామచంద్రయ్యగౌడ్ జ్ఞాపకార్థం ఆరవ తరగతి విద్యార్థులకు డిక్షనరీలు పంపిణీ చేశారు




**మంచాల వెలుతురు సెప్టెంబర్17:**
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా తెలంగాణ పబ్లిక్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సిద్ధగోని గిరిధర్ గౌడ్, జాతీయజెండా ఎగురవేసి తెలంగాణ సాయుధ పోరాట అమరవీరులను స్మరించుకుంటూ తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈసందర్భంగా ఆరుట్ల గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు బత్తుల శ్రీనివాస్ గౌడ్ తండ్రి బత్తుల రామచంద్రయ్యగౌడ్, గారి జ్ఞాపకార్థంగా ఆరవ తరగతి విద్యార్థులకు రెండు వందల మంది విద్యార్థులకు డిక్షనరీలు పంపిణీ చేసిన ఉపాధ్యాయులు ఈసందర్భంగా తెలంగాణ పబ్లిక్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గిరిధర్ గౌడ్ మాట్లాడుతూ ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ పాఠశాలకు బత్తుల శ్రీనివాస్ గౌడ్ రిటైర్డ్ టీచర్ వాళ్ళ తండ్రి అయిన రామచంద్రయ్యగౌడ్ పేరుమీద ప్రతిసంవత్సరం కొత్తగా జాయిన్ అయ్యే ఆరవ తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్ డిక్షనరీలు రెండు వందలమంది విద్యార్థులకు పంపిణీ చేస్తాడు అన్నారు రాబోయే రోజులలో పాఠశాల విద్యార్థులు మంచి విద్యాబుద్ధులు నేర్చుకోవాలనిపిల్లల భవిష్యత్తు కోసం చాలామంది దాతలు ముందుకొచ్చి పాఠశాల అభివృద్ధిలో పాల్గొనాలనిఅన్నారు ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ పాఠశాల ఒక ఇంటర్నేషనల్ విద్యాసంస్థగా మారబోతుంది గనుక ప్రతిఒక విద్యార్థి బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు ఈకార్యక్రమంలో పేరెంట్స్ కమిటీసభ్యులు కంబాలపల్లి భాస్కర్, లాలాగారి జంగయ్య ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మోహన్ గౌడ్ ఉపాధ్యాయులు పాపిరెడ్డి కిషన్ చంద్రశేఖర్ రెడ్డి వెంకట్ నరసయ్య అమిత నాగమణి సుమలత గీత శ్రావణి పేరెంట్స్ కమిటీ సభ్యులు పార్వతి తదితరులు పాల్గొన్నారు

# నిజామాబాద్ జిల్లాలో గ్రామ అభివృద్ధి కమిటీ అరాచకాలను అరికట్టాలి

- గౌడ కులస్తులపై దాడి చేసి ఈత చెట్లను నరికిన వారిపై పీడీ ఆక్ట్ కేసులు నమోదు చేయాలి.
- బీసీ నేత లింగంగౌడ్ డిమాండ్

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 17:**

నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండలం తాళ్ల రాంపూర్ గ్రామంలో కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో వీడీసీ వారి అరాచకాల వల్ల గౌడ కులస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ విచార0 వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో కల్లు అమ్మితే గ్రామ అభివృద్ధి కమిటీలకు డబ్బులు చెల్లించాలని అలా చెల్లించని పక్షంలో వారి దగ్గర ఎవరు కల్లు తాగరాదని డప్పు చాటింపు వేసి కొన్ని రోజులు గీత కార్మికులను సాంఘిక బహిష్కరణ చేశారని శ్రీరామ నవమి రోజున స్థానిక ఆలయంలోకి గీత కార్మిక కుటుంబాలకు చెందిన మహిళలను రానీయకుండా వెలివేశారని తాజాగా గ్రామంలోని ఓ ఇంటి ముందు కల్లు తీసేందుకు సిద్ధంగా ఉన్న చెట్టును వీడీసీ వారు నరికేశారని దీనిని వ్యతిరేకించిన గౌడ కులస్తులపై వీడీసీ సభ్యులు దాడి చేయడమే కాకుండా వాహనాలను, ఫర్నిచర్ ను ధ్వంసం చేశారని అన్నారు.ఆఖరికి మీడియా



ప్రతినిధులపై కూడా దాడికి దిగారని అన్నారు.చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న నియంతృత్వ గ్రామ కమిటీ సభ్యులపై పీడి ఆక్ట్ కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా లింగంగౌడ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ గౌడ్,బీసీ విద్యార్థి సంఘం ఓయూ ఇన్చార్జ్ గోదా రవీందర్ పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా యాచారం మండల కేంద్రంలో రక్తదానా శిబిరం

- బిజెపి అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్

**యాచారం వెలుతురు సెప్టెంబర్ 17:**
తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా యాచారం



మండల కేంద్రంలో జాతీయ జెండా ఎగరావేసిన బిజెపి అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ తరువాత గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియచేసుకున్న తరువాత ఆనాడు సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్ సంస్థానాని భారతదేశం లో విలీనం చేసి తెలంగాణ ప్రజలకు స్వాతంత్ర్యం కలిపిస్తే నేడు మన ప్రధాని నరేంద్ర మోడీ భారతదేశాన్ని ప్రపంచంలో ఉన్నతమైన స్థానం లో పెట్టి ప్రజలకు సుస్థిరమైన పాలన అందిస్తున్నారు అని గుర్తు చేసుకున్నారు మోడీ పుట్టినరోజు సందర్భంగా యాచారం మండల కేంద్రం లో రక్తదాన శిబిరం నిర్వహించడం



జరిగింది దాదాపు 25 మంది రక్తదానం చేసి మరొక ప్రాణానికి దాతలు కాగలిగారు ఇట్టి కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మాజి మండల అధ్యక్షులు మేకల యాదగిరి రెడ్డి, నాగిని యాదయ్య, ముదిరెడ్డి శ్రీధర్ రెడ్డి, తాండ్ర రవీందర్, కొండా మధుకర్ రెడ్డి, ఆంబోజి జగదీశ్ యాదవ్, గొల్లపల్లి జంగయ్య గౌడ్, కుమ్మరి గూడెం పురుషోత్తం, రాయకంటి విజయ్ కుమార్, పల్లపు నరేష్, మాధం జంగయ్య,నాయిని పాండు రంగా రెడ్డి, ముదిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,దేవరకొండ ఈశ్వర్,బొక్క బాలవర్ధన్ రెడ్డి, గౌర లక్ష్మన్,నడుకుడి కృష్ణ, పత్తి రాజు, బొడ్డు బాష,సాటు మల్లేష్,కుంటి రాజు యాదవ్,నీలం రమేష్,కొండాపురం నాగరాజు, సంగేమ్ శ్రీనాథ్, కుంచారం సందీప్ రెడ్డి,గంగల శ్రీశైలం,మారగోని శేఖర్, పుప్పాల శాంతి కుమార్ బూతరాజు నాగరాజు,యెడల్లి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన పోటీలో విలువలను ప్రదర్శించిన విద్యార్థులు

## ఘనంగా ప్రారంభమైన పి.వై.పి నెట్‌వర్క్ స్కేటింగ్ ఫెస్ట్ - 2025

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 17:**
హైదరాబాద్, గుండ్లపోచంపల్లి లోని డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో బుధవారం ప్రైమరీ ఇయర్స్ ప్రోగ్రామ్స్ (పి.వై.పి) ఇంటర్నేషనల్ స్కూల్స్ నెట్‌వర్క్ స్కేటింగ్ ఫెస్ట్ 2025-26 ఘనంగా ప్రారంభమైంది. హైదరాబాద్ లోని 12 ఇంటర్నేషనల్ స్కూల్స్ విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీలను డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ వేణు గోపాల్ ప్రారంభించి మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తి తో విద్యార్థులు ఈ పోటీలలో ఉత్సాహపూరితంగా పాల్గొనడం అభినందనీయమన్నారు. ఈ 12 పి.వై.పి






ఇంటర్నేషనల్ స్కూల్స్ నుండి 225 మంది స్కేటర్ల పాల్గొన్న పోటీలలో విద్యార్థులు వివిధ విభాగాలలో ఉత్సాహంగా మరియు దృఢ సంకల్పంతో చక్కటి నైపుణ్యాన్ని ప్రదర్శించారని అన్నారు. విద్యార్థులు తమ స్కేటింగ్ నైపుణ్యాలను మాత్రమే కాకుండా జట్టుకృషి, పట్టుదల మరియు ఆరోగ్యకరమైన పోటీ విలువలను కూడా ప్రదర్శించడానికి పి.వై.పి ఒక వేదికను అందిస్తుందని, దీన్ని అవకాశంగా తీసుకొని యువ అథ్లెట్లు రాణించి భవిష్యత్తులో అంతర్జాతీయంగా పతకాలు సాధించి దేశానికి మంచి పేరు తీసుకరావాలని ఆకాంక్షించారు. ఈ సందర్బంగా విజేతలకు పతకాలను, ప్రశంశ పాత్రలను వేణు గోపాల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఎస్ స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ భారత్ కుమార్, పి.వై.పి కో ఆర్డినేటర్ యాచ్నః బొబ్బిలి, స్పెషలిస్ట్ స్కేటింగ్ కొచ్చేస్ నూర్, దేవాన్ష్ మెహతా, రతన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వస్థ నారీ శక్తివంతమైన కుటుంబ అభియాన్

- అంబర్పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



**బషీర్ బాగ్ వెలుతురు 17 సెప్టెంబర్ :**
బాగ్ అంబర్‌పేట్ యూపీహెచ్సీలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ మరియు కార్పొరేటర్ శ్రీమతి పద్మ వెంకట్ రెడ్డి కలిసి "స్వస్థ నారీ శక్తివంతమైన కుటుంబ అభియాన్" కార్యక్రమాన్ని ప్రారంభించారు.ప్రత్యేక వైద్య కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు (12 రోజులు) కొనసాగుతుంది.ప్రతిరోజూ పిల్లల వైద్యులు, ఫిజీషియన్, గైనకాలజిస్ట్, డెంటల్ మరియు ఇతర నిపుణుల వైద్య శిబిరాలు నిర్వహించబడతాయి.ఈ కార్యక్రమం ద్వారా మహిళలు, పిల్లల ఆరోగ్యాన్ని బలోపేతం చేయడం, సమాజ స్థాయిలో మెరుగైన వైద్య సేవలు అందించడం ప్రధాన లక్ష్యం.అన్నారు.ఈ కార్యక్రమంలో డా. పద్మజ (ఎస్పి వో %ఖుచీజ% అంబర్‌పేట్), డా. హరిశ్రీ గంటి (మెడికల్ ఆఫీసర్, యూపీహెచ్సీ బాగ్ అంబర్‌పేట్), డా. స్వేచ (పీడియాట్రిషన్, సిహెచ్సీ అంబర్‌పేట్) తదితరులు పాల్గొన్నారు.

# జీవో 190 గైడ్ లైన్స్ ను సవరించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు కు తపస్ వినతి పత్రం



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 17:**
బుధవారం రోజున ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ని కలిసి GO.Ms.No 190 ఇచ్చిన తర్వాత కొన్ని సమస్యలు అలాగే ఉన్నాయని వాటిని పరిష్కరించవలసిందిగా సీఎస్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హనుమంతరావు నవాత్ సురేష్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు ని కోరారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు మల్కా కొమురయ్య,AVN రెడ్డిలు ఉన్నారు.

అంశాలు :-

1) డిస్ లోకేటెడ్ అనేది కాకుండా అందరికీ డిప్యూటేషన్ ఇచ్చే విధంగా మార్చాలి.
2) క్యాడర్ మారిన ( పదోన్నతి ద్వారా) అందరి మాదిరి డిప్యూటేషన్ ఇవ్వాలి.
3) కేంద్ర ప్రభుత్వ spouse లను కూడా పరిగణంలోకి తీసుకొని డిప్యూటేషన్ ఇవ్వాలి.
4) ఖాళీలు లేనియెడల బై పోస్ట్/ అగెనెస్ట్ పోస్టులో డెప్యూటేషన్ చేయాలి.
5) హైదరాబాద్ లో పనిచేస్తున్న వారి spouse హైదరాబాద్ కు వెళ్లడం వీలు కాదు. కాబట్టి వారిని దగ్గర జిల్లాలైన మేడ్చల్ లేదా రంగారెడ్డి జిల్లాలకు డెప్యూటేషన్ ఇవ్వండి.

# తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ సంచాలకులుగా డా. ఏనుగు నరసింహారెడ్డి

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 17:**



తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ సంచాలకులుగా డా. ఏనుగు నరసింహారెడ్డిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసులు శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజాన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన ప్రస్తుతం మహబూబ్‌నగర్ రెవెన్యూ అదనపు కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు.

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య.

**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 17**



గ్రామం ఇంద్రపాలనగరం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గర్దాస్ విక్రమ్ జన్మదిన వేడుకలను ఇంద్రపాలనగరం గ్రామంలో నిర్వహించగా పుట్టినరోజు వేడుకలకు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం గ్రామంలోని నిరుపేదలకు బట్టల పంపిణీ చేయడం జరిగింది. స్కూల్ విద్యార్థులకు బెల్టులు, షూ తదితర సామాగ్రిని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ ఎంపీపీ నీల దయాకర్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లు బందెల రాములు, కంభంపాటి శ్రీనివాస్, జిల్లా నాయకులు కన్నబోయిన బలరాం, ఎస్కే చాంద్, మందడి సాగర్ రెడ్డి, మాజీ సర్పంచ్, కోళ్ల స్వామి, నాయకులు బత్తుల వెంకన్న, కోళ్ల కిషన్, ఎడ్ల నరేందర్ రెడ్డి, రవ్వ నరసింహ, రాస వెంకటేశ్వర్లు, ఆవుల నరేందర్, జెట్టి శివప్రసాద్, ఆవుల శ్రీధర్, బండ శ్రీనివాస్ రెడ్డి, రాస వెంకటేశ్వర్లు, ముక్కామల నరేందర్, గంగుల రాఘవరెడ్డి, గర్దాస్ కరుణాకర్, సింగన బోయిన దశరథ, సత్యనారాయణ, మోసబ్ అంజాద్, శ్రీకాంత్ ,శ్రీను, సాయి, సైదులు, సురేష్, మహేష్ ,శేఖర్ బాబు, నరేష్ ,సాయి ,నాగరాజు ,స్వామి తదితరులు పాల్గొనడం జరిగింది.

## రామన్నపేట కురుమ సంఘం నూతన కమిటీ ఎన్నిక.



**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 17**

పట్టణ కురుమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఏకగ్రీవంగా పెద్ద కురుమగా మోటె లక్ష్మణ్,చెల్మోజీ గా కడగంచి ఎల్లయ్య ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో మోటే మల్లేష్,మోటె బీరప్ప, గొరిగె బీరయ్య,గొరిగే బీరప్ప, యాదయ్య, నరసింహ, బిక్షపతి, రాములు, ఎనిగె నరసింహ, గొరిగే అంజయ్య,మల్లె జంగయ్య,లింగయ్య, మొగులయ్య,చిందం యాదయ్య, రమేష్, జూకంటి మహేష్,బీరప్ప,బండ ఐలయ్య, మిర్యాల శంకరయ్య, బర్ల డేవిడ్,ఎగ్గె మల్లయ్య,బండ శ్రీశైలం, రాములు, సంతోష్,నగేష్, శ్రీను,శేఖర్, బీరుమల్లు, మధు,గణేష్, శ్రీను, నరేష్, కడగంచి పరమేష్, బండ మల్లేష్, నగేష్, మిర్యాల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## అంకిరెడ్డి గూడెం లో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం



**చౌటుప్పల్ వెలుతురు సెప్టెంబర్ 17:**

సెప్టెంబర్ 17 నా తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా అంకిరెడ్డిగూడెం లో 30 వ బూతులో జాతీయ జెండా ఆవిష్కరణ బూతు అధ్యక్షులు బత్తుల మహేష్ గౌడ్ గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధుడు ముధం మల్లయ్య గౌడ్ గారిచే జాతీయ జెండా విష్కరణ చేయించడం జరిగింది. అనంతరం భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి 75 వ జన్మదిన సందర్భంగా స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మాజీ కార్యదర్శి బత్తుల జంగయ్య గౌడ్ మండల ఉపాధ్యక్షులు పర్నే శ్రీనివాస్ రెడ్డి మాజీ వార్డు సభ్యుడు కాకులారం మల్లారెడ్డి పాలెం వెంకటేశం వొలందాసు వెంకటేశం ముద్దం మహేష్ సుర్వి లచ్చయ్య మోడేపు పిచ్చయ్య శ్యామల యాదయ్య గంగిరెడ్డి రమణారెడ్డి బావండ్లపల్లి మల్లేష్ మునుకుంట్ల శంకరయ్య మొడం వెంకటేష్ బెడద రఘు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం, మోడీ జన్మదిన వేడుకలు

**మునుగోడు,సెప్టెంబర్ 17 (వెలుతురు):**



మండల కేంద్రంలో తెలంగాణ విమోచన దినోత్సవం,భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు పెంబళ్ళ జానయ్య ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో పార్టీ కార్యకర్తలు,అభిమానుల మధ్య కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం పార్టీ కార్యాలయం వద్ద తెలంగాణ విమోచన సందర్భంగా జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

# రామన్నపేటలో తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలు

- నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

- ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ

**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 17**



సుభాష్ సెంటర్ దగ్గర తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా రామన్నపేట బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.అలాగే భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా బస్టాండ్ ఆవరణంలో మొక్కలు నాటి సుభాష్ సెంటర్లో కేక్ కట్ చేసి రామన్నపేట ఏరియా హాస్పిటల్ లో పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ



కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నకిరేకల్ ఇంచార్జ్ నకిరేకంటి మొగులయ్య మాట్లాడుతూ 1947 ఆగస్టు 15 రోజున భారతదేశంలో స్వతంత్రం వచ్చినా కానీ మన తెలంగాణలో నిజాం పరిపాలన కొనసాగిస్తూ అరాచకాలను సృష్టిస్తూ అమాయకులైన హిందువులని చంపుతూ ఆడవారి మన ప్రాణాలు తీస్తూ ఆటవిక పాలన కొనసాగిస్తున్నటువంటి నైజాంని ఆనాడు ఉన్నటువంటి ఉప ప్రధానమంత్రి దేశ హోమ్ మినిస్టర్ గా ఉన్నటువంటి సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశ మిలిటరీని హైదరాబాద్ నలుమూలల నిలబెట్టి రచకారుల మెడలు వంచి నైజాం నవాబ్ కాళ్ల బేరానికి వచ్చేటట్టు చేసి హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో నైజాం నవాబ్ వచ్చి విలీనం చేస్తాం మమ్ములను వదిలేయండి. అని వేడుకునేటట్టు చేయడం జరిగింది. ఆనాటి నుంచి ఈనాటి వరకు కాంగ్రెస్ గవర్నమెంట్ గానీయండి టిఆర్ఎస్ గవర్నమెంట్ గాని అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహిస్తామని చెప్పేసి కల్లబొల్లి మాటలు చెబుతూ కాలం గడుపుతున్నాయి. తప్పితే అధికారికంగా చేసిన దాఖలాలు లేవు భారతీయ జనతా పార్టీ నుంచి మేము డిమాండ్ చేస్తున్నాం. సెప్టెంబర్ 17 తెలంగాణ దినోత్సవం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాం చెయ్యని యెడల వచ్చే గవర్నమెంట్ బిజెపి గవర్నమెంట్ ది బిజెపి గవర్నమెంట్ వచ్చిన తర్వాత దీన్ని అధికారికంగా నిర్వహిస్తామని చెప్పేసి తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య మాధురి ప్రభాకర్ రావు జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లపు దుర్గయ్య, మండల ప్రధాన కార్యదర్శి జంగిలి సత్యనారాయణ, బెజ్జంకి శివకృష్ణ, బీజేవైఎం జిల్లా నాయకులు అక్కినపల్లి సైదులు, మండల ఉపాధ్యక్షులు బట్టే రమేష్, మండల కార్యదర్శి గన్నెబోయిన మధు, రేపాక లింగస్వామి, బాత్క నరేష్, బందెల సంజీవ, బిజెపి సీనియర్ నాయకులు శనకొండ భిక్షమాచారి, సుభాష్, మన్యం పద్మా రెడ్డి, కట్ట యాదయ్య, సురేష్, ధర్మరాజు, రమేష్, గట్క శీను, జిల్లా లక్ష్మీనారాయణ, రాపోలు స్వామి, మోరే రాజయ్య, గోపగోని అశోక్, ఏనూతుల సురేష్, సింగు శంకర్ రెడ్డి, ఐలాపురం అశోక్, సైదులు, గురజాల మహేందర్ రెడ్డి, గురజాల నవీన్ రెడ్డి, వీరమల్ల వీరేష్, సురివి శేఖర్, వీరమల్ల నరసింహ, డాకోజి నాగరాజు, కోనూరు నవీన్, మేడపైన కృష్ణ, అక్కినపల్లి రాము, సాయి, యెన్నం రాజు, కంచి రమేష్, ఆకిటి వేణు, గొర్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన మున్సిపల్ బిజెపి నాయకులు

**చౌటుప్పల్ వెలుతురు సెప్టెంబర్ 17:**

భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపాలిటీ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం రోజున భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినోత్సవం సందర్భంగా చౌటుప్పల్ మున్సిపాలిటీలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ దవాఖానాలో రోగులకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. భారతదేశానికి 15/8/1947 స్వాతంత్రం వస్తే తెలంగాణ లో నిజాం నిరంకుశ పాలన మరియు రజాకార్ల ఆగడాలకు హద్దు అదుపు లేకుండా ఉన్న సమయంలో ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో తెలంగాణకు 17/9/1948 సంవత్సరంలో నిజాం నవాబు నుండి తెలంగాణకు విముక్తి కలిగింది ఆరోజు నిజంగా తెలంగాణకు పర్వదినం తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొని చౌటుప్పల మున్సిపాలిటీ లో త్రివర్ణ పతాకం ఎగురవేయడం జరిగింది .అప్పటి రజాకార్ల దురగాతాలను కల్లారా చూసిన స్వాతంత్ర సమరయోధులు అయినటువంటి బొడ్డు నరసింహారెడ్డి(96 సంవత్సరాలు) గారిని, మరియు గర్దాసు శ్రీరాములు (95 సంవత్సరాలు) చౌటుప్పల గారిని మున్సిపల్ సీనియర్ నాయకులు ముత్యాల భూపాల్ రెడ్డి గారి చొరవతో సన్మానించడం జరిగింది .అదేవిధంగా బీజేవైఎం చౌటుప్పల ఏర్పాటు చేసిన మహా రక్తదాన శిబిరంలో చౌటుప్పల మున్సిపల్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది .మున్సిపల్ పరిధిలోగల అమ్మానాన్న అనాదుల ఆశ్రమంలో మున్సిపల్ సీనియర్ నాయకులు కాసుల వెంకటేశం గౌడ్ సరస్వతి దంపతులచే సుమారు 600 మంది అనాథలకు అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది .విశ్వకర్మ జయంతి కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో అసెంబ్లీ









కన్వీనర్ దూడల భిక్షం గాచిడ్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రమణగోని శంకరయ్య సీనియర్ నాయకులు గుజ్జుల సురేందర్ రెడ్డి సేవా పక్వాడ్ - 2025 కన్వీనర్ ఆలే చిరంజీవి లింగోజిగూడెం మాజీ సర్పంచ్ రమణగోని దీపిక బీజేవైఎం జిల్లా జనరల్ సెక్రటరీ దిండు భాస్కర్ ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు కట్ట కృష్ణ కంచర్ల గోవర్ధన్ రెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి బత్తుల జంగయ్య గౌడ్ ఊడుగు వెంకటేశం గౌడ్ బత్తుల జనార్ధన్ గౌడ్ కడారి ఐలయ్య యాదవ్ ఊదరి రంగయ్య తడక సురేఖ చికూరి వెంకటేశం కడవేరు పాండు కొండాపురం దుర్గయ్య గోశిక పురుషోత్తం మున్సిపల్ జనరల్ సెక్రెటరీలు బుడ్డ సురేష్ తోకల సాయికుమార్ బీజేవైఎం మున్సిపల్ కన్వీనర్ వరగంటి భాను ప్రకాష్ గౌడ్ మున్సిపల్ ఉపాధ్యక్షులు గుండెబోయిన వేణు యాదవ్ రమాకాంత్ పర్నే శేఖర్ రెడ్డి ఎ.మల్లేశం బంగారు రమేష్ రాజశేఖర్ గౌడ్ కె.వెంకట్ రెడ్డి బూత్ అధ్యక్షులు ఇటికాల దామోదర్ రెడ్డి కడ్తాల శ్రీను బోల్లెమోని శ్రీశైలం సిలువేరు సురేష్ కనకాచారి బి లింగస్వామి బి గణేష్ రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు

## కార్యకర్తల కుటుంబాలకు అండగా బిఆర్ఎస్ పార్టీ

**- మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి.**

**మునుగోడు, సెప్టెంబర్ 17 (వెలుతురు):**

కార్యకర్తల కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఇటీవల మండల పరిధిలోని కొంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు దాసరి శ్రీశైలం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి బుధవారం శ్రీశైలం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఆ కుటుంబానికి అండగా ఉంటానని భరోసానిచ్చారు. అనంతరం చీకటి మామిడి గ్రామానికి చెందిన పగిళ్ల జానయ్య మాతృమూర్తి పగిళ్ల లక్ష్మమ్మ మృతిచెందగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు మందుల సత్యం,సంయుక్త కార్యదర్శి మాదనబోయిన పరమేష్ యాదవ్,మండల నాయకులు బోయపర్తి సురేందర్,డోకూరి





వేణుగోపాల్ రెడ్డి, మొగుదాల శ్యామల,సింగం సైదులు,జాల నాగరాజు, వరంగంటి శంకర్,దోటి కరుణాకర్,బండారు శ్రీనివాస్,మొగుదాల వసంత్,బోయపర్తి సైదులు,కందుల లింగస్వామి,ఐతరాజు పర్వతం తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో గ్రాఫర్ కుటుంబానికి చేయూత

**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 17**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో, మరణించిన రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ నకిరేకంటి మహేష్ కుటుంబానికి రామన్నపేట మరియు చౌటుప్పల్ మండలాల ఫోటోగ్రాఫర్లు ఆర్థిక సహాయంగా వసూలు చేసిన 39,700 రూపాయలను వారి కుటుంబ సభ్యులకు రామన్నపేట మండల కోశాధికారి కమల్ శెట్టి, శ్రీకాంత్, కుటుంబ భరోసా ఇంచార్జ్ పగుడాల శివ, గణేష్, మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, చౌటుప్పల్ మండలం సహాయ కార్యదర్శి రోషన్న, రాఘవేంద్ర, మొగిలి రమేష్, కాట్రేగు సంజీవ,నాగటి రవి, గంగాపురం శ్రీనాథ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి ఎర్రోజు ఎన్నమాచారి, జిల్లా సహాయ కార్యదర్శి భాషమల్ల సంతోష్, కాటంరాజు, సీనియర్ ఫోటోగ్రాఫర్ జక్కా చలమందారెడ్డి, రామన్నపేట మండలాధ్యక్షులు మెడబోయిన ఉపేందర్, చౌటుప్పల్ మండల అధ్యక్షులు తూర్పునూరి సాయిలు



### ఈపూరి సత్యనారాయణ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 17**

వెల్లంకి గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు ఈపూరి సత్యనారాయణ తేదీ.10. 09 .2025 రోజున మరణించడం జరిగింది. ఈ విషయం తెలిసిన గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు నగదు ?10,000 రూపాయలు, అలాగే టిఆర్ఎస్ గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు ఎడ్ల నరేందర్ రెడ్డి 5,000 రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ సత్యనారాయణ మరణం వారి కుటుంబ సభ్యులకు తీరని శోకమని,వారి కుటుంబానికి ఎల్లవేళలా సహాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు పున్న వెంకటేశం,పిట్ట మహేందర్రెడ్డి మరియు ఈడెం శ్రీనివాస్, గంజి రంగయ్య, అంకం పాండు, ఈపూరి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి: కవిత

**హైదరాబాద్,సెప్టెంబర్17( వెలుతురు):**

తెలంగాణ చరిత్రను బిజెపి వక్రీకరిస్తోందని తెలంగాణ జాగృతి నేత కవిత మండిపడ్డారు. తెలంగాణ జాగృతి కార్యాలయంలో విలీన దినోత్సవంలో భాగంగా జాతీయ జెండాను కవిత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడారు. సెప్టెంబర్ 17 తెలంగాణ విలీన దినోత్సవమేనని స్పష్టం చేశారు. ఫెడరల్ స్ఫూర్తికి ఎప్పటికీ బిజెపి వ్యతిరేకం కాదని, మతవిద్వేషాలను బిజెపి రెచ్చగొడుతోందని విమర్శించారు. తెలంగాణ విలీనంలో కాంగ్రెస్ చేసిందేమీ లేదన్నారు. ప్రధాని నరేంద్ర మోడీపై ప్రేమ లేకపోతే దుష్ప్రచారం ఆపాలని బిజెపి నేతలకు చురకలంటించారు. కేంద్రానికి సీఎం రేవంత్ లేఖ రాయాలని సూచించారు.

# లోయపల్లి గ్రామంలో విశ్వకర్మ జయంతి వేడుకలు



**మంచాల వెలుతురు సెప్టెంబర్17:**
మంచాల మండలం లోయపల్లి గ్రామంలో విశ్వకర్మ జయంతి సందర్భంగా విశ్వకర్మ సహకార సంఘం అధ్యక్షుడు మడుపోజు శంకరాచారి ఉపాధ్యక్షుడు కొండోజు సతింద్ర చారి ఆధ్వర్యంలో వడ్రంగి కమ్మరి అవుసలి కంచరి కులస్తులు లోయపల్లి గ్రామంలోర్యాలీ నిర్వహించి అనంతరం విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విశ్వకర్మ సంఘం పెద్దలు మాట్లాడుతూ మొట్ట మొదటిసారి లోయపల్లి గ్రామంలో విశ్వకర్మ జయంతి కార్యక్రమం చేయడం చాల సంతోషంగా ఉంది అన్నారు రాబోయే జయంతి వేడుకలు మంచాల మండలంలోని ప్రతి గ్రామంలో విశ్వకర్మ జయంతి కార్యక్రమాలు పెద్దఎత్తున నిర్వహించి అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తాం అని అన్నారు ఈకార్యక్రమంలో విశ్వకర్మ సంఘం సభ్యులు లెంకలపల్లి రఘునాథ చారి కొండోజు నరసింహచారి కొల్లోజు వెంకటేశ్వర్లు చారి మడుఫోజు లింగచారి అందోజు మహేంద్ర చారి జంగాచారి లెంకపల్లి జ్ఞానేశ్వర్ చారి మడుపోజు శ్రీనివాసచారి నరసింహచారి అందోజు సాయి చారి కొల్లోజు రవీంద్ర చారి లెంకలపల్లి రామ చారి రాఘవచారి పరమేష్ చారి విశ్వరూపం చారి యాదగిరి చారి పాండరి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు

## న్యాయవాదులపై జరుగుతున్న దాడులను కండించిన నాంపల్లి క్రిమినల్ కోర్టు న్యాయవాదులు



**బషీర్ బాగ్ వెలుతురు 17 సెప్టెంబర్:**
న్యాయవాదులపై దేశవ్యాప్తంగా జరుగుతున్న దాడులను నాంపల్లి క్రిమినల్ కోర్టు న్యాయవాదులు ఖండించారు. రాజ్యాంగ పరిధిలో పని చేస్తున్న న్యాయవాదులకు రక్షణ కరువైందని న్యాయవాది జక్కుల లక్ష్మణ్ అన్నారు. అడ్వొకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ వస్తేనే న్యాయవాదులకు రక్షణ ఉంటుందన్నారు. ఈ యాక్ట్ ను తీసుకురావాలని హైదరాబాద్ నాంపల్లి క్రిమినల్ కోర్టులో న్యాయవాదులు సంతకాల సేకరణ చేపట్టారు. ఇటీవల న్యాయవాదులపై జరిగిన దాడులకు సంబందించిన వివరాలతో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రూపంలో పంపిస్తున్నట్లు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఈ యాక్ట్ అమలు అయ్యేలా ప్రధాన న్యాయమూర్తి చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.న్యాయవాది జక్కుల లక్ష్మణ్,ప్రెసిడెంట్ రవి కిశోర్,ప్రధాన కార్యదర్శి రమణ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ చంద్ర మోహన్ న్యాయవాదులు విద్యాసాగర్, అశోక్, రాము, చంద్ర శేఖర్, ముకీద్, రవీందర్, రామారావు, నాగరాజు, బాలరాజు గౌడ్, రాజశేఖర్ గౌడ్, మరియు కమిటీ సభ్యులు పాల్గొనారు

## తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17 ఒక మైలురాయి.

- హైదరాబాద్ సివిల్ సప్లయ్స్ కార్యాలయంలో ఘనంగా ప్రజా పాలన వేడుకలు
- పాల్గొన్న మాక్ రాథోడ్. చీఫ్ రేషియోనింగ్ ఆఫీసర్, కె. శ్రీనివాస్ డిసిఎస్ఓ



**హైదరాబాద్ వెలుతురు 17 సెప్టెంబర్:**
సెప్టెంబర్ 17 ఒక మైలురాయి అని హైదరాబాద్ సివిల్ సప్లయ్ ఆఫీసర్ .... పేర్కొన్నారు. బుధవారం హైదరాబాద్ సివిల్ సప్లయ్స్ కార్యాలయంలో ప్రజా పాలన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో .... పాల్గొన్నారు. ఈ సందర్భంగా ... మాట్లాడుతూ తెలంగాణ ప్రజాస్వామ్యంలో అడుగు పెట్టిన శుభదినం ఈ రోజు అని చెప్పారు. ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనదన్నారు. నిజాం నియంతృత్వంపై సామాన్యుడు సాయుధ పోరాటంతో సాధించుకున్న విజయం ఈ రోజు మనం అనుభవిస్తోన్న ప్రజాస్వామ్యం ఇదన్నారు. ప్రపంచ ఉద్యమాల చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఘనత తెలంగాణ సాయుధ పోరాటానిది అని వివరించారు. 1948, సెప్టెంబర్ 17... ఈ పోరాటంలో ప్రజలు విజయం సాధించి, స్వేచ్ఛాపతాకను ఎగుర వేసిన రోజు అని గుర్తు చేశారు. ఈ గడ్డపై రాచరికానికి గోరీ కట్టి... ప్రజా పాలనకు హారతి పట్టిన రోజు సెప్టెంబర్ 17 అని స్పష్టం చేశారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఇది ప్రజా పాలన దినోత్సవం అని చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## పెంచిన టిక్కెట్ ధరలతో ఓజికి అనుమతి

**అమరావతి,సెప్టెంబర్17( వెలుతురు):**
పవన్ కల్యాణ్ అభిమానులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న 'ఓజీ' సినిమా విడుదలకు సమయం దగ్గరపడుతోంది. ఈ మూవీ ఈ నెల 25న రిలీజ్ కానుంది. చిత్ర బృందం విజ్ఞప్తి మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బెనిఫిట్ షోకి, కొన్ని రోజుల పాటు–టికెట్ ధరలు పెంచుకునేందుకు అనుమతి ఇచ్చింది. సంబంధిత జీవో బుధవారం విడుదలైంది. ఈ నెల 25న రాత్రి 1గంటకు ప్రదర్శించే బెనిఫిట్ షో టికెట్ ధర రూ.1000 (జీఎస్టీతో కలిపి). సినిమా విడుదల రోజు నుంచి అక్టోబరు 4 వరకూ టికెట్ ధరలు ఇలా.. సింగిల్ స్క్రీన్స్‌లో రూ.125 (జీఎస్టీతో కలిపి), మల్టీప్లెక్స్‌ల్లో రూ.150 (జీఎస్టీ సహా). నిర్ణయించారు.

# ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

### మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి రక్త దానం చేసిన బీజేపీ శ్రేణులు, యువకులు...

**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 17:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ ఆధ్వర్యంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు పూల సంతోష్ అధ్యక్షతన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన పురస్కరించుకుని బుధవారం జహీరాబాద్ పట్టణంలో డిసిఎంఎస్ కాంప్లెక్స్ నందు మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జహీరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు బిబి పాటిల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన దేశ ప్రధాని పేదరిక కుటుంబంలో పుట్టి ఈ దేశానికి ప్రధాని అవ్వడం, 75 సంవత్సరాలు పూర్తి నిండిన ఇంకా యవ్వనంగా రోజుకు 18 గంటలు దేశం కోసం పనిచేయడం జరుగుతుందని అన్నారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడుపుతూ ప్రపంచంలోనే ఆర్థిక రంగంలో భారతదేశం మూడో స్థానానికి వెళ్లడం, రక్షణ రంగంలో ప్రపంచంలోనే బలమైన దేశంగా ఎదగడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నౌబాద్ జగన్నాథ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, సోమ అనిల్, నరేష్ పాటిల్, జనార్దన్ రెడ్డి,



అశోక్ బెల్కెరి, శివాజీ పాటిల్, శ్రీనివాస్ గుప్తా, బక్కయ్య గుప్తా, ప్రశాంత్ పాటిల్, వివిధ మండల అధ్యక్షులు వైద్యనాథ్, మల్లేష్, రమేష్ రెడ్డి, బొగ్గుల సంతోష్, అరుణ్ మరియు విశ్వనాథ్ యాదవ్, విశ్వనాథ్ స్వామి, నిలవలం జగన్, శివ, శ్రావణ్, అర్చన శారద, రమేష్, రామ్ శెట్టి, వెంకట్, జగదీష్, శ్రీకాంత్, నర్సింలు, నాగరాజ్, శ్రీధర్, సుదర్శన్ రెడ్డి, ఏక్ నాథ్, వేణు కడిగే, విష్ణు సునార్, శ్రీను, శ్రీనివాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## జహీరాబాద్ అర్బన్ ఫారెస్ట్ పార్కును సంపూర్ణంగా నిర్మాణం చేసి ప్రజలకు అందివ్వాలి

**- పి.రాములు నేత, జాగో తెలంగాణ వ్యవస్థాపకులు....**



**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 17:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని మహేంద్ర పరిశ్రమ దగ్గర గల ఫారెస్ట్ లో గత కొన్ని సంవత్సరాల నుండి పూర్తిస్థాయి నిర్మాణానికి నోచుకోకుండా ఉన్నటువంటి అర్బన్ ఫారెస్ట్ పార్కును ప్రభుత్వ ఆలోచన మేరకు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది జహీరాబాద్ పట్టణ ప్రజలకు సాధ్యమైనంత తొందరలో అందించగలరని జాగో తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపకులు పి. రాములు నేత తన కార్యవర్గ సభ్యులతో అదేవిధంగా జహీరాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జై.మాధవ రెడ్డి లతో కలిసి వెళ్లి సంగారెడ్డి జిల్లా అటవీశాఖ ఉన్నతాధికారి శ్రీధర్ రావుకి వినతి పత్రం సమర్పించారు. జహీరాబాద్ పట్టణంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా ఒక పెద్ద పార్కు లేకపోవడం చాలా బాధాకరం ముఖ్యంగా చిన్నపిల్లలు విద్యార్థులు సెలవుల రోజులలో సేద తీరాలి అంటే సకల వసతులతోని కలిగిన పార్కు లేకపోవడం జహీరాబాద్ ప్రజలలో నిరాశ నిండిపోయింది ఈ పార్కులో ఒక స్విమ్మింగ్ పూల్ కూడా నిర్మాణం చేసి భవిష్య తరాల పిల్లలకు ఈత నేర్చుకునే అవకాశం కూడా కల్పించాలని వారు వినతిపత్రం లో కోరారు. కార్యక్రమంలో జాగో తెలంగాణ కార్యవర్గ సభ్యులు మహమ్మద్ ఇమ్రాన్, మాదినం శివప్రసాద్, అరె బాబు, ఎల్లయ్య పాల్గొన్నారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడి గా సిహెచ్ రాజ్కుమార్ నియామకం

**వెలుతురు నారాయణఖేడ్ సెప్టెంబర్ 17 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణ్ ఖేడ్ ప్రాంతీయ కార్యాలయం లో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మహతాబ్ రాయ్,ఇండియా ఇన్చార్జి ,రాష్ట్ర అధ్యక్షులు బి సర్వేందర్, వారి ఆదేశానుసారంగా బుధవారం రోజున నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ జిల్లా ఇంచార్జ్ మహమ్మద్ గౌస్ చిస్తి , ఏర్పాటు చేసిన సమావేశం లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర చైర్మన్ రహీమ్ సమావేశం నిర్వహించి నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడి గా సిహెచ్ రాజ్ కుమార్ కు నియమిస్తున్నట్లు నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ తెలంగాణ స్టేట్ చైర్మన్ అబ్దుల్ రహీం పేర్కొన్నారు. గతంలో సంఘం జిల్లా చైర్మన్గా, పలు సంఘాలలో పనిచేస్తూ ప్రజా సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందించి పరిష్కరించుటకు తన వంతు కృషి చేయడం జరిగిందని అందుకోసం సమాజ సేవకు మరింత కృషి చేసేందుకు, మానవ హక్కుల పరిరక్షణ, అవినీతి నిర్మూలన కొరకు జిల్లాలో, డివిజన్లో, మండలాలలో పూర్తి స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి మెంబర్ షిప్ పెంచడానికి సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడి గా సిహెచ్ రాజ్ కుమార్ ను నియమించడం జరిగిందని ఆయన తెలిపారు. తనపై నమ్మకముతో ఎంపిక చేసిన నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర చైర్మన్ అబ్దుల్ రహీమ్, కు ప్రత్యేక ధన్యవాదాలు



తెలుపుతున్నట్లు సిహెచ్ రాజ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జిల్లా ఇంచార్జ్ మహమ్మద్ గౌస్ చిస్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి మైనో దిన్ ఖురేషి, డివిజన్ అధ్యక్షుడు ఎస్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞన్ స్కూల్లో షీటీమ్ పై అవగాహన కార్యక్రమం



**వెలుతురు నారాయణఖేడ్ సెప్టెంబర్ 17 :**
నారాయణఖేడ్ పట్టణంలోని విజ్ఞన్ ప్రైవేట్ పాఠశాలలో బుధవారం షీటీమ్ ఏఎస్సై తులసి రామ్ నాయకత్వం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీటీమ్ సభ్యులు విద్యార్థులకు భద్రతా చర్యలు, నేర నివారణ, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అలాగే డయల్ 100, షీటీమ్ హెల్ప్‌లైన్ నంబర్ల వినియోగంపై వివరించారు. ఎటువంటి సమస్యలు ఎదురైనా భయపడకుండా ధైర్యంగా ముందుకు రావాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ గైనికాడి సురేష్ గౌడ్, ప్రిన్సిపల్ విశ్వనాథ్, అధ్యాపకులు సాయిలు, పి.టి. సురేష్, విద్యార్థినులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తొట్టెల కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**వెలుతురు నారాయణఖేడ్ సెప్టెంబర్ 17 :**
నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండలం నాగన్ పల్లి గ్రామానికి చెందిన గోకుల్ పటేల్ కుమారుల నామకరణ మహోత్సవ కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ వైస్ ఎంపీపీ మాధవరావు పటేల్, మాజీ ఎంపీటీసీ ముజామిల్,గంగు పటేల్, రావు పటేల్, మాల్గొండ, చింటూ నరేష్, తదితరులు ఉన్నారు.

## వర్షానికి కూలిన ఇండ్లు పరిశీలించిన ఎంఐఎం అధ్యక్షుడు మొహీద్ పటేల్



**వెలుతురు నారాయణఖేడ్ సెప్టెంబర్ 17 :**
నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో ఖాళీగా ఉన్న పాత ఇల్లు వర్షాల కారణంగా కూలిపోయింది. కూలిన ఇంటి గోడలు పక్క ఇళ్లలో నివసిస్తున్న కుటుంబాలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని కాలనీవాసులు తెలిపారు. ఈ సమస్యపై స్పందించిన నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షుడు, న్యాయవాది మొహీద్ పటేల్ అక్కడికి వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. అనంతరం మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి, మున్సిపల్ కార్మికుల సహకారంతో కూలిన ఇంటి అవశేషాలు, చెత్తాచెదారాన్ని మరియు గోడలను తొలగింపజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, ఆహద్ పటేల్, నసీబ్, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కొండముచ్చుల దాడిలో గాయపడ్డ బాధితులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలి...!

### పురపాలక సంఘం అధికారులు, ప్రత్యేక పరిపాలన అధికారి జహీరాబాద్ పట్టణ పురవీధులను పరిశీలించాలి....

### పి. రాములు నేత, జాగో తెలంగాణ వ్యవస్థాపకులు.....

**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 17:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో గత నాలుగు రోజులుగా వేరువేరు స్థలాల వద్ద కొండముచ్చులు ప్రజల మీద దాడి చేసి తీవ్రంగా గాయపరుస్తున్నాయని జాగో తెలంగాణ వ్యవస్థాపకులు, మాజీ కౌన్సిలర్ పి. రాములు నేత అన్నారు. ఈ సందర్భంగా వారు బుధవారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేస్తూ...కొండముచ్చుల దాడిలో శాంతినగర్, హమాలీ కాలనీ, రాంనగర్, హౌసింగ్ బోర్డ్ కాలనీలలో దాదాపుగా పదిమందిపై అనగా మారుతి రావు, సిద్దు, శాంతాబాయి, శంకర్, లక్ష్మి, శంకరమ్మ, జీవరత్నం లపై కొండముచ్చులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచినాయని తెలిపారు. గాయపడ్డ వారిలో చాలామంది నిరుపేదలు, రోజువారి కూలీలు, వృద్ధులు ఉన్నారని, వీరందరినీ దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తగు నష్టపరిహారాన్ని చెల్లించాలని సవినయంగా బాధితుల పక్షాన పి.రాములు నేత జాగో తెలంగాణ వ్యవస్థాపకులు ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.



మూగజీవాలు ఈ రకంగా పట్టణంలో చేరి దాడి చేయడానికి తగు కారణం చూస్తుంటే జహీరాబాద్ పట్టణంలో ఎక్కడ చూసినా మురికితో నిండిపోయి ఉండడం కనబడుతుందని పేర్కొన్నారు. వాస్తవానికి జహీరాబాద్ పట్టణంలో పూర్తిస్థాయి చెత్త సేకరణ కార్యక్రమం జరగడం లేదని వారు ఆరోపించారు. పురపాలక సంఘం అధికారులు ప్రజలకు ఎక్కడపడితే అక్కడ చెత్తను తినుబండరాలను పార వేయకుండా, ఈ రకంగా పారవేసే వారిపై పురపాలక సంఘం అధికారులు ప్రత్యేకంగా చర్యలు చేపట్టకపోవడం ప్రధాన కారణంగా కనబడుతుందని అన్నారు. పురపాలక సంఘం పరిధిలో ఎక్కడ చూసినా విపరీతమైన చెత్త పేరుకుపోయి ఉన్నదని, మురికి కాలువలు మురికితో నిండుకుండ లాగా తయారైపోయాయని అన్నారు. ఏ మూలమలుపులో చూసినా కూడా తినుబండారాలతో కూడిన చెత్త పేరుకుపోయి ఉందని, దీనిని ఆసరా చేసుకొని వీధి పందులు, వీధి కుక్కలు కొండముచ్చులు, పశువులు ప్రజల నివాసాల మధ్య చేరిపోయి అనేక రకాలుగా ప్రజలకు ఇబ్బంది పెడుతున్నాయని తెలిపారు. ఇకనైనా పురపాలక సంఘం అధికారులు, ప్రత్యేక పాలన అధికారి, స్థానిక సంస్థల జిల్లా అధికారి, జాయింట్ కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టి రాబోయే దసరా దీపావళి పండుగల సందర్భంగా జహీరాబాద్ లో పేరుకుపోయిన చెత్తాను పూర్తిగా తొలగించి ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా ప్రజలను చైతన్య పరచాలని కోరారు. ఇలాంటి కార్యక్రమం పురపాలక శాఖ తీసుకుంటే మా వంతు సహకారంగా మేము కూడా కార్యక్రమంలో పాల్గొంటామని తెలియజేశారు. అదేవిధంగా అడవి శాఖ వారికి బాధితులను ఆదుకోవాలని తెలపగా అందుకు సానుకూలంగా స్పందించిన సంగారెడ్డి జిల్లా అటవీ శాఖ ఉన్నతాధికారి ఆదేశాల మేరకు జహీరాబాద్ అటవీశాఖ సిబ్బంది బాధితులను కలిసి వారి వివరాలను సేకరించారని, మా శాఖ తరపు నుండి బాధితులకు వారికి జరిగిన నష్టాన్ని పరిశీలించి ప్రభుత్వంచే పరిహారం ఇప్పించడం జరుగుతుందని జహీరాబాద్ అటవీ శాఖ అధికారులు బాధితులతో మరియు వారి పక్షాన ఉండి పోరాడుతున్న జాగో తెలంగాణ నాయకులకు తెలిపారు. కార్యక్రమంలో జహీరాబాద్ అటవీ శాఖ అధికారులు పి. కృష్ణమ్మ, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ జి. కిరణ్ కుమార్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్, బీట్ ఆఫీసర్లు గంగాభవాని, భాస్కర్, నిజాముద్దీన్, సంజీవ్, జాగో తెలంగాణ నాయకులు మహమ్మద్ ఇమ్రాన్, మాదినం శివప్రసాద్, గొల్లమల్లు, కాలనీవాసులు సిహెచ్ సంతోష్, సిహెచ్ జగదీష్, జామ్ గారి రాజ్ కుమార్, నారాయణపేట, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# ఉచిత హార్ట్ ఆపరేషన్ చేసిన చైల్డ్ హార్ట్ సెంటర్‌ను హరీష్ రావు అభినందనలు..



**సిద్దిపేట జిల్లా వెలుతురు సెప్టెంబర్ 17:**
సిద్దిపేట జిల్లా కొండపాకలో సత్య సాయి సంజీవిని చైల్డ్ హార్ట్ కేర్ సెంటర్ లో 196 మంది పిల్లలకు ఉచిత గుండె ఆపరేషన్ చేసిన సందర్భంగా గిఫ్ట్ ఏ లైఫ్ ప్రోగ్రాంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ సత్యసాయి ట్రస్ట్ వాళ్లు చేసే గొప్ప కార్యక్రమంలో ఉడుతా భక్తిగా నేనేదో ప్రయత్నం చేసి ఉండొచ్చు.. లైఫ్ ఇస్ షార్ట్ బట్ ఈ హాస్పిటల్ ఇస్ ఫరెవర్.. ఈ హాస్పిటల్ కి వచ్చి పిల్లలతో, తల్లిదండ్రులతో మాట్లాడటం ఎంతో సంతోషంగా ఉంది. తల్లిదండ్రుల కళ్ళల్లో ఆ మెరుపులు చూస్తుంటే ఎంత ఆనందంగా ఉందో మాటల్లో చెప్పలేను. ఇప్పుడే శ్రీనివాస్ చెప్పినట్టు ఈ హాస్పిటల్లో కేవలం మందులే కాదు దేవుని ఆశీర్వాదం, ప్రేమ దొరుకుతుంది. ఇక్కడికొచ్చే పేషెంట్లను వారు తమ పిల్లలుగా భావించి సేవలు చేస్తున్నారు.. ఇక్కడ పనిచేసే ప్రతి ఒకరు చిరునవ్వుతో, ఆప్యాయంగా పలకరించి సేవ చేస్తున్నారు. అదే సగం రోగాన్ని తగ్గిస్తుంది. సిర్ఫ్ దిల్ బినా బిల్.. ఒక్క రూపాయి తీసుకోకుండా ఉచితంగా ఆపరేషన్ చేసి, కడుపునిండా అన్నం పెట్టి, బస్సు కిరాయిలు పెట్టి పంపించారని తల్లిదండ్రులు చెప్తున్నారు. దాదాపు రెండు దశాబ్దాల ప్రజా జీవితంలో కొన్ని పనులు అత్యంత సంతృప్తిని, ఆనందాన్ని కలిగిస్తాయి. అందులో ఒకటి ఈ సత్యసాయి హార్ట్ ఇన్స్టిట్యూట్ నెలకొల్పడం. కాళేశ్వరం ద్వారా నీళ్లను పంట పొలాలకు పారించి రైతుల కళ్ళల్లో ఆనందం చూశాను. ఈరోజు గుండె ఆపరేషన్ జరిగిన పిల్లలు, వారి తల్లిదండ్రుల కళ్ళల్లో ఆనందాన్ని చూశాను. సత్యసాయి ట్రస్ట్ వారు ఈ ప్రాంతంలో గర్భిణీల బాగోగులు చూసేందుకు ఒక ఆసుపత్రి పెట్టాలని అడిగారు. పిల్లలకు గుండాపరేషన్ చేసే ఆసుపత్రులను వివిధ రాష్ట్రాల్లో సత్యసాయి ట్రస్ట్ వారు నిర్వహిస్తున్నారు. అలాంటి ఆసుపత్రి ఒకటి ఇక్కడ పెట్టండి అని నేను వారికి విజ్ఞప్తి చేశాను. మాటల్లో నేను వీరికి కృతజ్ఞత చెప్పలేను. ఏదైనా మాట్లాడ్డం చాలా సులువైన విషయం. కానీ ఇంత పెద్ద ఆసుపత్రి నిర్మించి వందల మంది పిల్లలకు ఉచితంగా ఆపరేషన్లు చేసే ఇంత గొప్ప కార్యక్రమం చేయడం చాలా గొప్ప విషయం. వివిధ రాష్ట్రాల నుంచి ప్రజలు ఇక్కడికి వస్తారు. వారికి ఇక్కడ భాష తెలియదు ఏమి తెలియదు. అయినప్పటికీ వారిని గుండెలకు హత్తుకొని నాణ్యమైన వైద్యం అందిస్తున్నారు. ఈ ప్రాంత నాయకునిగా ఈ ప్రాంత ప్రజలుగా మనం ఎప్పటికీ సత్యసాయి ట్రస్టుకు, శ్రీనివాస్ గారికి రుణపడి ఉండాలి. ఈ సేవ నుండి మనం కూడా కొంత ప్రేరణ పొందాలి. ఇక్కడ ఆపరేషన్ చేసుకున్న వారందరూ పేదవారే. ఇంతకుముందు వారు మాటల్లో చెప్పారు. రోజుకి రెండు మూడు వందల రూపాయల కూలి పనిచేసే వాళ్లము అని చెప్పారు. మీరు వీరికి అందించిన వైద్యం చాలా గొప్పది. ఒక జీవితాన్ని ఇచ్చింది. పుట్టపర్తి ఆశ్రమంలో ప్రపంచ దేశాల నుండి ఉన్నత స్థాయిలో ఉన్నవారు కూడా వచ్చి పని చేస్తారు. ఇక్కడికి వచ్చినప్పటి నుంచి అన్నీ మర్చిపోయి నా ఫోన్ కూడా స్విచాఫ్ చేసి ఆనందంగా, సంతోషంగా గడిపాను. ఆ పిల్లల ముఖంలో ఆనందాన్ని చూస్తే నాకు కొత్త ఉత్సాహం కలిగింది. ఈ కార్యక్రమం గురించి ఎక్కువమందికి తెలపాలి. ఇంకెక్కువమంది దీని ద్వారా లబ్ధి పొందాలని కోరుకుంటున్నాను. 2,60,000 మంది పిల్లలు దేశంలో గుండె సమస్యతో బాధపడుతుంటే కేవలం 10 శాతం మందికి మాత్రమే వైద్యం అందుతున్నది. ఆ పిల్లలు, తల్లిదండ్రులు పడే బాధ, క్షోభ అనుభవించే వారికే తెలుస్తుంది. ముందు పిల్లలు బరువు పెరగకుండా, శ్వాస తీర్చుకోవడం కష్టమై ఎంతో ఇబ్బంది పడుతుంటే తల్లితండ్రులు ఎంత క్షోభ అనుభవించి ఉంటారు. ఇంకా ఈ దేశంలో దాదాపు 60, 70 వేల మందికి ప్రతి సంవత్సరం వైద్యం అందడం లేదు. అది ఎంత తొందరగా గుర్తించి వైద్యం అందుతే అంత తొందరగా పిల్లలు కోలుకుంటారు. ఒక ఆపరేషన్ థియేటర్ ఉంది. ఆపరేషన్లు పెరిగిన కొద్దీ ఇంకో ఆపరేషన్ థియేటర్ ఓపెన్ చేసి ఎంతమందికైనా వైద్యం అందిస్తామని వారు అంటున్నారు. ఇక్కడ ట్రైనింగ్ సెంటర్ ని కూడా ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపయోగపడే విధంగా కార్యక్రమం చేపడతామన్నారు అందుకు ధన్యవాదాలు. ఇంత మంచి కార్యక్రమంలో భాగస్వాములు, ఎంతో మంది పిల్లల ప్రాణాలు కాపాడిన డాక్టర్లకు మనస్ఫూర్తిగా కృతజ్ఞత తెలుపుతున్నాను.

## రాష్ట్ర స్థాయి ఎస్ జి ఎఫ్ హ్యాండ్ బాల్ క్రీడలకు ఎంపికైన ఖేడ్ మైనారిటీ గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులు



**వెలుతురు నారాయణఖేడ్ సెప్టెంబర్ 17 :**
సంగారెడ్డి :- అంబేద్కర్ స్టేడియం లో జరిగిన ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్ ఇ ఎఫ్ హ్యాండ్ బాల్ క్రీడల్లో నారాయణఖేడ్ పట్టణం లోని మైనారిటీ గురుకుల బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. అండర్-17 విభాగంలో నలుగురు విద్యార్థులు ఉమ్మడి జిల్లా స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచారని వీరు రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక అయినట్టు జిల్లా ఎస్ ఇ ఎఫ్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జితేందర్, విజయ్, రమేష్ తెలిపారు. వీరు త్వరలో జరగబోయే రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. జిల్లా స్థాయిలో విజేతగా నిలిచి రాష్ట్ర స్థాయి కి ఎంపిక అయిన విద్యార్థులకు ఖేడ్ మైనారిటీ గురుకుల బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.రాములు వ్యాయామ ఉపాధ్యాయులు అజీజ్, సంతోష్ మరియు పాఠశాల సిబ్బంది విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి పి.డి మరియు పి.ఇ.టి లు ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడా అభిమానులు పాల్గొన్నారు.

## తట్టు నారాయణ కు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీర్, ఎమ్మెల్యే మాణిక్ రావు....




**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 17:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తట్టు నారాయణ జన్మదిన సందర్భంగా మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి సిరిసిల్ల శాసన సభ్యులు కల్వకుంట్ల తారక రామారావు, జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మానిక్ రావు పుష్పగుచ్ఛం అందించి, శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సుదీర్ఘ కాలం రాజకీయల్లోనే ఉండాలని, ప్రజాసేవ చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమలో బిఆర్ఎస్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఎంఎస్ ఆధ్వర్యంలో ఘనంగా విశ్వకర్మ జయంతి ,జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలు....




**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 17:**
భారతీయ మజ్దూర్ సంఘ్ కరీంనగర్ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బి ఎం ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్ మాట్లాడుతూ విశ్వకర్మ మొట్టమొదటి ఇంజనీరు,సమస్త పనిముట్ల సృష్టికర్త,శ్రామిక వర్గానికి ఆది దేవుడు. శ్రమకు,సృజనాత్మకత కు, నైపుణ్యానికి,ప్రాధాన్యతనిస్తూ కష్టపడి పనిచేసే ప్రతి కార్మికున్ని గౌరవించుకోవాలని,సెప్టెంబర్ 17 విశ్వకర్మ జయంతిని అధికారికంగా నిర్వహించుకొని,సెలవుదినంగా ప్రకటించాలని బిఎంఎస్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ చేస్తున్నాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా,అధ్యక్ష కార్యదర్శులు పసుల శ్రావణ్,తొర్తి శ్రీనివాస్,నాయకులు దేవరనేని మహేందర్ రావు,విక్రమ్,గుర్రం వెంకటేష్, రవి,శ్రీనివాస్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు లో ప్రభుత్వం నుండి టెట్ పైన రిట్ పిటిషన్ వేయాలి

- తపస్ సీఎంకు విజ్ఞప్తి

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 17:**



01-09-2025 న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం అన్ని ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు TET తప్పనిసరి చేసిన విషయం అత్యంత ఆందోళన కలిగిస్తోందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు AVN రెడ్డి, మల్కా కొమురయ్య తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హనుమంతరావు నవాత్ సురేష్ ముఖ్యమంత్రి ని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. 2009 RTE చట్టం, 2010 NCTE నోటిఫికేషన్ ప్రకారం 2010కి ముందు నియమితులైన ఉపాధ్యాయులు TET నుండి మినహాయింపు పొందాలి. ఈ హక్కును విస్మరించడం వలన రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయుల ఉద్యోగ భద్రత, ప్రమోషన్లు ప్రమాదంలో పడుతున్నాయి. ప్రభుత్వపరంగా రిట్ పిటిషన్ దాఖలు చేయాలని, సమస్యను తొందరగా పరిష్కరించాలని ముఖ్యమంత్రి ని కోరడం జరిగింది.

## మై భారత్, యువతరం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు...

### వేడుకల్లో భాగంగా విద్యార్థులకు వ్యాస, ఉపన్యాస పోటీలు..



**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 17:**
మై భారత్ , యువతరం యూత్ అసోసియేషన్ సదాశివ పల్లి ఆధ్వర్యంలో బుధవారం రోజున ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద పీజీ కళాశాలలో (వికాస్ దివాస్) ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వ్యాసరచన పోటీ , ఉపన్యాస పోటీలు నిర్వహించారు. పోటీలో గెలుపొందిన వారికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి ఎస్ శ్రీనివాస్ బహుమతులు అందజేశారు . వ్యాసరచన పోటీల్లో ప్రథమ బహుమతి ఏ.సర్వజిత్, ద్వితీయ బహుమతి బి. సాత్విక ,తృతీయ బహుమతి సాయి తన్మయి గెలుపొందారు,ఉపన్యాస పోటీలో ప్రథమ బహుమతి వివేక్, ద్వితీయ బహుమతి ప్రసంజిత్ , తృతీయ బహుమతి ఎస్. దుర్గ భవాని, గెలుపొందారు. గెలుపొందిన వారికి బహుమతులు వివేకానంద డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్. శ్రీనివాస్ , యువతరం యూత్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు బుసరాకేష్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివేకానంద డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ధనపురి సాగర్ లతోపాటు కళాశాలవిద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతీ గ్రామం లో విమోచన దినోత్సవ వేడుకలు...



**తిమ్మాపూర్ వెలుతురు సెప్టెంబర్ 17:**
నైజాం రాక్షస పాలనకు విమోచన జరిగిన సెప్టెంబర్ 17 సందర్భంగా బుధవారం ప్రతీ గ్రామం లో జాతీయ జెండాను ఎగురవేసి విమోచన దినోత్సవ వేడుకలు నిర్వహించినట్లు తిమ్మాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి పేర్కొన్నారు.మన్నెంపల్లి గ్రామం లో జరిగిన వేడుకల్లో మండల కార్యకర్తలు హాజరై సెప్టెంబర్ 17 ప్రాముఖ్యతను వివరించారు.సెప్టెంబర్ 17 రోజున వేడుకలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ సమాజం పై రజాకార్ల దౌర్జన్యాలకు మద్దతిచ్చినట్లేనా అని ప్రశ్నించారు.బీజేపీ అధికారం లోకి వస్తేనే తెలంగాణా విమోచన దినోత్సవ వేడుకలు నిర్వహించుకోవచ్చని,రాజాకార్ల పాలనకు వంత పాడే కాంగ్రెస్, బిఆర్ఎస్ లాంటి పార్టీ ల కుట్ర లను తెలంగాణ సమాజానికి తెలిసేలా ప్రతీ కార్యకర్త శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కోరారు.ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా మిఠాయిలు పంచి పెట్టి సంబరాలు జరుపుకున్నారు.సేవా పక్వాడ్ మండల కన్వీనర్ కొయ్యడ శ్రీనివాస్,జిల్లా కార్యవర్గ సభ్యులు చింతం శ్రీనివాస్,సీనియర్ నాయకులు గుజ్జుల రాజిరెడ్డి, కొండపాక ప్రభాకర్, వేల్పుల ఓదయ్య,బూత్ అధ్యక్షులు కోతి రాజు, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, గొల్ల గణేష్,కామెర వెంకటేష్, దుర్గుంటి చంద్రశేఖర్ రెడ్డి, కిన్నెర ముత్తిలింగం, మోతె కొమురయ్య, సుదగోని శ్రీనివాస్,ఇనుకొండ రమేష్,కందుకూరి ఈశ్వరచారి,అరుకాల సత్యనారాయణ తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు.

## వరల్డ్ మోస్ట్ పాపులర్ లీడర్ ప్రధాని మోదీ..

**- మాజీ జిల్లా అధ్యక్షుడు బాస సత్యనారాయణ రావు..**



**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 17:**
భారత ప్రధాని నరేంద్ర మోది వరల్డ్ లోనే మోస్ట్ పాపులర్ లీడర్ స్థాయి లో ఉన్నారని , ప్రపంచ దేశాలు మొత్తం ప్రధాని మోదీ నాయకత్వాన్ని ప్రశంసిస్తున్నాయని మాజీ బిజెపి జిల్లా అధ్యక్షుడు బాస సత్యనారాయణరావు తెలిపారు. సేవా పక్వాడ ప్రోగ్రాంలో భాగంగా ప్రధాని మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని కొత్తపల్లి మండల అధ్యక్షులు కుంట తిరుపతి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి శ్రేణులు, మోడీ అభిమానులు పెద్ద ఎత్తున రక్తదానం చేశారు. ఇట్టి రక్తదాన శిబిరాన్ని మాజీ బిజెపి జిల్లా అధ్యక్షుడు బాస సత్యనారాయణరావు ప్రారంభించి మాట్లాడారు. సాధారణ వ్యక్తిగా ప్రయాణం మొదలుపెట్టిన మోడీ దేశ అత్యుత్తమ పదవిని చేపట్టి ఎన్నో రికార్డులు సృష్టించారని తెలిపారు. ముఖ్యంగా ప్రధాని మోదీ 2014, 2019, 2024 లో మూడు వరస లోక్ సభ ఎన్నికల్లో



సాధించిన తొలి కాంగ్రెసేతర నాయకుడిగా చరిత్ర సృష్టించారన్నారు. ఈ విజయం మోడీని జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీతో సమానంగా నిలిపిందని తెలిపారు. ముఖ్యంగా 2025 జూలై 24 నాటికి ప్రధాని మోదీ 4078 రోజులు నిరంతరంగా పదవిలో ఉండి ఇందిరాగాంధీ 4077 రోజుల రికార్డును బ్రేక్ చేశారని తెలిపారు. అలాగే ప్రధానమంత్రి మోదీ అంతర్జాతీయంగా అత్యధికంగా గౌరవాలు పొందిన భారత ప్రధానిగా రికార్డు సృష్టించారని , ఇప్పటివరకు 18 దేశాలు మోదీ కి ఆయా దేశాల అత్యున్నత పౌర పురస్కారాలను అందించాయన్నారు. ఇలాంటి పురస్కారాలు ఇంతకుముందు ఏ ప్రధానికి దేశంలో దక్కలేదని ఇది కూడా ఒక రికార్డు లాంటిదేనన్నారు. ప్రధాని మోదీ గొప్ప దేశభక్తుడని , నిరంతరం దేశం కోసమే ఆలోచన చేస్తూ, భారతదేశ దిశ దశ ను మార్చడానికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా దేశాన్ని విశ్వ గురువుగా తీర్చిదిద్దడానికి అనేక సాహసోపేత , సాహస నిర్ణయాలు తీసుకొని ముందు కొనసాగుతున్నారని తెలిపారు. ప్రధాని మోదీ పాలనలో ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు చూస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల బూత్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు

(మొదటి పేజీ తరువాయి..)

## ఓటర్ల జాబితా ప్రక్షాళలను స్వాగతిస్తున్నాం

**న్యూఢిల్లీ,సెప్టెంబర్17( వెలుతురు):**
ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసం 'ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియకు భాజపా మద్దతిస్తోందని కేంద్ర మంత్రి అమిత్ షా వెల్లడించారు. చొరబాటుదారుల ఓట్లతో గెలవాలని కాంగ్రెస్ చూస్తోందని ఆరోపించారు. ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా దిల్లీలోని త్యాగరాజ్ స్టేడియంలో స్థానిక ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. చొరబాటుదారులను కాపాడేందుకే రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఇటీవల 'ఓటర్ అధికార్ యాత్ర' నిర్వహించింది. వారి ఓట్లతో ఎన్నికల్లో గెలవాలని చూస్తోంది. దేశ ఓటర్లను విశ్వసించడం లేదు. హస్తం పార్టీ అసలు స్వరూపాన్ని గుర్తించే సమయం ఆసన్నమైంది. ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసం ప్రత్యేక సమగ్ర సవరణకు భాజపా మద్దతిస్తోందని అమిత్ షా పేర్కొన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశంలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని అమిత్ షా తెలిపారు. గత 11 ఏళ్లలో 60 కోట్లమంది పేదలకు ప్రాథమిక సౌకర్యాలు కల్పించినట్లు- చెప్పారు. సర్జికల్ స్ట్రయిక్స్ వైమానిక దాడుల ద్వారా ప్రధాని మోదీ దేశ సరిహద్దుల్లో భద్రతను కాపాడుతున్నారని ప్రశంసించారు. 'ఆపరేషన్ సిందూర్'తో పాకిస్థాన్‌కు గట్టి గుణపాఠం చెప్పారన్నారు.

## దేశానికి మార్గదర్శకశక్తిగా మోడీ

కొనియాడారు. భారత్ పట్ల ప్రధాన దృష్టి కేవలం పాలన గురించి మాత్రమే కాదని, దేశ ఆత్మను మేల్కొల్పడం అని అన్నారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ప్రధానికి పవన్ బర్త్‌డే విషెస్ తెలియజేశారు. గౌరవనీయులైన ప్రధానమంత్రి శ్రీ. నరేంద్ర మోడీ జీ మీ అద్భుతమైన ప్రయాణంలో అచంచలమైన క్రమశిక్షణ, నిబద్ధత ద్వారా, మన దేశానికి మార్గదర్శక శక్తిగా ఎదిగిన నాయకుడు మీరు. భారత్ పట్ల మీ దృష్టి కేవలం పాలన గురించి కాదు, దేశ ఆత్మను మేల్కొల్పడం.. ప్రజలలో ఆత్మవిశ్వాసం, గౌరవం, ఐక్యతను పెంపొందించడం. ప్రతి పౌరుడు మన సంస్కృతి, వారసత్వం మరియు జాతీయ గుర్తింపు పట్ల గర్వపడేలా మీరు ప్రేరేపించిన విధానం భారతదేశ స్ఫూర్తిని బలోపేతం చేసింది. ఆత్మనిర్భర్ భారత్ కోసం మీ అవిశ్రాంత కృషి, పేదలు, అణగారిన వర్గాల పట్ల మీ దృఢ సంకల్పం మీ నాయకత్వానికి ఎల్లప్పుడూ గుర్తుండిపోయే లక్షణాలు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం - వీక్షిత్ భారత్ కోసం మీ సంకల్పం ప్రతి భారతీయుడు దేశ నిర్మాణంలో పాల్గొనడానికి ఒక స్పష్టమైన పిలుపు. భారతదేశ ప్రయోజనాలను కాపాడటం, ప్రధాన శక్తులతో భాగస్వామ్యాలను బలోపేతం చేయడం. ఈ ప్రత్యేకమైన రోజున, మీరు ఆరోగ్యం, దీర్ఘాయుష్షుతో ఉండాలని, మన దేశాన్ని నడిపించడానికి అచంచలమైన శక్తిని ఇవ్వాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను. మీకు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు మోడీ జీ' అంటూ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ట్వీట్ చేశారు.

# ధృఢ సంకల్పం ఉన్ననేత మోడీ

**- జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బాబు**



**అమరావతి,సెప్టెంబర్17( వెలుతురు):**

ప్రధాని నరేంద్ర మోదీ 75వ పుట్టినరోజు సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. సరైన సమయంలో సరైన నాయకుడు దొరకడం మన అదృష్టమన్నారు. నిబద్ధత, దృఢ సంకల్పంతో దేశాన్ని ఆయన నడిపిస్తున్నారని చంద్రబాబు కొనియాడారు. 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్' ఆయన చేపట్టిన సాహసోపేతమైన సంస్కరణ అని పేర్కొన్నారు. ప్రజలు, దేశ శ్రేయస్సు పట్ల మోదీకి ఉన్న నిబద్ధత ఎంతోమంది జీవితాలను ప్రభావితం చేసిందన్నారు. ఆరోగ్యం, అపరిమిత శక్తితో దేశానికి మరింత సేవ చేయాలని కోరుకుంటు-న్నట్లు- చంద్రబాబు పేర్కొన్నారు.

# 15 నెలల్లో ఏపీకి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు

**- చంద్రబాబు కృషి వల్లనేపెట్టుబడుల రాక**

**- యూకే బిజినెస్ ఫోరమ్ కార్యక్రమంలో లోకేశ్**




**లండన్,సెప్టెంబర్17( వెలుతురు):**

స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను చేతల్లో చూపిస్తున్నామని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. యూకేలో బిజినెస్ ఫోరమ్ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం చంద్రబాబు వల్లే 15 నెలల్లో ఏపీకి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. క్వాంటమ్ వ్యాలీ, డేటా సిటీలతో ఏపీ రూపురేఖలు మారిపోతాయన్నారు. పరిశ్రమల స్థాపనకు ప్రతిబంధకంగా ఉన్న నిబంధనలను సవరిస్తున్నట్లు- వివరించారు. భారతదేశంలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌ను ఆర్సెలార్ మిత్తల్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు- చేయబోతోంది. నవంబర్‌లో దీని నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. దేశంలో అతిపెద్ద డేటా సెంటర్ త్వరలో విశాఖపట్నానికి రాబోతోంది. టీసీఎస్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలను రాష్ట్రానికి రప్పించేందుకు మేం ఎకరా 99 పైసలకే భూములు ఇచ్చాం. మా వద్ద కొత్తతరం యువ నాయకత్వం ఉంది. మొత్తం శాసనసభలో 50 శాతం తొలిసారి గెలిచినవారున్నారు. మంత్రివర్గంలోని 25 మందిలో 17 మంది కొత్తవారే. వారందరికీ స్టార్టప్ మైండ్‌సెట్ ఉంది. ఆంధ్రప్రదేశ్ ఒక స్టార్టప్ స్టేట్. మేమంతా రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలన్న తపన, పట్టుదలతో పనిచేస్తున్నాం అన్నారు. దక్షిణాసియాలో తొలి 158 బిట్ క్వాంటమ్ కంప్యూటర్ జనవరిలో అమరావతికి రాబోతోంది. ప్రధాని మోదీ క్వాంటమ్ మిషన్‌ను ముందుండి నడిపించేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. దీని ద్వారా అమరావతిలో అద్భుతమైన ఎకో సిస్టమ్ ఏర్పాటు- కాబోతోంది. విశాఖలో డేటా సిటీ- నిర్మాణం వల్ల అక్కడ కేబుల్స్ ల్యాండ్ అవుతాయి. ముంబయి కన్నా రెట్టింపు సామర్థ్యంతో 1.5 గిగావాట్ల డేటా సెంటర్స్ విశాఖకు రాబోతున్నాయి. రాబోయే మూడేళ్లలో అవి పూర్తవుతాయి. ఇది ఆరంభం మాత్రమే.. ఇంకా ఎన్నో ప్రతిష్ఠాత్మక సంస్థలతో చర్చలు జరుపుతున్నామని లోకేశ్ వివరించారు

# మిథున్ రెడ్డిని కస్టడీకి అప్పగించండి

**- పిటిషన్ దాఖలు చేసిన సిట్**



**అమరావతి,సెప్టెంబర్17( వెలుతురు):**

ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన మద్యం కుంభకోణం కేసులో ఏ4, ఎంపీ మిథున్ రెడ్డిని తమ కస్టడీకి అప్పగించాలంటూ బుధవారం కోర్టులో ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో విచారించేందుకు ఎంపీ మిథున్ రెడ్డిని తమకు ఐదు రోజుల పాటు- అప్పగించాలంటూ సిట్ పిటిషన్ దాఖలు చేసింది. అయితే మద్యం కుంభకోణంలో అరెస్టయిన ఎంపీ మిథున్ రెడ్డి ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న సంగతి తెలిసిందే. మరోవైపు ఇదే కేసులో నిందితులుగా ఉన్న ఐఏఎస్ విశాంత్రి అధికారి ధనుంజయ్ రెడ్డి, వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డిలతోపాటు- గోవిందప్ప బాలాజీలకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. ఇక ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డికి మాత్రం బెయిల్ మంజూరు కాలేదు. అలాగే ఎంపీగా ఉన్న తాను.. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తన ఓటు- హక్కు వినియోగించుకోవాలంటూ బెయిల్ కోసం మిథున్ రెడ్డి కోర్టును ఆశ్రయించారు. దీంతో ఆయనకు సైతం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు- హక్కు వినియోగించుకుని.. సెప్టెంబర్ 11వ తేదీ సాయంత్రం 5.00 గంటల లోపు రాజమండ్రి సెంట్రల్ జైలులో లొంగిపోవాలంటూ ఎంపీ మిథున్ రెడ్డికి కోర్టు స్పష్టం చేసింది. ఇంకో వైపు మద్యం కుంభకోణంలో భాగంగా భారీగా నగదుతోపాటు- ఆస్తులను సైతం ప్రభుత్వ అధికారులు జప్తు చేసిన సంగతి తెలిసిందే.

# నెల్లూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

**- రాంగ్‌రూట్‌లో వచ్చి కారును ఢీకొన్న టిప్పర్**

**- ప్రమాదంలో ఏడుగురు అక్కడికక్కడే మృతి**

**- ఘటనపై సిఎం చంద్రబాబు, మంత్రులు దిగ్భ్రాంతి**

**నెల్లూరు,సెప్టెంబర్17( వెలుతురు):**

శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సంగం మండలం పెరమన వద్ద జాతీయ రహదారిపై కారును టిప్పర్ ఢీకొట్టింది. ఈ ఘటనలో చిన్నారి సహా ఏడుగురు మృతిచెందారు. రాంగ్ రూట్‌లో టిప్పర్ వేగంగా వచ్చి కారును ఢీకొట్టి కొద్దిదూరం లాక్కెళ్లింది. టిప్పర్ కిందకు కారు వెళ్లడంతో అందులోని మృతదేహాలు నుజ్జునుజ్జయ్యాయి. కారు నెల్లూరు నుంచి కడప వైపు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు, స్థానికులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతుల వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. నెల్లూరు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు అండగా ఉండాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. సంగం మండలం పెరమన వద్ద ముంబై జాతీయ రహదారిపై ఈఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా దూసుకొచ్చిన ఇసుక టిప్పర్ రాంగ్ రూట్‌లో వెళ్లి కారును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఏడుగురు అక్కడికక్కడే మృత్యువాతపడ్డారు. కారును ఢీకొట్టి ఆపై కొంత



దూరం వరకు టిప్పర్ లాక్కెళ్లింది. దీంతో కారు పూర్తిగా నుజ్జునుజ్జు అయ్యింది. మృతుల్లో నలుగురు పురుషులు, ఇద్దరు మహిళలు, ఒక పాప ఉన్నట్లు- తెలుస్తోంది.సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కారు తాళ్లూరు రాధా పేరుపై రిజిస్ట్రేషన్ అయినట్లు- పోలీసులు గుర్తించారు. మృతులు నెల్లూరు జిల్లా కేంద్రంలోని ముత్తుకూరు గేటు- సమీపంలో గుర్రంవారివీధికి చెందినవారిగా తెలుస్తోంది. మృతుల్లో శేషం శేర(42), శేషం బాలవెంగ(40), తాళ్లూరి రాధా(38), తాళ్లూరి శ్రీనివాసులు (42), తెల్లగుండ్ల లక్ష్మి(40), తెల్లగుండ్ల శ్రీనివాసులు ఉన్నారు.

కాగా.. డ్రైవర్ పేరు తెలియాల్సి ఉంది. ఆత్మకూరులో ఒకరిని పరామర్శించేందుకు ప్రభుత్వ వైద్యశాల వద్దకు వెళుతూ ఉండగా ఈ ప్రమాదం జరిగినట్టు- సమాచారం. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రోడ్డు ప్రమాదంపై రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆరా తీశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. క్షతగాత్రులకు అత్యవసర వైద్యం అందించాలంటూ మంత్రి ఆదేశాలు జారీ చేశారు. భద్రత చర్యలు చేపట్టాలని రవాణా అధికారులకు మంత్రి సూచనలు చేశారు. నిర్లక్ష్యంగా ఉంటే సహించమని హెచ్చరిస్తూ.. సహాయక చర్యలు తీసుకోవాలని ఫోన్లో అధికారులకు మంత్రి రాంప్రసాద్ ఆదేశించారు. జాతీయ రహదారిపై టిప్పర్ లారీ ఢీకొని పలువురు మరణించిన వార్త తీవ్రంగా కలచివేసిందని మంత్రి మండిపల్లి ఆవేదన వ్యక్తం చేశారు. నెల్లూరు రోడ్డు ప్రమాద ఘటనపై రాష్ట్ర రోడ్లు- భవనాలు, పెట్టు-బడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. టిప్పర్ - కారు ఢీకొని పలువురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత దురదృష్టకరమన్నారు. మృతుల కుటు-ంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటు-ందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి భరోసా ఇచ్చారు.


# స్టడీ సర్కిళ్ల ద్వారా బీసీ అభ్యర్థులకు డీఎస్సీ శిక్షణ

**- భవిష్యత్తులో బీసీ స్టడీ సర్కిళ్లు బలోపేతం**

**- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**అమరావతి,సెప్టెంబర్17( వెలుతురు):**

బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా బీసీ అభ్యర్థులకు డీఎస్సీ శిక్షణ ఇచ్చామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత అన్నారు. బుధవారం నాడు మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. 1674 మందికి బీసీ స్టడీ సర్కిళ్లలో ఆఫ్ లైన్‌లో, 4770 మందికి ఆన్ లైన్ ద్వారా శిక్షణ ఇచ్చామని తెలిపారు. మొత్తం 6470 మందికి బీసీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇచ్చామన్నారు. డీఎస్సీలో 246 మంది అభ్యర్థులు డీఎస్సీ ద్వారా టీ-చర్లుగా ఎంపికయ్యారన్నారు. బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా సివిల్ సర్వీసెస్, గ్రూప్స్, ఆర్ఆర్బీకి ఉచిత కోచింగ్ ఇచ్చామని చెప్పారు. భవిష్యత్తులో బీసీ స్టడీ సర్కిళ్లు బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు. నిరుద్యోగులకు ఉచిత శిక్షణతో ఉద్యోగాలు వచ్చేలా చేసినందుకు బీసీ సంక్షేమ శాఖకు స్కోచ్ అవార్డు వచ్చిందన్నారు. ఈనెల 20న బీసీ వెల్ఫేర్ శాఖ అధికారులు అవార్డు తీసుకోబోతున్నారన్నారు. జాతీయ స్థాయిలో స్కోచ్



అవార్డు రావడం ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నారని మంత్రి వెల్లడించారు. నా పేరుతో మార్ఫింగ్ పెట్టి సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారు. వైసీపీ నేతల చీప్ ట్రిక్స్‌ను చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు. నాపై సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులపై పోలీసులకు ఫిర్యాదు చేశా. వైసీపీ నేతలు చీప్‌గా వ్యవహరించడాన్ని ఆపాలన్నారు..

పీపీ విధానంలో ప్రభుత్వం నిర్మిస్తుంటే... ప్రైవేటు-పరం అంటూ దుష్ప్రచారం చేస్తున్నారు. మెడికల్ కళాశాలలపై చర్చించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం. తిరుమలలో దర్శనాల పేరిట వైసీపీ నేత రోజా అక్రమంగా దందాలన్నీ చర్చించేందుకు సిద్ధం. ఐదేళ్లపాటు- వైసీపీ నేత రోజా చేసిన అవినీతి అక్రమాలపై చర్చకు సిద్ధం. ఈ సారైనా పులివెందుల ఎమ్మెల్యే అసెంబ్లీకి రావాలి. వైసీపీ నేతలంతా కలసి పులివెందుల ఎమ్మెల్యేని అసెంబ్లీకి పంపాలి. పులివెందుల ఎమ్మెల్యే అసెంబ్లీకి వస్తే మాట్లాడేందుకు మైక్ ఇస్తాం. ఏ అంశంపైనా సరే అసెంబ్లీలో చర్చించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం. యూరియా, మెడికల్ కళాశాలలు, వివేకా గొడ్డలి వేటు-పై చర్చించేందుకు మేము సిద్ధం. సూపర్ సిక్స్ అమలు చేసి సూపర్ హిట్ చేశాం. మళ్లీ అమరావతి రాజధాని అంటూ మోసం చేసేందుకు వైసీపీ వారు డ్రామా ఆడుతున్నారు. తిరుపతిలో పదేళ్లుగా విగ్రహం అక్కడే ఉందని తెలిసినా వైసీపీ వాళ్లు దుష్ప్రచారం చేస్తున్నారని అంటూ మంత్రి సవిత ఫైర్ అయ్యారు.

# దేశ చరిత్రలో ఆపరేషన్ పోలో అతి ప్రధాన ఘట్టం

చేస్తున్నాం. మనలో ఎన్ని విభేదాలున్నా దేశం విషయంలో అందరిదీ ఒకటే మాట. దేశ రక్షణ, భద్రత విషయంలో ప్రజలమంతా ఏకతాటిపైకి వస్తాం. ఇవాళ భారత్ అంటే సాదాసీదా దేశం కాదు. ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుకుంటున్నాం అని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో మన సైనికులు సత్తా చాటారు. ఉగ్రవాది మసూద్ అజార్ కుటుంబ సభ్యులను హతమార్చాం. పహల్గాంలో మతం పేరు అడిగి మరీ చంపిన వారికి బుద్ధి చెప్పాం. ఆపరేషన్ సిందూర్‌లో భారత శక్తిసామర్థ్యాలు, సైనిక సత్తాను ప్రపంచం చూసింది. ఉగ్రవాదుల స్థావరాల్లోకి వెళ్లి మరీ వారిని హతమార్చాం. ఆపరేషన్ సింధూర్ ముగియలేదు. ఇప్పుడు చిన్న పాజ్ మాత్రమే. ఆపరేషన్ సింధూర్ కొనసాగుతుందని రాజ్‌నాథ్ అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి రాజ్ నాథ్ సింగ్ నివాళులర్పించారు. పటేల్ కలలు కన్న దేశాన్ని నిర్మించేందుకు భారత్ ప్రధాని మోడీ కృషి చేస్తున్నారని, ఆర్టికల్ 370 తొలగించి జమ్ముకశ్మీర్ ను అభివృద్ధి చేస్తున్నామని తెలియజేశారు. మనలో ఎన్ని భేదాలున్నా దేశం విషయంలో అందరిదీ ఒకటే మాటని, దేశ రక్షణ, భద్రత విషయంలో ప్రజలంతా ఒక్కతాటికిపైకి వస్తామని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ తో భారత్ శక్తిసామర్థ్యాలు, సైనిక సత్తాను ప్రపంచం చూసిందని ప్రశంసించారు. ఉగ్రవాదుల స్థావరాల్లోకి వెళ్లి మరీ వారిని హతమార్చామని గర్వాన్ని వ్యక్తం చేశారు. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నామని తెలుసుకోవాలని, ఇవాళ భారత్ అంటే సాదాసీదా దేశం కాదని, ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుకుంటున్నాం అని రాజ్ నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఖాసిం రజ్వీ నేతృత్వంలోని రజాకార్లు పల్లెలపై పడి దోచుకున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గ్రామాలపై పడి హత్యలు, అత్యాచారాలు చేశారన్నారు. కర్ణాటక, మహారాష్ట్రలో ముక్తి దివస్ చేసుకుంటే.. ఇక్కడెందుకు నిర్వహించడం లేదని ప్రశ్నించారు. పేర్లు మార్చి కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పార్టీలు వేడుకలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. మజ్లిస్‌కు భయపడి చరిత్రను కనుమరుగు చేస్తున్నారని ఆరోపించారు. ప్రధాని మోదీ ఆదేశాలతో విమోచన దినోత్సవాన్ని కేంద్రం అధికారికంగా నిర్వహిస్తోందని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు. తెలంగాణ విముక్తి కోసం పోరాడిన వారిని కేంద్రం గుర్తించి గౌరవిస్తుందని చెప్పారు. నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకు ఎంతో మంది ప్రాణాలు అర్పించారన్నారు. ఆపరేషన్ పోలోతో సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్‌కు విముక్తి కల్పించారని వివరించారు. నిజాం నిరంకుశ పాలన తలచుకుంటే ప్రజల రక్తం మరుగుతుందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఉర్దూను ప్రజలపై రుద్దేందుకు నిజాం ప్రయత్నించారన్నారు. బలవంతపు మతమార్పిడులు చేశారని.. మతం మారని వారికి ఎక్కువ పన్నులు వేసి ఇబ్బంది పెట్టారని ఆరోపించారు. ఓటు-బ్యాంకు రాజకీయాలతో రాష్ట్ర పాలకులు విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం లేదని విమర్శించారు. తెలంగాణ ఏర్పాటు-లో రాజ్‌నాథ్ సింగ్ ప్రముఖ పాత్ర పోషించారని చెప్పారు. అంతకుముందు అసెంబ్లీ ముందున్న పటేల్ విగ్రహానికి కేంద్రమంత్రులు నివాళి అర్పించారు.

# ఇవిఎంలపై ఇక అభ్యర్థుల ఫోటోలు

**- వెల్లడించిన కేంద్ర ఎన్నికల సంఘం**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్17( వెలుతురు):**

ఈవీఎం మిషిన్ పై గుర్తులే కాకుండా అభ్యరథుల షోటోలు కూడా ఉండేలా చర్యలు చేపడతామని ఇసి తెలిపింది. ఓటర్లు కన్ఫ్యూజ్ అవుతూ కొన్ని సార్లు ఒకరికి వేయాల్సిన ఓటు-






మరొక అభ్యర్థికి వేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇకనుంచి ఆ కన్ఫ్యూజన్ కు తావు లేకుండా మరింత క్లారిటీగా ఈవీఎం మిషన్లను తయారు చేస్తున్నట్లు- కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఓటర్ ఫ్రెండ్లీగా ఉండేలా ఈవీఎంలను తయారు చేస్తున్నట్లు- ఈసీ బుధవారం ప్రకటించింది. బ్యాలెట్ పేపర్ మరింత పెద్దదిగా ప్రింట్ చేయడంతో పాటు- అభ్యర్థుల కలర్ ఫోటోను కూడా ముద్రించనున్నట్లు- పేర్కొంది. ఈ మార్పులను బీహార్ ఎన్నికల నుంచి ప్రారంభిస్తున్నట్లు- చెప్పింది. ఎన్నికల నియమావళి, 1961 లోని రూల్ 49ఇ నింబంధనలను మారుస్తూ.. అభ్యర్థుల ఫోటోలను పెద్దసైజులో.. కలర్ లో ప్రింట్ చేయనున్నట్లు- ప్రకటించింది. ఇంతకు మందు లేయౌట్ బ్లాక్ అండ్ వైట్ లో ఉండేది. ఫోటోలు చిన్నవిగా అస్పష్టంగా ఉండేవి. ఇప్పుడు ఓటర్లకు ఎలంటి కన్ఫ్యూజన్ లేకుండా ఉండేందుకు ఈ సదుపాయం కల్పిస్తున్నట్లు- పేర్కొంది. అదే విధంగా సీరియల్ నెంబర్ కూడా చాలా స్పష్టంగా ఇవ్వనున్నట్లు- పేర్కొంది. గతంలో ఉన్న నిబంధనల ప్రకారం.. ఈవీఎం బ్యాలెట్ పేపర్లపై కేవలం క్యాండిడేట్స్ డీటైల్స్ ఉంటే సరిపోయేవి. అంటే అభ్యర్థి పేరు, పార్టీ గుర్తు , సీరియల్ నెంబర్, చిన్న ఫోటో (బ్లాక్ అండ్ వైట్ లో) ఉండేది. మార్చిన నిబంధనల ప్రకారం.. బ్యాలట్ కు సంబంధించి డిజైన్, లేయౌట్ పూర్తిగా ఓటర్ ఫ్రెండ్లీగా తయారు చేస్తున్నట్లు- కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. పోలింగ్ బూత్ లలో ఎలాంటి కన్ఫ్యూజన్ లేకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపింది. ఇప్పటికే గత ఆరు నెలల్లో ఎన్నికలకు సంబంధించి 28 మార్పులు తీసుకొచ్చినట్లు- చెప్పిన ఈసీ.. ఎన్నికల సరళిని సులభతరం చేసేందుకు నిబంధనలు మార్చుతున్నట్లు- పేర్కొంది. అభ్యర్థుల పేర్లతో పాటు- నోటా కూడా ఒకే ఫాంట్ లో.. లార్జ్ సైజ్ లో ప్రింట్ అవుతుందని తెలిపింది.

# తిరుపతిలో విగ్రహ వివాదం


**- భూమనకు నోటీసులు ఇచ్చిన పోలీసులు**

**- విచారణకు రావాలని ఆదేశం**

**తిరుపతి,సెప్టెంబర్17( వెలుతురు):**

తిరుపతిలోని అలిపిరి సమీపంలో విష్ణు విగ్రహం నిర్లక్ష్యానికి గురైందంటూ టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యల కారణంగా ఆయనపై కేసు నమోదయింది. ఈ నేపథ్యంలో భూమన కరుణాకర్ రెడ్డికి బుధవారం అలిపిరి పోలీసులు 41 ఏ నోటీసులు జారీ చేశారు. గురువారం తిరుపతి డీఎస్పీ కార్యాలయానికి హాజరు కావాలంటూ జారీ చేసిన నోటీసుల్లో భూమనకు స్పష్టం చేశారు. అయితే కొద్ది రోజుల పాటు- తాను బిజీగా ఉంటానని ఈ సందర్భంగా పోలీసులకు ఆయన స్పష్టం చేశారు. వీలు చూసుకుని రావాలంటూ భూమనకు ఎస్ఐ అజిత సూచించారు. వచ్చే మంగళవారం అంటే.. సెప్టెంబర్ 23వ తేదీన తాను ఈ విచారణకు హాజరవుతానని పోలీసులకు భూమన కరుణాకర్ రెడ్డి స్పష్టం చేసినట్లు- తెలుస్తుంది. తిరుపతిలోని అలిపిరి సమీపంలోని ఒక విగ్రహం నిర్లక్ష్యానికి గురైందంటూ ఆయన ఇటీ-వల తీవ్ర విమర్శలు చేశారు. భూమన వ్యాఖ్యలు శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బ తీసే విధంగా ఉందంటూ విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపై డిప్యూటీ- ఈవో గోవిందరాజు అలిపిరి పోలీసులను ఆశ్రయించారు. దీంతో భూమన కరుణాకర్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ క్రమంలో ఆయనకు అలిపిరి పోలీసులు నోటీ-సులు జారీ చేశారు. మరోవైపు టీటీడీపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో సోమవారం టీటీడీ పాలక మండలి సమావేశమైంది. ఈ సందర్భంగా ఈ అంశంపై చర్చ జరిగింది.

## ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని మనోహరాబాద్ లో ప్రత్యేక పూజలు





**మనోహరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 17:**
బుధవారం రోజున మన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని కాళ్లకల్ బంగారమ్మ దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది అనంతరం పేదలకు పండ్లు పంపిణి చేసి గజ్వేల్ నియోజకవర్గం లో నరేంద్ర మోడీ గారి జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరానికి మనోహరాబాద్ నుండి భారీ గా తరలి వెళ్లడం జరిగింది ఈ కార్యక్రమంలో సేవ పక్వాడ జిల్లా కన్వీనర్ నత్తి మల్లేష్ ముదిరాజ్ మనోహరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు బక్క వెంకటేష్ గౌడ్,జిల్లా నాయకులు, పురం మహేష్ ముదిరాజ్, మాజీ మండల అధ్యక్షులు కమ్మరి నరేందర్ చారి,భాషబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్, మండల పక్వాడ కన్వినర్ కొల్తూరి నరేష్ గౌడ్, కో – కన్వినర్ కుంట మహేష్ ముదిరాజ్, ఏల్. ప్రభాకర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కరట మల్లేష్ ముదిరాజ్,మండల ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, సాదు సత్యనారాయణ, చాకలి మల్లేష్, మండల నాయకులు కొత్తూరు మల్లేష్, నర్సింలు ముదిరాజ్,ఎర్ర కృష్ణ, కుమ్మరి నాగరాజు, ఎల్ శేఖర్ గౌడ్, మల్లేష్ యాదవ్, ఊట్ల నాగరాజు, మామిండ్ల ప్రణయ్, చాపల విజయ్, కళ్లెం యాదగిరి, నారం రాజు, నాగేందర్,ఐటీ కన్వినర్ మంచి గిరీష్ వెంకటేష్ చారి,సాదు వెంకటేష్ మరియు బూత్ కమిటీ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు

## దిలాల్ పూర్ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో బీజేపీ నేతల ప్రత్యేక పూజలు



**గజ్వేల్ వెలుతురు సెప్టెంబర్ 17:**
భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా గజ్వేల్ మండల బీజేపీ అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని ప్రముఖ క్షేత్రం దిలాల్పూర్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేరు మీద అర్చన చేయించడం జరిగింది అనంతరం అహ్మదీపూర్ గ్రామంలోని పిహెచ్సి సెంటర్లో పేషంట్లకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా పంజాల అశోక్ గౌడ్ మాట్లాడుతూ భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వారి పేరుమీద అర్చన చేపియడం జరిగింది అని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాల తో ఉండాలి అని ప్రపంచ దేశాలు భారతదేశం వైపు చూసెలా చేసిన కలియూగ కరుణజన్ముడు అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు మండల బిజెపి సీనియర్ నాయకులు మండల పదాధికారులు, బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## సరైన సమయంలోకెసిఆర్ జనంలోకి వస్తారు

ఏడు సర్వేలు చేయించాం. ఆ సర్వేలన్నింటిల్లోనూ భారత రాష్ట్ర సమితి గెలుస్తుందని తేలింది. కాంగ్రెస్ చేపట్టిన మూడు సర్వేల్లోనూ మేమే గెలుస్తామని వచ్చింది. ట్రిపుల్ ఆర్ విషయంలో భారీ కుంభకోణం జరుగుతోంది. సీఎం బంధువుల కోసం దక్షిణ భాగం అలైన్‌మెంట్ మారుస్తున్నారు. ఈ కుంభకోణంపై త్వరలో అన్ని వివరాలు బయటపెడతా అని కేటీఆర్ తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నియంతలా వ్యవహరిస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. గ్రూప్ 1 అభ్యర్థులు సమావేశం కూడా పెట్టుకోలేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని మండిపడ్డారు. నాపై కోపంతో సిరిసిల్ల నేతన్నల పొట్ట కొట్టారు. చేనేత పరిశ్రమను అతలకుతలం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల పరిస్థితి కుడితిలో పడిన ఎలుకల్లా ఉంది. పాలన అద్భుతంగా ఉందనుకుంటే వెంటనే ఉప ఎన్నికలు పెట్టండి. ఉప ఎన్నికలు పెడితే పాలన ఎలా ఉందో తేలిపోతుంది. గ్రూప్ 1 నియామక ప్రక్రియపై హైకోర్టు అడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పాలి. ఉద్యోగాల కోసం మంత్రి డబ్బులడిగారని అభ్యర్థులే చెబుతున్నారు. సమాధానం చెప్పాల్సింది పోయి మాపై ఉసిగొల్పితే ఎలా? అన్నారు. మంత్రులకు తెలియకుండా కాళేశ్వరం కేసును సీఎం సీబీఐకి ఇచ్చారు. కాంగ్రెస్, భాజపా మధ్య ఎంత మంచి అవగాహన ఉందో తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వంలో బంధుప్రీతి లేదని అంటున్నారు.. సుజన్ రెడ్డి, అమిత్ రెడ్డికి వందల కోట్ల కాంట్రాక్టులు ఎలా వచ్చాయని అన్నారు. కోర్టు తుది తీర్పువచ్చేదాక అజారుద్దీన్ ఎమ్మెల్సీ కాలేరు. అజారుద్దీన్ క్రికెట్‌లో బాగా కట్‌లు కొట్టేవారు. ఇప్పుడు అజారుద్దీన్‌కే పెద్ద కట్ కొట్టారు. ప్రస్తుతం ఆయన త్రిశంకు స్వర్గంలో మిగిలిపోయారు.

## ఆర్టీసీలో డ్రైవర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

**హైదరాబాద్,సెప్టెంబర్17( వెలుతురు):**



ఆర్టీసీలో డ్రైవర్లు, శ్రామిక్ పోస్టుల భర్తీకి తెలంగాణ పోలీసు నియామక మండలి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆర్టీసీలో 1000 డ్రైవర్, 743 శ్రామిక్ పోస్టులు భర్తీ చేయనున్నట్టు– నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. అక్టోబరు 8 నుంచి 28 వరకు దరఖాస్తు గడువు తేదీగా నిర్ణయించారు. డ్రైవర్ పోస్టులకు 22 నుంచి 35ఏళ్లు, శ్రామిక్ పోస్టులకు 18నుంచి 30ఏళ్ల వయసు వారు అర్హులని తెలిపింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ కేటగిరి వారికి 5 ఏళ్లు, ఎక్స్ సర్వీస్ మెన్ అయితే 3ఏళ్లు వయో పరిమితి సడలింపు ఉంటు–ందని బోర్డు తెలిపింది. స్కిల్ –టె–స్ట్, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఆధారంగా ఎంపిక చేయనున్నట్లు– పేర్కొంది.

## మహిళలూ....
## ప్రత్యేక ఆరోగ్య శిబిరాల సేవలను వినియోగించుకోండి



- తల్లుల ఖాతాల్లో రూ.19 వేల కోట్లు జమ
- లక్ష యూనిట్ల రక్త సేకరణే లక్ష్యం
- నేటి నుండి అక్టోబర్ 2 వరకు లి"స్వస్థ నారీ, సశక్త్ పరివార్ అభియాన్" శిబిరాల నిర్వహణ
- హైదరాబాద్ లో కార్యక్రమాన్ని ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్
- కేంద్ర, రాష్ట్ర మంత్రులు కిషన్ రెడ్డి, దామోదర రాజనర్సింహలతో కలిసి వర్చువల్ గా ప్రధాని ప్రసంగాన్ని తిలకించిన సంజయ్

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 17:**
ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని "స్వస్థ నారీ, సశక్త్ పరివార్ అభియాన్" పేరిట కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రత్యేక ఆరోగ్య కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కోరారు. ప్రధాన మంత్రి మాతృ వందన యోజన కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు తల్లుల బ్యాంకు ఖాతాల్లో రూ.19 వేల కోట్ల నగదును జమ చేసినట్లు తెలిపారు. కేంద్ర ఆరోగ్య, కుటుంబ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ఈరోజు నుండి మహాత్మాగాంధీ జయంతి వరకు (17 సెప్టెంబర్ నుండి 2 అక్టోబర్ 2025 వరకు) "స్వస్థ నారీ, సశక్త్ పరివార్ అభియాన్" ఆరోగ్య కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. మధ్యప్రదేశ్లోని ధార్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అమీర్ పేటలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహాలతో కలిసి బండి సంజయ్ ఈ కార్యక్రమాన్ని వర్చువల్ గా వీక్షించారు. ఈ సందర్భంగా అమీర్ పేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో "స్వస్థ నారీ, సశక్త్ పరివార్ అభియాన్" శిబిరాలను కిషన్ రెడ్డి, రాజనర్సింహాలతో కలిసి బండి సంజయ్ ప్రారంభించారు. అనంతరం మీడియాకు ప్రకటన విడుదల చేశారు. " "స్వస్థ నారీ, సశక్త్ పరివార్ అభియాన్" పేరిట 15 రోజులపాటు దేశవ్యాప్తంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు (AAMs), కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు (CHCs), ఇతర ఆరోగ్య కేంద్రాల్లో పెద్ద ఎత్తున ఆరోగ్య శిబిరాలు నిర్వహించబోతున్నాం. దీంతోపాటు మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న పోషణ మాహ్ కార్యక్రమాలు నిర్వహిస్తాం." అని తెలిపారు. అందులో భాగంగా మహిళలకు ప్రత్యేక ఆరోగ్య శిబిరాల్లో బీపీ, షుగర్ (డయాబెటిస్) స్క్రీనింగ్, నోటి క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వికల్ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు నిర్వహిస్తారని, యువతులకు, మహిళలకు అనీమియా పరీక్షలు నిర్వహించడంతోపాటు తగిన కౌన్సెలింగ్ అందిస్తారని పేర్కొన్నారు. క్షయ (TB) పరీక్షలతోపాటు గిరిజన ప్రాంతాల్లో సికిల్ సెల్ వ్యాధి (SCD) స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించడమే కాకుండా ఈ శిబిరాల్లో గైనకాలజిస్టులు, నేత్ర వైద్యులు, ENT, చర్మ వైద్యులు, మానసిక వైద్యులు, డెంటల్ డాక్టర్లు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. మహిళలంతా ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు. మాతా శిశు సంరక్షణ లో భాగంగా గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరీక్షలు (ANC) నిర్వహించి కౌన్సెలింగ్ ఇస్తారని తెలిపారు. మదర్-చైల్డ్ ప్రొటెక్షన్ కార్డుల



పంపిణీ చేస్తారని, పిల్లలకు అవసరమైన టీకాలు వేస్తారని వివరించారు. ప్రధాన మంత్రి మాతృ వందన యోజన (PMMVY)లో భాగంగా ఇప్పటి వరకు 4 కోట్ల మందికిపైగా తల్లులకు కేంద్రం లబ్ధి చేకూర్చింది. వారి ఖాతాల్లోకి నేరుగా 19 వేల కోట్ల రూపాయలను జమ చేసినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. మొదటి సంతానంకు 5 వేల రూపాయల ఆర్థిక సాయం ఇప్పటికే కేంద్రం అందిస్తోందని, ఒకవేళ రెండో సంతానం అమ్మాయి పుడితే అదనంగా మరో 6 వేల రూపాయల సహాయం అందిస్తున్న విషయాన్ని వివరించారు.





"యవతులకు, మహిళలకు ఆరోగ్య శుభ్రత, పోషణ పై ప్రత్యేక అవగాహన సెషన్లు నిర్వహిస్తారు. స్వయంసహాయక గ్రూపులు (SHGs), పంచాయతీ రాజ్ సంస్థలు (PRIs) ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. వంటనూనె వినియోగాన్ని కనీసం 10 శాతం తగ్గించేందుకు సలహాలు ఇస్తారు. వీటితోపాటు పోషణ సలహాలు, వెల్నెస్ సెషన్లు నిర్వహిస్తారు"అని పేర్కొన్నారు. "TB (క్షయ) ముక్త్ భారత్ మోదీ సర్కార్ లక్ష్యంగా కేంద్రం చర్యలు తీసుకుంటోంది. ఇందుకు తోడ్పాటు అందించే వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో నిక్షయ మిత్ర నమోదు పేరుతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నాం. TB బాధితులను దత్తత తీసుకోవడానికి ముందుకొచ్చే వ్యక్తులు, సంస్థలను ప్రోత్సహిస్తాం. www.nikshay.in లో వాలంటీర్లను నమోదు చేసి వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తాం."అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, అఖిల్ భారతీయ తెరాపంథ్ యువక్ పరిషద్ వంటి సంస్థలతో కలిసి రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అక్టోబర్ 1న జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం (NVBDD) (నేషనల్ వాలంటరీ బ్లడ్ డొనేషన్ డే) పురస్కరించుకుని పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాలు నిర్వహించాలి. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జాతీయ మెగా స్వచ్ఛంద రక్తదాన డ్రైవ్ నిర్వహించి 1 లక్ష యూనిట్ల రక్తాన్ని సేకరించాలని కేంద్ర ఆరోగ్యశాఖ లక్ష్యంగా పెట్టుకుంది. e-Raktkosh లో దాతలను నమోదు చేయడం, MyGov ద్వారా రక్తదానం/అవయవదానం ప్రమాణపత్రాల పంపిణీ చేస్తారు."అని వివరించారు. ప్రైవేట్ రంగ ఆసుపత్రులు కూడా ఈ అభియాన్లో భాగస్వామ్యం కావాలని కోరారు. పోషణ మాసంలో భాగంగా సెప్టెంబర్ నెలను పోషణ్ మాసంగా కేంద్రం నిర్ణయించినట్లు తెలిపారు. తల్లి, యవత, శిశు పోషణపై పలు కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ అభియాన్ ను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా బండి సంజయ్ పిలుపునిచ్చారు.

## సిద్దిపేట జిల్లాలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

### - పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్

**సిద్దిపేట జిల్లా వెలుతురు సెప్టెంబర్ 17:**
తెలంగాణ సాయుధ పోరాట అమరవీరులకు తెలంగాణ అమరవీరులకు జోహార్లు.. జై తెలంగాణ బైరాన్ పల్లి అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించి వస్తున్న 1948 ఆగస్టు 27 న వందలాది మంది అసువులు బాసిన అమరులకు నివాళులు అర్పించము సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం ను ప్రజా పాలన దినోత్సవం గా జరుపుకుంటున్నాం తెలంగాణ ఉద్యమంలో నీళ్ళు, నిధులు, నియామకాలు ప్రజల ఆకాంక్షలతో ఏర్పడిన ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో వారి ఆశయాలు ముందుకు తీసుకుపోతుంది తెలంగాణ సాధన కోసం సకల జనులు పోరాడారు..వారి త్యాగాలు అందరం గుర్తించాలి.. వారందరికీ ధన్యవాదాలు.. 2023 డిసెంబర్ 7 న మీ అందరి ఆశీర్వాదంతో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడింది ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో ఆర్టీసీ లో






మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించాం..ఇప్పటి వరకు 200 కోట్లు ఉచిత ప్రయాణాలు దాటాయి.. ఆరోగ్య శ్రీ 5 నుండి 10 లక్షలకు పెంచుకున్నాం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం.. 10 సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న రేషన్ కార్డులు అందించాం.. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాల ద్వారా సున్నా వడ్డీ ద్వారా మహిళ పథకాలు అమలు చేస్తున్నాం ప్రతి పౌరుడు సన్న బియ్యం తినాలని . సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం .. 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా,23 వేల కోట్ల రూపాయలు రైతు రుణమాఫీ చేశాం సన్న వడ్ల కి 500 బోనస్ ఇస్తున్నాం.. 10 సంవత్సరాలుగా డబుల్ బెడ్ రూం ఇళ్ల కోసం ఎదురు చూశారు.. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం.. రెవెన్యూ ప్రక్షాళన చేస్తూ భూ భారతి తీసుకొచ్చాం.. భూగ్రామ పరిపాలన అధికారులను నియమించాం. తెలంగాణ గీతాన్ని రాష్ట్ర గీతంగా పాడుకుంటున్నాం చరిత్ర లో నిలిచే విధంగా పెండింగ్ లో ఉన్న అమరవీరుల స్థూపాన్ని పూర్తి చేస్తాం..చాకలి ఐలమ్మ తొలి తరం ,మలి తరం ఉద్యమకారులను గుర్తు చేసుకుంటున్నాం తెలంగాణ





కవులను కళాకారులను గౌరవించుకుంటున్నాం సాధించుకున్న తెలంగాణ లో అందరూ సుఖ సంతోషాలతో ఉండేలా ప్రజా పాలన అందిస్తున్నాం ప్రభుత్వం ప్రజల సంక్షేమం అభివృధి కొరకే అని నినదిస్తున్నాం ప్రభుత్వం ఇస్తున్న కార్యక్రమాలు సూక్ష్మ స్థాయిలో ప్రజలకు చేరాలా అందించాలి ముఖ్యమంత్రి గారు చెప్తున్నట్టు గతంలో పేదలకు పంపిణీ చేయడానికి భూములు నిధులు ఉండేవి..ఇప్పుడు ప్రభుత్వం ఇవ్వగలిగేది సంపూర్ణ విద్య..100 శాతం అక్షరాస్యతా.. విద్య కు ప్రథమ ప్రాధాన్యత ప్రభుత్వం అందిస్తుంది ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి.. సీఎం గారు,నేను , సిఎస్ రామకృష్ణ రావు ,tgpsc చైర్మన్ వెంకటేశం లాంటి వారు ప్రభుత్వ పాఠశాలల్లో నే చదివి వచ్చాం.. అందరూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి.. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ఒక మొక్క నాటి తెలంగాణ లో సిద్దిపేట జిల్లా ప్రథమ స్థానంలో మీకు అభినందనలు తెలియజేస్తున్న..

https://epaper.velthuru.com

వెలుతురు

# cinema

# శ్రియా వల్లనే కలసి వచ్చిందన్న తేజసజ్జా

## వందకోట్ల క్లబ్‌లో చేరిన మిరాయ్ మూవీ

యంగ్ హీరో తేజ సజ్జా నటి శ్రియా శరణ్‌పై ప్రశంసలు కురిపించారు. తనది ఈ సినిమాలో అమ్మ పాత్ర కాదు.. ఈ కథకు అమ్మ పాత్ర అని అన్నారు. ఆమె వల్లే ఈ సినిమాకు లక్ కలిసొచ్చిందన్నారు. కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో ఆయన హీరోగా నటించిన చిత్రం 'మిరాయ్'. రితికా నాయక్ కథానాయిక. మంచు మనోజ్ కీలక పాత్ర పోషించారు. ఇటీ-వల విడులైన ఈ సినిమా భారీ విజయాన్ని అందుకుంది. ఈ సందర్భంగా విజయవాడ పున్నమి ఘాట్‌లో నిర్వహించిన విజయోత్సవాల్లో తేజ సజ్జా మాట్లాడారు. తేజ సజ్జా, మనోజ్ ప్రధాన పాత్రల్లో నటించిన 'మిరాయ్' విజయాన్ని అందుకుంది. ఈ సినిమా సెప్టెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రాగా.. తొలిరోజు రూ.20 కోట్ల వసూళ్లు రాబట్టింది. ఐదు రోజుల్లోనే రూ.100 కోట్ల క్లబ్‌లో చేరింది. తమ సినిమా రూ.100 కోట్లు- సాధించడంపై తేజ సజ్జా, మంచు మనోజ్ ఆనందం వ్యక్తం చేస్తూ



పోస్ట్‌లు పెట్టారు. ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు. తాజాగా ఈ సినిమా సక్సెస్ మీట్‌ను విజయవాడలో ఘనంగా నిర్వహించారు. ప్రేక్షకులంతా కుటుంబంతో కలిసి సినిమా చూడాలన్న ఉద్దేశంతోనే దీని టికెట్ ధరలు కూడా పెంచలేదని నిర్మాత తెలిపారు. ఈ విజయం తర్వాత తనలో మరింత బాధ్యత పెరిగినట్లు- తేజ చెప్పారు. ఈ సినిమా దర్శకుడు కార్తిక్ ఘట్టమనేని ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. దీని సీక్వెల్‌లో నిధి అగర్వాల్ స్పెషల్ సాంగ్ ఉంటు-ందని తెలిపారు. నిధితో ఓ ప్రత్యేక పాట చిత్రీకరించామని.. మొదటి పార్ట్‌లో వాడలేకపోయామన్నారు.. సెకండ్ పార్ట్ కోసం కొన్ని ఐడియాలు సిద్ధంగా ఉన్నట్లు- చెప్పారు.




# మోడీ జీవితంపై బయోపిక్

## నటుడు ఉన్ని ముకుందన్ పోస్ట్



మలయాళం సినీ నటుడు ఉన్ని ముకుందన్.. ప్రధాని మోదీ పాత్రను పోషించనున్నారు. మోదీపై తీస్తున్న బయోపిక్‌లో అతను మోడీ రోల్ ప్లే చేయనున్నారు. అన్ని భారతీయ భాషల్లో ఈ చిత్రాన్ని రిలీజ్ చేయనున్నారు. ఈ ఫిల్మ్‌కు మా వందే అని టైటిల్‌ను ఫిక్స్ చేశారు. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ పేజీల్లో పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ప్రఖ్యాత ఫిల్మ్‌మేకర్ క్రాంతి కుమార్ సీహెచ్ ఈ సినిమాను డైరెక్ట్ చేయనున్నారు. ప్రధాని మోదీ పాత్రలో నటించనున్నానని, ఈ విషయాన్ని పంచుకునేందుకు సంతోషిస్తున్నానని, మా వందే - టైటిల్‌తో ఆ ఫిల్మ్ రిలీజ్ కానున్నదని నటుడు ఉన్ని ముకుందన్ తన సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. బుధవారం ప్రధాని మోదీ 75వ జన్మదినోత్సవం సంద్భంగా ఈ ప్రాజెక్టును ప్రకటించారు. ఎన్నో పోరాటాల కన్నా తల్లి సంకల్పం గొప్పదని ఆ ఫిల్మ్‌కు ట్యాగ్‌లైన్ ఇచ్చారు. అహ్మద్‌బాద్‌లోనే పెరిగానని, తన చిన్నతనంలో మోదీని సీఎంగా చూశానని, ఆ తర్వాత 2023 ఏప్రిల్‌లో ఆయన్ను వ్యక్తిగతంగా కలుసుకున్నానని, ఆ సమయంలో మోదీపై తనకు ప్రత్యేక అభిమానం కలిగినట్లు- ముకుందన్ తెలిపారు. ఓ నటుడిగా ప్రధాని మోదీ పాత్రను పోషించడం పట్ల సంతోషంగా ఫీలవుతున్నానని, ఇది చాలా ఇన్‌స్పైరింగ్‌గా ఉందన్నారు. ప్రధాని మోదీ రాజకీయ జీవితం అసాధారణంగా సాగిందని, అయితే తాము తీయబోయే సినిమాలో మోదీని మరో కోణంలో చూపిస్తామని, తన మాతృమూర్తితో ఉన్న అనుబంధాన్ని ఆ ఫిల్మ్‌లో ఎక్కువగా ఫోకస్ చేయనున్నట్లు- నటుడు ఉన్ని ముకుందన్ తెలిపారు. ఎవరి ముందు తలవంచవద్దు అని గుజరాతీలో మోదీ చెప్పేవారని ఆయన గుర్తు చేశారు. ప్రధాన భాషల్లో మా వందే సినిమాను తీస్తామని, ఆ తర్వాత దాన్ని ప్రపంచవ్యాప్తంగా రిలీజ్‌చేయనున్నట్లు- ఆయన చెప్పారు. మోదీ బర్త్‌డే సందర్భంగా ఆయనకు విషెస్ తెలిపారు.




# గుడ్ బ్యా అగ్లీపై ఇళయారాజ కేసు

## కోర్టు ఆదేశాలతో నెట్‌ఫ్లిక్స్ నుంచి తొలగింపు

అగ్రకథానాయకుడు అజిత్ కుమార్ నటించిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ'ని నెట్‌ఫ్లిక్స్ నుంచి తొలగించారు. ఈ సినిమా విషయంలో వివాదం నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కోర్టు ఆదేశాల మేరకు దీన్ని తొలగించినట్లు నెట్‌ఫ్లిక్స్ పేర్కొంది. అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో అజిత్ కుమార్ నటించిన చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ'. ఏప్రిల్‌లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. థియేటర్‌లో ఆదరణ సొంతం చేసుకున్న అనంతరం మే8న నెట్‌ఫ్లిక్స్ వేదికగా విడుదలైంది. అయితే ఈ చిత్రంలో అనుమతి లేకుండా తన పాటలను ఉపయోగించారని ఆరోపిస్తూ ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజా కోర్టులో పిటిషన్ వేశారు. ఇది కాపీరైట్ చట్టానికి విరుద్ధమని, వాటిని తొలగించాలని, పాటలు ఉపయోగించినందుకు తగిన పరిహారం ఇవ్వాలని ఇళయరాజా కోరారు. దీనిపై విచారణ జరిపిన మద్రాసు హైకోర్టు ఆయన పాటలను సినిమాలో ప్రదర్శించొద్దంటూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీ-వల ఈ వివాదంపై చిత్ర నిర్మాత రవి మీడియాతో మాట్లాడుతూ.. తాము విడుదలకు ముందే అన్ని పర్మిషన్లు తీసుకున్నట్లు చెప్పారు. నిబంధనలకు అనుగుణంగా పాటలను ఉపయోగించామన్నారు.




# లిటిల్ హార్ట్‌కు మహేశ్ బాబు ఫిదా

## సింజిత్...ఫోన్ ఆఫ్ చేయొద్దంటూ..పోస్ట్

చిన్న సినిమాగా విడుదలై సూపర్ హిట్ విజయాన్ని అందుకుంది లిటిల్ హార్ట్స్ ఇప్పటికే ఈ సినిమాపై ప్రశంసలు కురిపిస్తూ సినీ ప్రముఖులు పోస్ట్‌లు పెట్టారు. తాజాగా టాలీవుడ్ అగ్ర కథానాయకుడు మహేశ్ బాబు ఈ నవ్వుల రైడ్‌కు ఫిదా అయ్యారు. చిత్రబృందాన్ని అభినందిస్తూ.. ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. సంగీత దర్శకుడు సింజిత్‌ను ఉద్దేశిస్తూ ఫన్నీ కామెంట్ చేశారు. లిటిల్ హార్ట్స్.. ఆద్యంతం సరదాగా సాగే వినోదభరితమైన సినిమా. నటీనటు-లందరూ కొత్తవారే అయినా చాలా బాగా నటించారు. అద్భుతమైన నవ్వుల రైడ్ ఈ చిత్రం. సింజిత్ నువ్వు ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఎక్కడికీ వెళ్లొద్దు బ్రదర్.. ఎందుకంటే నువ్వు కొన్నిరోజుల్లో చాలా బిజీగా మారిపోతావ్ అని అన్నారు. దీంతో పాటు చిత్రబృందానికి ఆయన అభినందనలు తెలిపారు. ప్రస్తుతం మహేశ్ పోస్ట్ వైరల్ అవుతోంది. మహేశ్ ప్రత్యేకించి సంగీత దర్శకుడిని అలా అనడానికి కారణముంది. ఇటీవల సింజిత్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తాను మహేశ్‌కు వీరాభిమానినని చెప్పారు. మహేశ్ 'లిటిల్ హార్ట్స్' గురించి పోస్ట్ పెడితే తన ఆనందానికి హద్దులు ఉండవన్నారు. ఆ ఆనందంలో ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకుని వారం రోజులు ఎటైనా వెళ్లిపోతానన్నారు. అందుకే మహేశ్ తన పోస్ట్‌లో ప్రత్యేకంగా సింజిత్‌ను ఉద్దేశించి మాట్లాడినట్లు- తెలుస్తోంది.

# టాలెంట్ ఉంటే అవకాశం అదే వస్తుంది

## ఎవరైనా హీరోలు కావచ్చన్న మంచు మనోజ్

ఇండస్ట్రీలో రాణించాలనే తపన ఉంటే ఎవరైనా హీరోలు కావొచ్చని నటుడు మంచు మనోజ్ అభిప్రాయపడ్డారు. ఇటీవల ఆయన కీలక పాత్రలో నటించిన మిరాయ్ చిత్రం భారీ విజయాన్ని సాధించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా నిర్వహించిన సక్సెస్ మీట్‌లో ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సినిమా చూసిన తర్వాత మా అమ్మ నన్ను హత్తుకొని భావోద్వేగానికి గురైంది. నేను పోషించిన మహావీర్ లామా పాత్రపై ఆమెకు ఎంతో గర్వంగా అనిపించింది. అలాగే మా అక్క కూడా నాకు ప్రశంసలు అందించింది. కుటుంబసభ్యులతో కలిసి ఈ సినిమా చూడటం నాకు ఎప్పటికీ మర్చిపోలేని అనుభవం అని మనోజ్ తెలిపారు. అభిమానుల మద్దతు గురించి మాట్లాడుతూ, నేను విజయం సాధించాలని నా అభిమానులు కోరుతున్నారు. వారి రుణం ఎప్పటికీ తీర్చుకోలేను. ఇప్పుడు నాకు ఇంత పెద్ద కుటుంబం ఉందని గర్వంగా చెప్పగలను అన్నారు. నిర్మాత విశ్వప్రసాద్ గురించి ప్రస్తావిస్తూ, ఇండస్ట్రీలో ఇలాంటి నిర్మాతలు చాలా అరుదు. రాజీపడకుండా సినిమాలు చేస్తున్నారు అని ప్రశంసించారు. మోహన్ బాబు కొడుకు, చిరంజీవి కొడుకు మాత్రమే కాదు, ఎవరైనా హీరో కావచ్చు. మౌళీ, నీ సినిమాలో ఎప్పుడైనా విలన్ పాత్ర ఉంటే నేను చేస్తాను. ఆ తర్వాత మా మిరాయ్ సంచలనం సృష్టిస్తోంది. అలాగే కిష్కింధ పూరి కూడా విజయాన్ని అందుకుంది. ఒకేసారి రెండు సినిమాలు హిట్ అవ్వగలవని నిరూపించాం అన్నారు. అలాగే రానున్న ఓజీ గురించి మాట్లాడుతూ, ఈ నెల తెలుగు సినిమా ఇండస్ట్రీక్రి మర్చిపోలేనిది. పవన్ కళ్యాణ్ గారి ఓజీ కొత్త రికార్డులు సృష్టిస్తుంది అని మనోజ్ ధైర్యంగా చెప్పుకొచ్చారు.








# బర్ఫీ మూవీ సెట్‌లో దర్శకుడి తీరు బాధించింది

## ఆనాటి అనుభవం పంచుకున్న నటి ఇలియానా

టాలీవుడ్‌లో ఒకప్పుడు టాప్ హీరోయిన్లలో ఒకరిగా నిలిచిన గోవా బ్యూటీ- ఇలియానా, తెలుగు సినిమాలకు దూరంగా ఉండి చాలా కాలం అవుతుంది. అనంతరం కోలీవుడ్, బాలీవుడ్‌లలో కొన్ని చిత్రాలు చేసిన ఆమె, తన విదేశీ ప్రియుడిని వివాహం చేసుకుని ఇద్దరు పిల్లల తల్లిగా కొత్త జీవితం ప్రారంభించింది. ఇటీవల జరిగిన ఇంటర్వ్యూలో ఆమె వ్యక్తిగతం, వృత్తిగతం ఇలా అనేక విషయాలను పంచుకుంది. అందులో ముఖ్యమైన అంశం ఆమె తొలి హిందీ చిత్రం బర్ఫీ సమయంలో ఎదుర్కొన్న చేదు అనుభవం. ఇలియానా మాట్లాడుతూ.. ' 'బర్ఫీ' మూవీ సెట్ లో దర్శకుడు అనురాగ్ బసుతో నాకు ఒకసారి ఘర్షణ ఎదురైంది. ఆ రోజు చాలా హ్యాపీగా సెట్‌కి వెళ్లాను. కానీ అప్పటికే బసు సర్ మానసికంగా బాగోలేరు, ఏదో టెన్షన్‌లో ఉన్నారు. నేను వెళ్ళగానే నాపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. దాంతో నేను షాక్ అయ్యాను. నిజంగా చాలా బాధపడ్డాను. ఆ సమయంలో 'దాదా.. వినండి.. నేను ఈ పాత్రకు సరైన దానిని కాదని మీరు అనుకుంటే.. నా వర్క్ విషయంలో మీరు సంతోషంగా లేకుంటే నేను వెళ్ళిపోతాను. నేను మీ పై దావా వేయబోవడం లేదు. నేను వెళ్తున్నానని చెప్పాను. ఒక దశలో ఏడుస్తూ నిర్మాతకు కాల్ చేయాలనిపించిన సందర్భం కూడా ఉన్నాయి. కానీ తర్వాత పరిస్థితులను అర్థం చేసుకుని, అనురాగ్ బసుతో ఎలాగోలా అడ్జస్ట్ అయి సినిమా పూర్తి చేశా. చివరికి బర్ఫీ చిత్రానికి జాతీయ అవార్డు రావడం నాకు ఎంతో గర్వంగా అనిపించింది' అని ఇలియానా పేర్కొంది. క్రియేటివ్ రంగంలో ఎవరికైనా ఏమి నచ్చుతుందో, ఏమి నచ్చదో చెప్పలేం. కానీ ఆ అనుభవం నాకు బలాన్ని ఇచ్చింది అని కాన్ఫిడెంట్‌గా వెల్లడించింది.



# భారత్ లో తెలంగాణ విలీనం కాకుంటే మన పరిస్థితి ఎట్లుండేదో ఒక్క క్షణం ఆలోచించండి

- మరో పాకిస్తాన్, మరో శ్రీలంక, మరో బంగ్లాదేశ్ లా మారి ఆకలి కేకలతో కల్లోల దేశంగా మారేది
- సర్దార్ వల్లభాయి పటేల్ లేకపోతే తెలంగాణకు విముక్తి కలిగేది కాదు
- ఈ ఒక్కరోజే మూడు మహత్తర పర్వదినాలు జరుపుకుంటున్నాం
- జలియన్ వాలాబాగ్ ను మించి పరకాల, బైరాన్ పల్లి, గుండ్రాంపల్లిలో రజాకార్ల రక్తపాతం సృష్టించారు
- దురాగతాలను చరిత్రకారులు విస్మరించారు
- తెలంగాణలోని ప్రతి గ్రామానికి నిజాం నిరంకుశ పాలనపై పోరాడిన చరిత్ర ఉంది
- ఈ రాష్ట్రంలో తెలంగాణ విమోచన దినోత్సవం జరుపుకునే హక్కు ఏ పార్టీకైనా ఉందంటే అది బీజేపీకే సొంతం
- తెలంగాణ విమోచనం కోసం మొదటిసారి గొంతు ఎత్తిన పార్టీ కూడా బిజెపియే
- గత 26 సంవత్సరాలుగా విమోచన దినోత్సవం నిర్వహిస్తున్న పార్టీ కూడా బీజేపీయే
- గణతంత్ర, పంద్రాగస్టు మాదిరిగా రాష్ట్ర ప్రభుత్వం 'తెలంగాణ విమోచన ఉత్సవాలను' నిర్వహించాలి
- విశ్వకర్మ జయంతి సందర్భంగా విశ్వకర్మలందరికీ శుభాకాంక్షలు
- రాష్ట్రాభివృద్ధిపై ప్రత్యేక ద్రుష్టి పెట్టిన మోదీకి తెలంగాణ ప్రజల పక్షాన క్రుతజతలు
- బీజేపీ అధికారంలోకి వస్తే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని గల్లీగల్లీలో అధికారికంగా నిర్వహిస్తాం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించిన 'తెలంగాణ విమోచన దినోత్సవం'లో పాల్గొన్న కేంద్ర మంత్రి
- తెలంగాణ విమోచన అమర వీరులకు నివాళి అర్పించిన బండి సంజయ్








**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 17:** భారత్ లో తెలంగాణ విలీనం కాకుండా మన పరిస్థితి ఎట్లుండేదో ఒక్క క్షణం ఆలోచించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. మరో పాకిస్తాన్, మరో శ్రీలంక, మరో బంగ్లాదేశ్ లా మారి ఆకలి కేకలతో కల్లోల దేశంగా తెలంగాణ మారేదని ఆందోళన వ్యక్తం చేశారు. సర్దార్ వల్లభాయి పటేల్ లేకపోతే తెలంగాణకు విముక్తి కలిగేది కాదని చెప్పారు. ఇంతటి చరిత్ర కలిగినందునే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందన్నారు. భారత ప్రభుత్వం గెజిట్ ప్రకటించినందున జనవరి 26, పంద్రాగస్టు మాదిరిగా రాష్ట్ర ప్రభుత్వం 'తెలంగాణ విమోచన ఉత్సవాలు' పేరుతో అధికారికంగా నిర్వహించాలని కోరారు. తెలంగాణ ప్రజా పాలన పేరుతో ఉత్సవాలు నిర్వహించడం సరికాదని, దానికంటే తెలంగాణ ప్రజా వంచక పాలన దినోత్సవం పేరుతో కార్యక్రమాలు నిర్వహించుకుంటే మంచిదని ఎద్దేవా చేశారు.
ఈరోజు సికింద్రాబాద్ లోని పరేడ్ మైదానంలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన 'తెలంగాణ విమోచన దినోత్సవం' కు ముఖ్య అతిథిగా కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తోపాటు కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర షెకావత్, బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి, హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు....
తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమం జరిగే సమయంలో ఆ పోరాటాలను గుర్తించి తెలంగాణకు అనుకూలంగా నిర్ణయం తీసుకుని పార్లమెంట్ బిల్లుకు ఆమోదం తెలపడంలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి రాజ్ నాథ్ సింగ్. ఈరోజు తెలంగాణ ప్రజలు ఒకేసారి మూడు పండుగలు జరుపుకునే రోజు. 1. తెలంగాణ విమోచన దినోత్సవం 2. విశ్వకర్మ జయంతి 3. నరేంద్రమోదీ బర్త్ డే. మూడు పండుగలను ముచ్చటగా జరుపుకునే అవకాశం మనకే దక్కింది. భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం లభిస్తే.... 399 రోజుల తరువాత మనకు స్వాతంత్ర్యం వచ్చింది. నిజాం నిరంకుశ పాలనలో రజాకార్ల రాక్షస పాలనలో ప్రజలు పడ్డ కష్టాలను గుర్తు చేసుకుంటే ప్రజల నెత్తురు పొంగుతుంది.
భర్తలను కట్టేసి వాళ్ల కళ్లముందే భార్యలను, బిడ్డలను మానభంగాలు చేసి హింసించారు. నగ్నంగా మహిళలతో బతుకమ్మ ఆడించారు. హిందువుల ఇండ్లల్లో పడి దోచుకుతిన్నరు. తెలుగు చదివే అవకాశమే లేకుండా చేశారు. ఉర్దూను బలవంతంగా రుద్దారు. బలవంతపు మతమార్పిళ్లు చేశారు. మతం మారకపోతే పన్నుల మీద పన్నుల వేసి ప్రజలను పీక్కు తిన్నారు. పరకాలలో జాతీయ జెండాను










ఎగరేశారనే సాకుతో 1500 మందిని జలియన్ వాలాబాగ్ తరహాలో కాల్చి చంపారు. జలియన్ వాలాబాగ్ ఘటనను ప్రపంచం ముందుంచిన చరిత్ర కారులు... అంతకు మించి పరకాల దురాగతాన్ని, వీర బైరాన్ పల్లి, గుండ్రాంపల్లి, వెయ్యి ఊడల మర్రి ఘటనల్లో రజాకార్ల సాగించిన రాక్షసత్వాన్ని మాత్రం విస్మరించడం దారుణమైన విషయం. నాటి బలిదానాలకు, పోరాటాలను భావితరాలకు చెప్పి త్యాగధనులకు సరైన గుర్తింపు నివ్వాలనే ఉద్దేశంతోనే మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదేశాలతో 'తెలంగాణ విమోచన దినోత్సవం' అధికారికంగా జరుపుకుంటున్నాం.
సర్దార్ వల్లభాయి పటేల్ లేకపోతే తెలంగాణకు విముక్తి కలిగేది కాదు. తెలంగాణను పాకిస్తాన్ లో కలపాలని లేదా ముస్లిం దేశంగా మార్చాలని నిజాం కుట్రలు చేసిండు. ఒకవేళ తెలంగాణ భారత్ లో విలీనం కాకుండా మన పరిస్థితి ఎట్లుండేదో ఒక్క క్షణం ఆలోచించండి. మరో పాకిస్తాన్, మరో శ్రీలంక, మరో బంగ్లాదేశ్ లా మారి ఆకలి కేకలతో అల్ల కల్లోలమయ్యే దుస్థితి వచ్చేది. ఇది ఆనాడే గ్రహించిన పటేల్ తెలంగాణకు స్వాతంత్ర్యం రాకుండా స్వతంత్ర్య రాజ్యంగా ఉంటే భారతమాత కడుపులో కేన్సర్ ఉన్నట్లేనని ప్రకటించి నిజాం కుట్రలను భగ్నం చేసి తెలంగాణకు విముక్తి కల్పించిన సర్దార్ పటేల్ మాకు ఎప్పటికీ ఆరాధ్యుడే. ఇవన్నీ గుర్తించిన తరువాతే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని పేర్కొంటూ మన ప్రియతమ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి ఆధ్వర్యంలోని కేంద్ర హోంశాఖ మంత్రి అభినవ సర్దార్ పటేల్ అమిత్ షా నాయకత్వంలో భారత ప్రభుత్వం గెజిట్ ప్రకటించినందున జనవరి 26, పంద్రాగస్టు మాదిరిగా రాష్ట్ర ప్రభుత్వం 'తెలంగాణ విమోచన ఉత్సవాలను' నిర్వహించాలని కోరుతున్నా.



ఈ రాష్ట్రంలో తెలంగాణ విమోచన దినోత్సవం జరుపుకునే హక్కు ఏ పార్టీకైనా ఉందంటే.... అది బీజేపీ ఒక్క పార్టీకే ఉంది. విమోచనం కోసం మొదటిసారి గొంతు ఎత్తిన పార్టీ కూడా బిజెపియే. గత 26 సంవత్సరాలుగా విమోచన దినోత్సవం నిర్వహిస్తున్న పార్టీ కూడా బీజేపీయే. అందుకోసం ఎంతో మంది బీజేపీ కార్యకర్తలు రక్తం చిందించారు. మాజీ గవర్నర్ సీహెచ్.విద్యాసాగర్ రావు తొలిసారి తెలంగాణ విమోచన ఉత్సవాలను నిర్వహించాలని కోరిన విషయం గుర్తు చేస్తున్నా. ఇంత గొప్ప చరిత్ర కలిగిన తెలంగాణ విమోచన దినాన్ని రాష్ట్ర పాలకులు పేరు మార్చి కార్యాలయాలకే పరిమితం చేయడం దారుణం. తెలంగాణ పోరాట యోధుల త్యాగాలను, బలిదానాలను అవమానించడమే. తెలంగాణ విమోచన దినోత్సవం పేరుతో అధికారికంగా ఉత్సవాలు నిర్వహిస్తే మీకు వచ్చే ఇబ్బంది ఏమిటో ప్రజలకు సమాధానం వస్తుంది. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని గల్లీగల్లీలో అధికారికంగా నిర్వహిస్తాం.
ఈ మహత్తరమైన నేటి రోజు విశ్వకర్మ జయంతి కూడా. ఒకరైన బ్రహ్మ దేవుని మానస పుత్రుడు, దేవతా భవనాల, రాజధానుల స్రుష్టికర్త విశ్వకర్మ. శ్రీకృష్ణుడు పాలించిన పవిత్రమైన ద్వారకా నగరాన్ని స్రుష్టించిన మహనీయుడు. కార్మికులు, శిల్పులు, వడ్రంగులు, ఇంజనీర్లు ఇలా చేతి వృత్తుల విశ్వకర్మ వారుసులే. అందుకే దేశవ్యాప్తంగా విశ్వకర్మ జయంతిని అనేక ప్రాంతాలలో జరుపుకుంటాం. ఆ మహనీయుడిని తలుచుకుంటూ విశ్వకర్మలందరికీ శుభాకాంక్షలు చెబుతున్నా.
అట్లాగే మన భారత ప్రధానమంత్రి, లోక నాయకుడు శ్రీ నరేంద్రమోదీ మోదీ బర్త్ డే కూడా ఈరోజే కావడం మనందరికీ సంతోషాన్ని పంచే రోజు. మోదీగారి పాలనా ఫలితంగానే నేడు దేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచలోనే 4వ స్థానానికి చేరింది, ప్రపంచమంతా నేడు భారతదేశం సాధిస్తున్న ప్రగతిని ప్రశంసిస్తుందంటే అందుకు కారకులైన మోదీ. తెలంగాణపై ప్రత్యేక ద్రుష్టి ఉన్నందునే గత 11 ఏళ్లలో 12 లక్షల కోట్లకుపైగా కేంద్రం నిధులను ఖర్చు చేసింది. తెలంగాణ ప్రజల కష్టాలను, బాధలను అర్థం చేసుకుని అడుగడుగునా అండగా నిలుస్తూ పెద్ద దిక్కుగా నిలుస్తున్న మోదీగారికి తెలంగాణ ప్రజల పక్షాన క్రుతజతలు తెలియజేస్తున్నా. భారతదేశాన్ని విశ్వగురు స్థానంలో నిలబెట్టేందుకు అహర్నిశలు క్రుషి చేస్తున్న మోదీగారు నిండు నూరేళ్లు ఆయుష్షు ఇవ్వాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నా.














Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com